వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi



# తెలుగు వాణి

## ఉగాది శుభాకాంక్షలు

సంచిక 2025

# ప్రార్థన



## వినాయక ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే

## భావం

శ్వేత వస్త్ర ధారి, సర్వ వ్యాప్త చంద్రకాంతితో
శోభిల్లువాడు, నాలుగు భుజములు గలవాడు
ప్రశాంత వదనంతో రంజిల్లువాడు అగు గణపతిదేవుని
సర్వవిఘ్నములను తొలగుటకై ధ్యానించుచున్నాను

# వాషింగ్టన్ తెలుగు సమితి
## Washington Telugu Samithi

### తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు
### శ్రీమాన్ అర్చకం వేణుగోపాల దీక్షితులు గారి
### దివ్య మంగళాశాసనములు



శ్రీ విఖనస మహా గురవే నమః   శ్రీ శ్రీనివాస పరః బ్రాహ్మణే నమః

వెంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తికించన
వెంకటేశ సమోదేవో నభూతో న భవిష్యతి,,,//

అనగా వెంకటాద్రి సమమైన ప్రదేశము శ్రీ వెంకటేశ్వరునకు సమమైన దైవం ఈ ప్రపంచంలో లేరని భవిష్యోత్తర  పురాణం చెబుతుంది. అలాంటి దేవ దేవుని కైంకర్యాలు నిర్వహించుకునేటటువంటి భాగ్యం తరతరాలుగా మాకు లభించటం ఎంతో భాగ్యంగా మేము భావిస్తాము. శ్రీ వెంకటాచలంలో శ్రీనివాసునికి నిర్వహించేటటువంటి కైంకర్యాల వలన ప్రపంచమంతా కూడా ఆదిదైవిక, ఆదిభౌతిక, ఆధ్యాత్మిక, శాంతులతో అభివృద్ధి చెందుతుంది.

వాషింగ్టన్ తెలుగు సమితి వారు నిర్వహించేటటువంటి కార్యక్రమాలు ఎంతో ముదావహంగా ఉన్నాయి. ఇవి మన ఆధ్యాత్మికతను ,భారతీయ సంస్కృతి ,సంప్రదాయములు ప్రచారం చేయడమే కాకుండా మన సనాతన ధర్మం కి దర్పణం పడుతున్నది.

వాషింగ్టన్ తెలుగు సమితి లిటరరీ సెక్రటరీ శ్రీమాన్ శివ వెదురుపర్తి గారు మమ్ములను సందేశం ఇవ్వమని కోరగా, ఎంతో ఆనందించాము. ఈ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు జరుపుకుంటున్నటువంటి వాషింగ్టన్ తెలుగు సమితి సభ్యులకు ఆ దేవ దేవుడు అయినటువంటి
శ్రీ లక్ష్మీ పద్మావతి శ్రీనివాసుల కృపా కటాక్షములు మెండుగా ఉండాలని ఆశీస్సులు అందజేస్తూ వాషింగ్టన్ తెలుగు సమితి వారి కార్యక్రమాలు దినదిన ప్రవర్ధమానం అవుతూ అమెరికా మొత్తము కూడా మన సనాతన ధర్మం ప్రభావితం చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య ఆశీస్సులు తో భక్తులు అందరు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు, సిరి సంపదలు, పుత్ర పౌత్రులతో  తో వర్ధిల్లాలని సదా శ్రీవారిని ప్రార్థిస్తూ ఉంటాము.

వైఖానస ఆర్య వర్ధతాం  అభివర్ధతాం.

శ్రీమత్ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులైన
శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య పాద పద్మారాధకులు

అర్చకం వేణుగోపాల దీక్షితులు

ప్రధాన అర్చకులు
మరియు
వైఖానస ఆగమ సలహాదారులు
శ్రీవారి ఆలయం తిరుమల

**MSR Communities**
CRAFTING HOMES, BUILDING DREAMS

# CRAFTING HOMES AND BUILDING DREAMS

MSR is an international builder with 10 years in the business of building hundreds of luxury properties in the United States and abroad. Our commitment revolves around utilizing premium materials and delivering high-end finishes to exceed our customer's expectations.



- Town Homes
- Single Family
- Mixed-Use Communities

Ranked by
**Inc. Magazine**
#1 Fastest Growing Construction Company in the Pacific Region.

50% of Profit Goes To Non Profit.

## MSR'S EXPERTISE

### CUSTOMIZATION

Your dream home should reflect you, everywhere you look. Affordably create your dream home that resonates with your unique vision.

### GROUP HOUSING

We are happy to work with your families and friend groups to help you design your dream home AND your dream community.

### VASTU AT THE FOREFRONT

A pivotal aspect of our floor plan design is its adherence to Vastu principles. we prioritize the well-being, prosperity, and happiness of our homebuyers.

### LUXURY IS OUR NORM

Luxury finishes are even in our base products from 3cm Quartz Countertops to high-end stainless steel appliances, and more.

**MSR Communities**
CRAFTING HOMES, BUILDING DREAMS

18323 Bothell Everett Highway,
Suite 310 Bothell, WA 98012.

425 300 2677
info@msrcommunities.com
www.msrcommunities.com

425-300-2677 | info@msrcommunities.com | www.msrcommunities.com




## THE EB-5 VISA CAN BE YOUR GATEWAY

This visa offers a quicker path to permanent residency via investing a minimum of $800,000 in an approved, new commercial project in the U.S.

~6-8 Months EAD → ~2 Yrs Temp Green Card → ~4 Yrs Green Card

## MSR COMMUNITIES HAS AN EB-5 APPROVED PROJECT!

(more details below)

### Talk to Our EB-5 Expert Today

Get In Touch Now

425-300-2677 | info@msrcommunities.com | www.msrcommunities.com




### TUSCANY WOODS

A Build-To-Rent (BTR) Townhome Community at:
4407 84th St NE, Marysville WA 98270

### PROJECT OVERVIEW

- 35 Units
- 8 Buildings
- ~1381 SF/Unit
- Near Cascade Industrial Center, Forecasted to create 12,000 jobs by 2040*
- 40 Minutes North of Seattle and Bellevue Tech Hubs
- Priority For Investment due to TEA location (Targeted Employment Area)

Set up a time with us to learn more about the Tuscany Woods investment opportunity

Book a time now



425-300-2677 | info@msrcommunities.com | www.msrcommunities.com

# ELITE SPONSOR




## HOA MANAGEMENT, POWERED BY AI.

Streamline HOA management with Haply! Experience a faster, transparent, and effortless way to manage your community.

## WHY CHOOSE HAPLY?

- ✅ Automate approvals
- ✅ Foster Trust and Transparency
- ✅ Reduce workloads by 45%
- ✅ Increase homeowner satisfaction by 60%

### THE HOA BOT

YOUR VIRTUAL ASSISTANT

**HOA Bot** has all answers about your **community!**

### HOA MAINTENANCE

SERVICES SIMPLIFIED

**One-Stop HOA & Home** Maintenance Solution!

### COMMUNITY

SHARING MADE EASY

**Rent** what you have, **Borrow** what you need!

## READY TO MAKE YOUR HOA SMARTER & MORE EFFICIENT?

LET'S TALK : (425) 633-2227 CARE@HAPLY.APP

# ELITE SPONSOR



# ELITE SPONSOR







ఉగాది

కాలమెవ్వరికీ అర్ధంకాని, అంతు చిక్కని నిరంతర ప్రవాహం: అటు ఆధ్యాత్మిక శాస్త్రవేత్తలకు, ఇటు భౌతిక శాస్త్రవేత్తలకు అర్థమవ్వని మాయ రూపం సాగే కాలం. కాలం, ఈ సృష్టిలో ఎలా ఆరంభమయినదో, ఎప్పుడు మొదలయిందో గుర్తించేందుకు వీలుందా? పంచ భూతాల కలయిక ఆరంభమునే కాలముగా నిర్ణయిస్తున్నాము.
"ఋతునాం కుసుమాకరాం" అని భగవానుడు స్వయంగా తానే వసంత ఋతువునని భగవద్గీతలో చెప్పినట్లు, వసంత ఋతువులో తొలిమాసం "చైత్రమాసం". మనం గమనించినట్లయితే సాగే కాలాన్ని కాలనిర్ణేతలు ఆరు ఋతువులుగా, పన్నెండు మాసములుగా నిర్ణయించిరి. దీనిలో మొట్టమొదటి మాసంలో వచ్చే మొట్టమొదటి పండుగయే ఉగాది.
యుగ + ఆదియే యుగాదిగా పిలవబడుతూ, కాలక్రమేణ ఉగాదిగా పరిణతి చెందినది. లోతుగా విశ్లేశిస్తే "ఉ" అంటే నక్షత్రం. 'గ' అంటే గమనం "ఆది" అంటే మొదలు. కాబట్టి నక్షత్ర గమనానికి ఆరంభమని అవగతమ వుతుంది.
"నక్షత్రం అంటే నశించనది అని అర్ధం. మనం చూసే చుక్కలన్ని నక్షత్రాలు కావు. నశించనివి మాత్రను శక్తి కేంద్రాలు. అలాంటి నక్షత్రాలు 27 ఉన్నాయి. వాటినే జన్మ నక్షత్రాలుగా గుర్తిస్తూ, జ్యోతిష్య శాస్త్రంలో మానవ జీవితాన్ని నిర్ణయిస్తున్నాయి.

ప్రకృతి చిగురించే వసంత కాలాన్ని ఉత్సాహంగా స్వాగతించే పండుగనే "ఉగాది". చెట్ల చేమలే కాదు, పశు పక్ష్యాదులు కూడా వసంత గమనాన్నిస్వాగతిస్తున్నాయి. అందుకే జ్ఞానమున్నమనిషి ఉగాది నాడు కొన్ని పనులను చేయాలని శాస్త్రం మరియు పెద్దలు తెలియజేస్తున్నారు. ఈరోజు ప్రాతః కాలముననే తైలాభ్యంగన స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి ప్రతి గృహము నందు ధ్వజారోహణ లేదా జయకేతనం ఎగురవేయాలి. అలాగే సృష్టికర్త బ్రహ్మను పూజించాలి; షడ్రుచులతో కూడిన పచ్చడి సేవనం, పంచాంగ శ్రవణం, తెలుగు వారికే ప్రత్యేకమైన అవధానం వీటన్నింటినీ రాబోయే తరాలకు, మనం ఆస్తులుగా పంచి వ్వాలనేది ఈ పర్వదినం యొక్క పరమార్ధం.
కానీ నేడు ఈ మహత్తర కాలగమనంలో పుట్టిన మనిషి అందుకోలేనంత ఎత్తుకు ఎదుగుతున్నాడు. కానీ తానెదిగిన క్రమమును మరిచిపోతూ కాలగమనంలోనే కనుమరుగవుతున్నాడు. ఆనాడు బాల్యదశలో అమ్మ ఒడినే అనంత విశ్వమనుకుని, స్తన్యంలోనే సమస్త మధురిమలందుకుని, బురదను పిసికి, బుగ్గలకు పూసుకుని, ఆకాశంలోని జాబిల్లిని అద్దంలో ఉంచుకొని, కొయ్యగుర్రమెక్కి కోటి ఆమడలు తిరిగేసి, కట్టె పుల్లలుచేతబట్టి కత్తి సాము చేసిన బాల్యమును, మానవ మనుగడను మరిచి పోతున్న ఆధునిక మానవునికి సాగిపోయే కాలం పారిపోకనీ పండగ రూపంలోమనల్ని పలకరిస్తూనే మన తాత ముత్తాతల "జీవన శైలిని మనకు గుర్తు చేస్తూనే ఉన్నాయి.
మన మేధస్సుతో అమ్మ ఒడినుండి అంతరిక్షం దాకా ఎదిగినా, మన పూర్వీకుల ఆనవాళ్ళను, ఆలోచనలను మరియు ఆశయాలను మరువవద్దనీ ఆశిస్తూ..,

సమస్త మానవ కోటి, భగవంతుడి ఆశీస్సులతో వర్ధిల్లాలని కోరుకుంటూ..

శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు..!!





ఇట్లు మీ
రాజేష్ గూడవల్లి
ప్రెసిడెంట్

ప్రతి ఒక్కరికీ విశ్వావసు ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ... గత సంవత్సరాల్లాగే ఈ సంవత్సరమూ అందరూ ఆనందంతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుని కృపతో అందరికీ అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

వాషింగ్టన్ తెలుగు సమితిలో గత కొన్ని సంవత్సరాలుగా నా వంతు బాధ్యతను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సంవత్సరంలో కూడా ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ, వాషింగ్టన్ తెలుగు సమితి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో నా వంతు కృషి చేస్తానని హృదయపూర్వకంగా తెలియజేస్తున్నాను.
సమితి సభ్యులందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ...
|| సర్వే జనా సుఖినో భవంతు, సర్వే సుజనా సుఖినో భవంతు, సమస్త సన్మంగళాని భవంతు. ||





ఇట్లు
మీ మధు రెడ్డి
వైస్ ప్రెసిడెంట్

కొత్త ఆశలతో, కొత్త విజయాలతో, మీ ఇంట్లో సిరిసంపదలు, ఆనందం, ఆరోగ్యం, శాంతి నిండాలని కోరుకుంటూ...
మీకు మరియు మీ కుటుంబానికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

నేను జనరల్ సెక్రటరీగా భాద్యతలు నిర్వహిస్తున్నాను. సంస్థకు సరైన దిశను చూపడం మరియు మిగతా సభ్యులకు మార్గదర్శకత్వం అందించడం నా ప్రధాన కర్తవ్యం. అలాగే కొత్త పాలసీలను రూపొందించడం మరియు సంస్థ ముందుకు ఎలా వెళ్ళాలి అనే వ్యూహం రూపొందించడం. సమావేశాలు మరియు ఈవెంట్లలో సంస్థ గురించి వివరించడం, అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించడం, సభ్యుల మధ్య సమన్వయం కల్పించడం, సమావేశాలను ఏర్పాటు చేయడం మరియు
కార్యకలాపాలను సజావుగా నడిపించడం నా విధి.

ఈ ఉగాది మీకు అఖండ ఆనందాన్ని మరియు విజయాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ.....





ఇట్లు
మీ ప్రకాష్ కొండూరు
ప్రధాన కార్యదర్శి

తెలుగు మిత్రులకు, శ్రేయోభిలాసులకు శ్రీ వికృతి నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు. ఈ ఉగాది మీ జీవితంలో సంతోషం, ఆనందం, మరియు మంచి ఆరోగ్యం తీసుకురావాలని కోరుకుంటున్నాను.

నేను ఈ సంవత్సరం, వాషింగ్టన్ తెలుగు సమితి, కోశాధికారిగా నా భాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

నా బాధ్యతలు:
1. సంస్థ యొక్క ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడం.
2. సంస్థ యొక్క ఆదాయం మరియు వ్యయాలను నిర్వహించడం.
3. సంస్థ యొక్క ఆర్థిక నివేదికలను తయారు చేయడం.
4. సంస్థ యొక్క ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వ్యూహాలను అభివృద్ధి చేయడం.



నా లక్ష్యాలు:
1. సంస్థ యొక్క ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం.
2. సంస్థ యొక్క ఆర్థిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం.
3. సంస్థ యొక్క ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహకరించడం. నేను ఈ పాత్రలో నా విజయాన్ని నిర్ధారించడానికి నిబద్ధతతో ఉన్నాను.
దన్యవాదములు.

ఇట్లు మీ
రామ్ తమ్మినేని
కోశాధికారి



ఉగాది శుభాకాంక్షలు!

ఈ కొత్త సంవత్సరం మనందరికీ కొత్త ఆశలను అందించాలి, కొత్త సంబంధాలను నిర్మించాలి, మరియు అనేక కొత్త ఆరంభాలకు మార్గదర్శకంగా నిలవాలి అని కోరుకుంటున్నాను.
సంస్కృతిక కార్యదర్శిగా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, సభ్యుల మధ్య సృజనాత్మకతను పెంపొందించే బాధ్యత నాది. సాంప్రదాయ ఉత్సవాలు, కళాపరమైన ప్రదర్శనలు, విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలను \ నిర్వహించడం ద్వారా సంస్థలో సంస్కృతికి ప్రాధాన్యతనిచ్చేలా చేస్తాను. అలాగే, ప్రతి కార్యక్రమం అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించబడేలా కృషి చేస్తూ, ప్రదర్శనా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తాను. సభ్యుల ప్రతిభను వెలుగులోకి తేవడంతో పాటు, బృందాసక్తిని పెంచేలా కార్యక్రమాలను నిర్వహించడానికి కట్టుబడి ఉంటాను. ఈ ఉగాది మనందరికీ శుభఫలితాలను తీసుకురావాలని ఆశిస్తూ, మరోసారి ఉగాది శుభాకాంక్షలు





ఇట్లు మీ
హరణి దేశిరాజు
సాంస్కృతిక కార్యదర్శి

వాషింగ్టన్ తెలుగు సమితి సభ్యులకు మరియు తెలుగు బంధు మిత్రులందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ! మన సంస్కృతిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన పండుగ అయిన ఉగాది మన జీవితాలలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇది కేవలం కొత్త సంవత్సరం యొక్క ప్రారంభం మాత్రమే కాదు, ఒక కొత్త ఆశను, కొత్త సంకల్పాలను, మరియు సరికొత్త ప్రారంభాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ ఉగాది, ప్రతి ఒక్కరి జీవితం లో పునరుద్ధరణ, నవచైతన్యం మరియు సానుకూల మార్పులకు నాంది పలుకుతుంది.

ఈ ఉగాది పండుగ సందర్భంగా, నేను WATS సాహిత్య కార్యదర్శిగా, మనం సాహిత్య రంగంలో మాత్రమే కాదు, తెలుగు భాష, తెలుగు బడి మరియు విద్యార్థుల అభివృద్ధిలో కూడా పలు మార్పులు తీసుకురావాలని కోరుకుంటున్నాను. తెలుగు భాష ఒక సంపదగా, ఒక ధార్మిక, సాంస్కృతిక హోదాగా, మన జీవితంలో ఎంత ముఖ్యమో, అదే విధంగా అది సమాజంలో ఉల్లాసంగా, ఆహ్లాదంగా మారాలని నా ఆకాంక్ష.

అమెరికాలో ఉన్నప్పటికీ, మన తెలుగు సమాజానికి సేవ చేయడం, తెలుగు భాషను, సంస్కృతిని ప్రచారం చేయడం, మరియు TELUGU బడిలో విద్యార్థులకు సపోర్ట్ చేయడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. WATS ద్వారా ఈ అద్భుతమైన అవకాశం దొరకడం నాకు నిజంగా అదృష్టం. నేను తెలుగు బడిని మరింత విజయవంతంగా చేయడానికి కష్టపడతాను. మన తెలుగు బడి ఉపాధ్యాయుల కృషి, అంకితభావం, ప్రేమ మరియు మద్దతు నిజంగా ప్రశంసనీయమైనవి. వారు తెలుగు భాషను అభ్యసించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం, వాటిని మరింత ఆత్మవిశ్వాసంతో నేర్చుకోవడానికి ప్రేరణ ఇవ్వడం చాలా గొప్పది. అలాగే, పిల్లలను తల్లిదండ్రులు తెలుగు బడిలో పెట్టించడం మరియు వారిని తెలుగు నేర్చుకోవడానికి ప్రోత్సహించడం వల్లనే మన భాషలో ప్రగతి సాధించగలుగుతున్నాం. ఈ ఉగాది పండుగ సందర్భంగా, మనందరికీ శాంతి, ఆనందం, విజయాలు, అభివృద్ధి, మరియు మన సంస్కృతిని, తెలుగు భాషను మరింత పురోగతిగా చేయాలని ప్రార్థిస్తూ, ఈ కొత్త సంవత్సరంలో మీరు అందరూ సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను.

శుభాకాంక్షలతో,



ఇట్లు మీ
శివ వెదురుపర్తి
సాహిత్య కార్యదర్శి



---

వాషింగ్టన్ తెలుగు సమితి యొక్క ప్రియమైన సభ్యులకు నమస్కారం,
2025 సంవత్సరానికి ఈ మహోన్నతమైన సంఘానికి సేవ చేయడం మరియు
మన తెలుగు సంస్కృతిని కాపాడడం మరియు ప్రోత్సహించడం నాకు గౌరవంగా ఉంది.
మన సంప్రదాయాల పట్ల ఉన్న లోతైన అభిరుచితో మరియు డిజిటల్ యుగంలో మన సంఘం అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో గత ఐదు సంవత్సరాలనుండి మన సంఘంలో నిబద్ధతతో, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందించాను. ఈ సంవత్సరం సమితిలో వెబ్మాస్టర్ \ గా మన ఆన్‌లైన్ ఉనికిని మెరుగుపరచడానికి, మన వెబ్‌సైట్‌ను కేవలం సమాచార వనరుగా కాకుండా, తెలుగు వారందరి దగ్గరికి చేరవేర్చడానికి నేను కృషి చేస్తున్నాను. అలాగే ఆవిష్కరణాత్మక పరిష్కారాలు మరియు వినియోగదారుల-కేంద్రిత దృక్పథంతో, మన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను మరింత అందుబాటులో మరియు ఇంటరాక్టివ్‌గా మార్చడానికి నేను కృషి చేస్తున్నాను. తాజా ఈవెంట్లు, ముఖ్యమైన వార్తలు, లేదా మన సాంస్కృతిక కార్యకలాపాలను ప్రదర్శించడంతో పాటు, వెబ్‌మాస్టర్‌గా నా పనితనంతో మన వెబ్‌సైట్ మన సంఘం యొక్క ఆత్మ మరియు విలువలను ప్రతిబింబిస్తుంది అని నేను నమ్ముతున్నాను.
సమితి సభ్యులందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు..!!

శ్రీరామ్ పాటిబండ్ల
వెబ్‌మాస్టర్



# MEGA ROYALS SPONSOR

AG FinTax

## Financial, Taxation and Accounting services under one roof

for the dynamic business owners
destined to make it big in the industries they operate



### Services offered -

- Monthly Accounting
- Tax Planning
- Tax Filing & Compliance
- Virtual CFO Services

### Our CEO's Statement -

"Delete the function of accounting and taxation from your management checklist  and focus on your core business operations while we handle them for you! We Promiseyour journey from Blitz to Ease"

### Our Taxation Services

- Tax Filing
- 1 on 1 planning
- Retirement Planning
- IRS Notices & Audit defense
- Wealth Management







Contact us at
Ph: (425) 395-4318

E-Mail: support@agfintax.com

Website: www.agfintax.com

MEGA ROYALS SPONSOR



# ప్రధాన విషయాలు

తరగతులు బోధించబడునవి - లెవెల్ 0, లెవెల్ 1, లెవెల్ 2, లెవెల్ 3, లెవెల్ 4.
తరగతులు శనివారం మరియు ఆదివారాల లో మాత్రమే జరపబడును.
అడ్మిషన్స్ మే మాసం నుండి మరియు తరగతులు సెప్టెంబర్ మాసం లో మొదలవుతాయి.

## విద్యా ప్రణాళిక ఈ క్రింది పట్టిక లో

| తరగతి | ప్రధాన పాఠ్యప్రణాళిక | పరిచయం |
|---|---|---|
| లెవెల్ - 0 | చదువుట/వ్రాయుట: అచ్చులు<br>మాట్లాడుట/పాడుట: గేయాలు,పిల్లల పాటలు, పొడుపు కథలు, అంకెలు, బొమ్మలను తెలుగులో గుర్తించడం మొ॥నవి | చదువుట/వ్రాయుట: చిన్న చిన్న పదాలు గుర్తించడం, హల్లులు, పద్యాలు |
| లెవెల్ - 1 | చదువుట/వ్రాయుట: అచ్చులు, హల్లులు<br>మాట్లాడుట/పాడుట: చిన్న చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు, వాతావరణ పదాలు, బంధుత్వాలు, శరీర భాగాలు, పద్యాలు , పండుగలు, దేవుళ్ళు, పురాణ కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట:<br>గుణింతాలు<br>మరియు చిన్న చిన్న పదాలు |
| లెవెల్ - 2 | చదువుట/వ్రాయుట: గుణింతాలు, చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు మొ॥నవి<br>మాట్లాడుట/పాడుట: చిన్న కథలు, పద్యాలు, గేయాలు, పొడుపు కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట: ప్రాథమిక వ్యాకరణము , పద్య తాత్పర్యము , దినచర్య, వాక్యాలు మొ॥నవి |
| లెవెల్ - 3 | చదువుట/వ్రాయుట: చిన్న కథలు, ప్రాథమిక వ్యాకరణము, పద్యాలు, గేయాలు, దినచర్య, పదజాలం, సొంత వాక్యాలు, పదాలు, పర్యాయ పదాలు, పద్య తాత్పర్యము మొ॥నవి<br>మాట్లాడుట: పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: కథలు, వ్యతిరేక పదాలు, వ్యాకరణం, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |
| లెవెల్ - 4 | చదువుట/వ్రాయుట: కథలు, వ్యాకరణము, దినచర్య, వ్యాసాలు, పద్యాలు, పాఠ్య సారాంశం మొ॥నవి<br>మాట్లాడుట: వివిధ అంశాలపై మాట్లాడటం, పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: దినపత్రికలు, ఇతర పుస్తకాలు, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |

# తెలుగు బడి గురువుల నేపథ్యం

నమస్కారం! నా పేరు వెంకటలక్ష్మి నందిపాటి. ఉగాది శుభాకాంక్షలు! గత 3 సంవత్సరాలుగా నేను తెలుగు బడి లో టీచర్‌గా పనిచేస్తున్నాను. ఈ సంవత్సరం నేను Level 2A మరియు Level 3 పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నాను. పిల్లలు మన తెలుగు భాషను నేర్చుకుంటూ, మన సంస్కృతిని అర్థం చేసుకుంటూ ఎదుగుతున్నప్పుడు నాకు చాలా ఆనందంగా ఉంటుంది. తెలుగు బడి ద్వారా మన సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడానికి నేను చేయగలిగిన ఈ చిన్న కృషి నాకు గర్వకారణం.

**Ugadi message**

ఉగాది అంటే కొత్త ఆరంభాలు, ఆశలు, మరియు శ్రేయస్సు. మన భాషను మరియు సంస్కృతిని పిల్లలకు నేర్పడం X ద్వారా మన సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించగలుగుతాం. మీ అందరికీ ఈ కొత్త సంవత్సరం ఆనందం, ఆరోగ్యం, మరియు విజయాలతో నిండినదిగా ఉండాలని కోరుకుంటున్నాను!



వెంకటలక్ష్మి నందిపాటి

---

దేశభాషలందు తెలుగు లెస్స. అటువంటి తెలుగు మన అమ్మభాష కావడం మన అదృష్టం. తేనె విరజిమ్ము తెలుగు భాషను క్రొత్తతరాలకు అందివ్వడం మన భాద్యత. అమెరికా లో పెరుగుతున్న తెలుగు పిల్లలు తమ పూర్వీకుల సంస్కృతిని, సంప్రదాయాలను, ఆలోచన విధానాలను నేర్చుకావడానికి, తెలుగులో అనర్గళంగా సంభాషించి తమ కుటుంబ సభ్యులతో ప్రేమానుబంధాలు పెంపిందించుకోవడానికి తెలుగు భాష ఎంతో దోహదం చేస్తుంది. ఏఐ, రోబోటిక్స్, వివిధ సాంకేతికతలు మన జీవితాలను వేగవంతం చేస్తుంటే, తెలుగు భాషా పరిజ్ఞానం ఆ వేగానినికి బాట వేస్తుంది. ఇటువంటి నేపథ్యం లో ఈ పాల మీగడ భాషను వారాంతం లో పిల్లలతో పంచుకుంటా తరిస్తున్న నా పేరు హర్ష వర్ధన్ సూరె. నేను తెలుగుబడిలో నాలుగవ తరగతి ఉపాధ్యాయుడిగా రెండు సంవత్సరములనుండి పని చేస్తున్నాను. పిల్లలను WAL-Telugu పరీక్షకు శిక్షణ కూడా అందజేస్తున్నాను. మన తెలుగు జాతి నిండు గౌరవమును క్రొత్త తరం చేత నిలబెట్టడమే నా ధ్యేయం.



-హర్ష వర్ధన్ సురె
ఎం.టెక్., ఐఐటీ బాంబే

---

నమస్కారం! నా పేరు ప్రభావతి ఖండవల్లి. గత రెండు సంవత్సరాలుగా నేను తెలుగు బడి టీచర్‌గా పనిచేస్తున్నాను. గత సంవత్సరం నేను లెవెల్ 2 బోధించాను, ఈ సంవత్సరం లెవెల్ 0 బోధిస్తున్నాను. తెలుగు పాఠాలతో పాటు, పురాణ కథలు, తెలుగు పండుగలు మరియు నీతి కథలను పిల్లలకు బోధించి, తెలుగు సంస్కృతి మరియు సంప్రదాయం పట్ల ఆసక్తిని పెంపొందించాలనే ఆకాంక్ష కలిగి ఉన్నాను.

"ఉగాది శుభాకాంక్షలు! ఈ ఉగాది, షడ్రుచుల సమ్మేళనంతో మీ ఆశయాలు నెరవేర్చుకొని, మీరు కొత్త ఆశలు, మార్గాలు, మరియు విజయాలను సాధించి, మీ విద్యాభ్యాసంలో మరింత స్ఫూర్తి మరియు విజయం పొందాలని కోరుకుంటున్నాను. ఈ ఉగాది, ప్రతి ఒక్కరు మరింత జ్ఞానం మరియు వినయంతో ఎదగాలని ఆశిస్తున్నాను. ఉగాది పండుగ మన జీవితంలో కొత్త ప్రారంభం, నూతన ఆశలు, మరియు శాంతిని తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను."



ప్రభావతి ఖండవల్లి

---

ఆందరికీ హృదయ పూర్వక ఉగాది శుభాకాంక్షలు.

నా పేరు మంజరి. నేను తెలుగు గత 8 సంవత్సరములుగా పిల్లలకు భోధిస్తున్నాను. పిల్లలకు తెలుగు భాష, సంస్కృతి మీద ఆశక్తిని పెంచి, మన భాష గొప్పతనం, చరిత్ర , పద్ధతుల మీద గౌరవం భావితరాలకు అలవర్చాలనే సంకల్పంతో నా వంతు ప్రయత్నం చెస్తున్నాను



మంజరి

నా పేరు శ్రీధర్ కొర్ల, నేను గత ఐదు సంవత్సరాలుగా తెలుగు బడిలో బోధకుడిగా వ్యవహరిస్తున్నాను. ఇక్కడ మన భారతీయ సంతతి పిల్లలకు తెలుగు భాషను బోధిస్తున్నందుకు నాకు ఎంతో గర్వకారణంగా వుంది. పిల్లలు విదేశాలలో పెరుగుతున్నప్పుడు, మన తెలుగు సంస్కృతిని మరియు సంప్రదాయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. భాష కేవలం మాట్లాడటానికి మాత్రమే కాదు, అది మన ఆలోచనలకు, మన విలువలకు మరియు మన గుర్తింపుకు ప్రతిబింబం అని నా గట్టి నమ్మకం. తెలుగు భాష బోధన ద్వారా, మన భాషా సంపదను కాపాడు కోవడం మరియు రాబోయే తరాలకు అందించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నా ఈ ప్రయత్నం ద్వారా మన పిల్లలు ప్రాపంచిక పౌరులుగా ఎదుగుతూనే, వారి సాంస్కృతిక వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకొని వెళ్ళగలరని ఆశిస్తున్నాను. నా ఈ ప్రయత్నానికి ఆదరించి సహకరించిన WATS వారికి మరియు తల్లిదండ్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అందరూ తెలుగు లోనే మాట్లాడుదాం, తెలుగు ప్రాముఖ్యతను పెంచుదాం.స్వస్తి!



శ్రీధర్ కొర్ల

**Ugadi Message:**

మీకు మరియు మీ కుటుంబానికి శ్రీ విశ్వవాసు నామ సంవత్సరాది శుభాకాంక్షలు. కొత్త సంవత్సరం మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం మరియు విజయాలను తీసుకురావాలని ఆశిస్తున్నాను. మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ, ఈ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిద్దాం, షడ్రుచుల మాధుర్యంతో పాటు జీవితాన్ని పూర్తిగా ఆస్వాదిద్దాం.

---

అందరికీ నమస్కారం! తెలుగు బడి కుటుంబంలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. తెలుగు భాషను నేర్పించడం మరియు మన అందమైన సంస్కృతిని సజీవంగా ఉంచడంలో సహాయపడటం నాకు లభించిన సంపూర్ణ గౌరవం. మన పిల్లలకు భాషను మాత్రమే కాకుండా, మన వారసత్వ విలువలు, సంప్రదాయాలు మరియు కథలను కూడా నేర్పించడం ద్వారా, మన సంస్కృతి రాబోయే తరాలకు వృద్ధి చెందుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈ ప్రయాణంలో భాగం కావడం నాకు గర్వంగా ఉంది మరియు తెలుగు పట్ల నాకున్న ప్రేమను నా విద్యార్థులందరితో పంచుకోవడానికి ఎదురు చూస్తున్నాను!



-రాజ్యలక్ష్మి తన్నీరు
BSC బయోటెక్నాలజీ

ఉగాది, తెలుగు నూతన సంవత్సరం, సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్‌లో కొత్త చాంద్రమాన సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది మరియు వసంతకాలం రాకను జరుపుకుంటుంది. ఇది పునరుద్ధరణ మరియు ఆశావాదాన్ని సూచిస్తుంది. ఇళ్లను శుభ్రపరచడం, కొత్త బట్టలు ధరించడం మరియు జీవితంలోని విభిన్న అనుభవాలను సూచించే వంటకం ఉగాది పచ్చడి తయారు చేయడం వంటి ఆచారాలతో ఈ పండుగను జరుపుకుంటారు. జ్యోతిషశాస్త్ర అంచనాల కోసం ప్రజలు పంచాంగ శ్రవణం కూడా వింటారు. ఉగాది తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన వేడుక, ఇది ఆశ, కుటుంబం మరియు సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. ఉగాది శుభాకాంక్షలు!

---

తెలుగు బంధువులందరికీ  శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాధి శుభాకాంక్షలు . వృత్తి రిత్యా మొదట్లో ఇంజనీరింగ్ కాలేజిలో లెక్చరర్ , ఇప్పుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్.గత పదిహేడు సంవత్సరాలుగా సియాటెల్ లో వుంటున్నాము. వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగుబడిలో పిల్లలకు గత తొమ్మిది సంవత్సరాలుగా నాకు తెలిసిన తెలుగు బోధిస్తున్నాను.తెలుగు భాష పట్ల మక్కువ,  అభిమానం ఎక్కువ.పిల్లలకు తెలుగు నేర్పించటం నా ప్రధాన అభిరుచులలో ఒకటి.తెలుగుతో పాటు అప్పుడప్పుడు గణితం , క్వాంటిటేటివ్(పరిమాణాత్మక ) మరియు అనలిటికల్ (విశ్లేషణాత్మక) రీజనింగ్(తర్కం) బోధించటం ఇష్టం.మన ద్వారా తెలుగు నేర్చుకొనే పిల్లలు రేపటి రోజున తెలుగు బోధించే స్థాయికి ఎదిగి మధురమయిన మన తెలుగు భాషను సజీవంగా వుంచుతారని ఆకాంక్ష . నాకు ఈ అవకాశం కల్పిస్తున్న వాషింగ్టన్ తెలుగు సమితి వారికి , తల్లి తండ్రులకు నా ధన్యవాదాలు. ఈ సంవత్సరం మీకు అంతా మంచి జరగాలని , ఆ దేవుని  శుభాశీస్సులు వుండాలని కోరుకొంటున్నాను.



- హరినాథ్ బాబు
శాఖమూరి

---

మానవ సేవే మాధవసేవ అనే సిద్ధాంతం తో డెంటిస్ట్ గా మొదలు అయిన నా ప్రయాణం, వేరు వేరు సంస్థలలో వాలంటీర్ గా పని చేసిన అనుభవం, తెలుగు భాష మరియు సాహిత్యం పట్ల నాకు ఉన్న ఆసక్తి కారణంగా, నేను WATS తెలుగు బడి లో వాలంటీర్ టీచర్ గా సేవ చేయడానికి అవకాశం పొందాను. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా తాత గారి దగ్గర నుంచి నేర్చుకున్న విషయాలు, కథలు వలన చిన్నప్పటి నుండే తెలుగు భాష పట్ల నాకు మమకారం ఏర్పడింది. తెలుగు సాహిత్యం యొక్క గొప్పతనం, కవిత్వం, కథలు, మరియు పురాణాలు నన్ను ఎప్పుడూ ఆకట్టుకుంటాయి. ఈ నేపథ్యంలో, నా జ్ఞానాన్ని భావితరాలకు పంచడం ద్వారా మన భాషను ప్రోత్సహించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను.
తెలుగు బడి ద్వారా, పిల్లలకు మన భాష మరియు సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే నా లక్ష్యం.
ఈ ప్రయాణంలో మీ అందరి సహకారం మరియు ప్రోత్సాహం నేను మరువలేనిది.



డా|| రమ్య నరహరి
బిడీఎస్, ఎండీఎస్ (OMFS

---

నా పేరు శేష భవాని... నేను గత రెండున్నర సంవత్సరాలుగా మన "తెలుగుబడి" ద్వారా పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నాను... పిల్లలకు తెలుగు నేర్పడం ద్వారా మన భాష, సంస్కృతి అందాలను వారికి అందించడం నా ప్రధాన ఉద్దేశం...ఈ భాష వారి జీవితాల్లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించాలని నేను భావిస్తున్నాను.... తెలుగు నేర్చుకుంటున్న సమయంలో పిల్లల ఆశక్తి, ఉత్సాహాన్ని చూస్తూ, మరింత నిబద్ధతతో ఈ పని కొనసాగించడానికి నేను ప్రేరణ పొందుతున్నాను.... నా చిన్న ప్రయత్నం పిల్లల భాషా చైతన్యాన్ని పెంచుతుందని నా గుండెల్లో అపార ఆనందాన్ని నింపుతుంది.... తెలుగు భాష అందాలను వారితో పంచుకుంటున్న ఆనందం నాకు చేయూతనిస్తోంది... ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన వాట్స్ వారికి నా కృతజ్ఞతలు 🙏



శేష భవాని

---



# MEGA ROYALS SPONSOR









# MEGA ROYALS SPONSOR






# Jaateeyalu – 2025

## గ్రంథకర్త: డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ || సేకరణ: అనంతరామ్ చదలవాడ

జాతీయాలు అంటే మన తెలుగు వారి సంభాషణలో స్థిర పడి పోయిన కొన్ని నానుడులు. అవి కులాలనూ, వృత్తులనూ, స్థలాలనూ, ప్రవృత్తులనూ, విమర్శించేవి, వెక్కిరించేవి, హేళన చేసేవి. అలాంటి మూడు జాతీయాలని ఇప్పుడు గుర్తు తెచ్చుకుందాం.

### కాలుగాలిన పిల్లి

పనీ పాటా లేకుండా ఊరికే అటూ ఇటూ పక్కలేగరేస్తూ తిరిగే వ్యక్తిని కాలు గాలిన పిల్లితో పోలుస్తుంటారు. సొంత పని అంటూ లేదు. కాబట్టి అనవసర ప్రసంగాలు చేస్తూ, వింటూ, అటుమాట ఇటు చెప్పి చిచ్చు పెట్టే బాపతన్నమాట. అన్నదమ్ములు నలుగురూ ఉమ్మడిన ఒక పిల్లిని పెంచి, తలా ఒక కాలు పంచుకున్నారని ఓ కట్టు కథ. తన కాలుకు దెబ్బ తగిలేత్తే అందులో ఒకడు దానికి నూనె రాసి కట్టు కడితే, దానికి నిప్పు అంటుకోని తక్కిన ముగ్గురి దూది మూటలని తగలబెట్టిందని ఆ కథ చెప్తుంది. కాలు సరిగా లేదు కాబట్టి దానికే నిప్పు అంటుకున్నా భయంతో పరిగెత్తేటప్పుడు తక్కిన మూడు కాళ్ళూ సాయ పడ్డందువల్లనే పరశురామ ప్రీతి జరిగిందనీ, అందువల్ల నాలుగోవాడి తప్పేమీ లేదనీ తగాదా పడ్డ సోదరులను ధర్మాసనం వారు సమాధానపరిచారనీ అందులో ఉంది. పిల్లి తప్పు కూడా లేదు. కాళ్ళన్నీ సరిగా ఉంటే నిశ్శబ్దంగా తిరుగుతుండేది. ఒక కాలు మంటలెత్తే సరికి తోచక అటూ ఇటూ పరిగెత్తింది. ఒంటి కాలితో పరుగు తీయలేదు కాబట్టి తక్కిన కాళ్ళు సాయ పడ్డాయి. అందులోనూ తప్పు లేదు. ఎటొచ్చీ పంపకంలోనే తప్పుంది. పనిలేని సోమరి పదిమందితో కబుర్లు ఆడకా తప్పదు. విన్న మాటలను నలుగురికీ చెప్పకా తప్పదు. పెదవి దాటితే పృథివీ దాటే మాటలదీ తప్పులేదు. ఒకరి అభిప్రాయాలను మరొకరికి తెలియబరచటంలో మాటల తప్పూ లేదు. వాటి వల్ల మనస్పర్థలు పెరగటంలో విడ్డూరమూ లేదు. అందువల్ల తప్పంతా అటువంటి వ్యక్తికి పనిలేకపోవటంలోనే ఉంది. పనిలేని వాడు కాబట్టి పనికోసమైనా తిరక్కా తప్పదు. ఇలాంటి పరస్పర విరుద్ధ కారణాల వల్ల పనిమాని తిరగే వ్యక్తిని కాలుగాలిన పిల్లితో పోలుస్తుంటారు.

### నీటి మీద రాత

అసలు నీళ్ళ మీద రాసే వీలే లేదు. ఆత్మవంచనకో, లోకవంచనకో నీటి ఉపరితలం మీద ప్రయత్న పూర్వకంగా రాసే ప్రయత్నం చేసినా రాస్తున్నప్పుడే అక్షరాలు కలిసిపోతాయి – నీళ్ళపాలవుతాయి. కాగితంమీద, గోడమీద, రాగి రేకుల మీద, ఆకుల మీద, రాసిన అక్షరాలు నిలుస్తాయి. నీటిమీద నిలువవు. నిలిచే అక్షరాలే చెల్లుతాయని, చెల్లవని, కాలదోషం పట్టాయని, తప్పుడు రాతలని, ఫోర్జరీలనీ, రకరకాలుగా వివాదగ్రస్తం కావచ్చు. అటువంటప్పుడు నీటి మీద రాతలు నిలుస్తాయని కలలో కూడా నమ్మలేం. చెల్లుతాయని చెప్పలేం. అంటే – నిలవని, చెల్లని, విషయాలన్నీ నీటి మీద రాతల్లాంటివే. కొందరు ఉత్తుత్తి వాగ్దానాలు చేస్తారు. ఒక్కోసారి లిఖిత పూర్వకంగా కూడా మభ్య పెట్టడానికి ఏవో రాసి, రాసిన ప్రకారం చేస్తామంటారు. అప్పుల వాళ్ళ బాధలు పడలేక ఒకానొక మహాత్ముడు తెలిసిన ఊర్లలో, ఏదో ఊహించిన ఇంటి నంబర్లతో వాటికి ఖచ్చితమైన సరిహద్దులతోసహా ఆయా ఇళ్ళలోని వస్తువుల వివరాలు పేర్కొంటూ దస్తావేజు రాసి, చుట్టుపక్కల వాళ్ళకు తాను ఆస్తిపరుణ్ణన్న నమ్మకం పుట్టించాడు. ఇంత సొమ్మున్న వాణ్ణి ఈ సమయంలో బాకీ తీర్చమనడం బాగుండదని, పైపెచ్చు వడ్డీ నష్టమని, వచ్చిన దారినే అప్పులవాళ్ళు తిరిగిపోయిన సందర్భాలూ లేకపోలేదు. ఆ రాతలు నీటిమీద రాసినవి కాదుగానీ అలా రాసిన వాటితో సమానమైనవే. చెల్లనివీ, నమ్మరానివీ ఈ నీటి మీద రాతలు.

## మేకపోతు గాంభీర్యం

పోటు మేక మెడ చన్నులతో, కొమ్ములతో గంభీరంగా కనిపిస్తుందేగాని, అట్టహాసంగా తలవంచి కుమ్మబోతుందేగాని, దానికి ధైర్యం, సామర్ధ్యం లేనేలేవు. ఎవరైనా తాను 'లేస్తే మనిషిని కాను' అన్నట్లు ఆర్భాటం చేస్తున్నా, తిన తిండి లేకపోయినా, మీసాలకు సంపెంగ నూనె రాసుకొని హంగామా  చేసినా, లోపల మథన పడుతూ బయటికి హుందాగా నటించినా, 'అదంతా మేకపోతు గాంభీర్య' మని  . కొట్టిపారేస్తుంటాం. లేని ఘనత ఉన్నట్లు కనిపిస్తే అది మేకపోతు గాంభీర్యం. పైన పటారంగా, లోన లోటారంగా, తెలంగాణా భాషలో 'ఊపర్ శేర్వాణీ, అందర్ పరేశాణీ ' అన్నట్లు ఉండడం మేక పోతు గాంభీర్యం.

## MEGA ROYAL SPONSORS




# నవవర్షకాంతకు నవోదయాం

విచ్చేయుచున్నదదె న్వవర్షకాంత
షడ్రుచుల పాడ్రత కర్కమలాలనిడి
విచ్చేయుచున్నదదె
జనావళికి విాందుచ్చయగా
పర్చెను 'విశ్వావసు' విస్తరి
ఎవరికేమిఇచునోమరి
విచ్చేయుచున్నదదె
పలుకుదాం స్వాగతాం
మామిడిపూతలు కోయిలకూతలు తోేగా
పేరులోనే నిాంపుకున్నది శుభాం
విశ్వానికి పసిడిపూత పూయగా
విచ్చేయుచున్నదదె

మాంచుపొర్లు కరిగి వెచ్◌సే సూర్యకాంతి
కాంద్రొతత శోభల అలరారు ద్రపకృతి
రుచుల ఆస్వాదిద్దాం తదుపరి
పాండితులనోట పాంచాంగద్రవణాం
భవితపై ద్రపసిా్ంచు ఆశ్వకిర్ణాం
విచ్చేయుచున్నదదె
కలమనే ద్రగాంధాంలో మరో అధ్యయయాం
ఆనందోత్సాహాల అక్షర్మాలికలు
విచ్చేయుచున్నదదె న్వవర్షకాంత
తెచుచున్నది సంతోషసుమమాల

## MEGA ROYAL SPONSORS



# జన్మసాఫల్యము

పెళ్ళిళ్లకో పేరంటాలకో ధరించే
పట్టుచీరల జట్టులో చేరి
ఇస్త్రీ ముడుతల్లోపల ఇరుక్కుపోయి
ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యేకంటే

పనిలో జీవనవనిలో
పగలూ రేయీ శ్రమించే
పల్లెపడుచు పైటచెంగు రెపరెపలో
నుదుటి చెమట తుడిచి మురిసి తరించాలని - **ఓ దారంపోగు**

భుక్తాయసం నిక్కిచూసేలా
బలవంతంగా నింపిన గిన్నెల
పండుగనాటి పరమాన్నంలో
జీడిపప్పు ద్రాక్షలతో కులికేకంటే

నకనకలాడే ఆకలి కడుపులు
అవురావురని మింగుతువుంటే
పచ్చడి మెతుకుల పంచనచేరి
తృప్తిగ త్రేన్చిన 'ఆ-కళ్ళకు' నైవేద్యంగా మారాలని - **ఓ బియ్యంగింజ**

వత్సరానికోసారి ఒంటిమీద తిరణాల
మిగతా బ్రతుకంతా గాలిచొరని బీరువాల
క్షణంపాటు మిరుమిట్లు, అంతులేని చీకట్లు
కఠినమైన వజ్రంలా కలకాలం నిలిచేకంటే

కారునలుపు రూపైనా, కట్టెలతో కలిసున్నా
పేదవాని పెన్నిధిగా ప్రతిదినమూ ప్రజ్వలించి
అనుక్షణం మంటలతో అణువణువూ రగిలిపోయి
వంటయింటి యజ్ఞంలో ఒక సమిధై పోవాలని - **ఓ బొగ్గు ముక్క**

విలాసాల విందులలో వినోదాల విహారంలో
విరుచుకపడి తెరచుకొనే విస్కీసీసాలు
"గాజుల" చేతులు అందించే "గాజు" గ్లాసు గలగలలో
చల్లదనంకోసం కలిపే మంచుముక్కనయ్యేకంటే

నడినెత్తిని మండించే మధ్యాహ్నపుటెండలోన
నడువలేక నడువలేక అడుగులోన అడుగిడుతూ
దరిదాపుల దప్పితీరు దారితెన్ను కానలేక
దాహంతో అలమటించు బాటసారి తృప్తితీర
ఎంచక్కా చిరుచుక్కై గొంతు తడిమి (పి) చూడాలని - **ఓ నీటి చుక్క**

విన్నవించుకొన్నాయి, నన్నుగెల్చుకొన్నాయి
మనసున్న మనిషిగా నన్ను మార్చివేశాయి
మానవత్వపు విలువలు మరీమరీ తెలిపాయి
నిగూఢ రహస్యము, వేదాంత సారాంశము
జన్మసాఫల్యమే జన్మరాహిత్యము!

లయన్ డా॥ గెలివి సహదేవుడు, M.S.
గెలివి నర్సింగ్ హోమ్,
3-155: భైరుమల్ వీధి.

# సాహో మహిళ ! నీవే సబల !

1. కార్యేషుదాసీ, కరణేషుమంత్రీ - భోజ్యేషుమాతా, శయనేషురంభా
రూపేచలక్ష్మీ, క్షమయాధరిత్రీ - షట్కర్మయుక్తా కులధర్మపత్నీ !

2. ఆరు ఋతువుల ఆనందాన్ని - ఆరు రుచులతో అనుభూతుల్ని
ఆరున్నొక్క జన్మల అనుబంధాన్ని - మగనికందించే మగనాలి.

3. నేలపైనా, నింగిలోనా, నీటిలోనా - త్రివిధ రక్షణ దళాలలో
దుష్టశిక్షణ, శిష్టరక్షణ సలిపే.... త్రిమూర్త్యాత్మక !

4. హిమగిరి శిఖరపుటంచులు తాకిన బచేంద్రీ - గగనపు వీధుల తారల కలిసిన కల్పన
సాహితీ జ్ఞానపీఠ మహాశ్వేత వైదుష్యమ్ - మేధాగణితశాస్త్ర శాకుంతలమ్

5. గానగంధర్వసుమధుర లత - సంగీత సామ్రాజ్ఞి సుబ్బులక్ష్మి
భరత జనయిత్రి శిరసుపై చిరత్న - రత్నమై వెలుగు భారతరత్నాలు.



6. అంతరిక్ష చరిత్రలో ఉన్నత ప్రయోగం
అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఖ్యాతి
'ఇస్రో' లో అగ్నిపుత్రికల ఘనవిజయం.

7. రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ప్రజాసేవకు అంకితం
దక్షతతో దేశచట్టసభా నిర్వహణా సామర్థ్యం

8. పొరుగునున్న పగవాడి పొగరణచిన ధైర్యశాలి - జయాపజయాలలో మొక్కవోని ధీశాలి
నూతన సంస్కరణలతో ప్రజాపాలనలో పెనుమార్పులు - ఇండియా అంటే ఇందిరయే నంటూ
దేశానికి సారూప్యంగా నిలిచిన అజేయశక్తి, అనన్యశక్తి, అనంతశక్తి !

9. మాతృస్వామ్య వ్యవస్థకు మరో ప్రస్థానం
సువిశాల భరతావని అధ్యక్షస్థానం
ప్రతిభాపాటవాలకు జరిగిన పట్టాభిషేకం

10. సాంకేతిక రంగంలో, బోధనారంగంలో
నిర్విరామదీక్షకు, క్రమశిక్షణకు
నిలువెత్తున నిలిచిన మూర్తిమత్వం

11. వర్తక వాణిజ్యసంస్థల సారథ్యం - ప్రధాన నిర్ణయాధికారం
పదుగురు మెచ్చిన పరిపాలనావైవిధ్యం - ప్రభుత్వం ఇచ్చిన పచ్చల తారాతోరణం

12. విశ్వక్రీడా వేదికపై - మువ్వన్నెల జెండా ముచ్చట తీర్చగ
జాతి పరువు నిలబెట్టిన - దీప, సింధుల దివ్యకాంతి

# MEGA ROYAL SPONSORS

Huntington
LEARNING CENTER



శ్రీ విశ్వావసనామ సంవత్సరానికి (2024-25) ఆహ్వానమ్ పలుకుదాం.

ఆచార్య మత్స్యరాజ హరగోపాల్



కాలానికి కొలమానం సంవత్సరం.
కా : అనగా శుభమును
: అందించునది.
తెలుగు సంవత్సరాలు అరవై (60)
ప్రభవ : మొదటిది, అక్షయ : చివరిది `
'ప్లవ' నామ సంవత్సరమ్. శుభములు కలిగించేది .

మన ఆయుర్దాయము వంద (100) సంవత్సరాలు.
'అందుకే శతమానం భవతి'అంటారు.
సంవత్సరంలో ఋతువు ఆరు (6)
1. వసంతము (Spring), 2 గ్రీష్మము, 3. వర్ష (Rain), 4. శరత్, 5. హేమంతం, 6. శిశిరం తెలుగుమాసాలు (నెలలు) 12. మొదటిది చైత్రం. పౌర్ణమి (Full Moon), చిత్తా నక్షత్రముతో కూడిన మాసం చైత్రం. సూర్యుడు మేషరాశిలా ఉంటాడు.
వసంత ఋతువు, చైత్రమాసం (Month) శుక్లపక్షం, పాడ్యమీ తిథిరోజు వచ్చేది ఉగాది.
ఈ సంవత్సరం (2025)లో 30మార్చి ఆదివారం రోజున 'శ్రీవిశ్వావసు' నామ సంవత్సరం ప్రారంభం అవుతుంది.
ఉ : ఉత్తమమైన
గా (గం) : జ్ఞానం (knowledge)
ఆది యందు గలది, ఉగాది.( యుగాది)
సరైన జీవన విధానానికి (Life Style) ఉపకరించే విద్యను నేర్చుకోవడానికి ప్రారంభమైన దినమే ఉగాది. శాస్త్రప్రకారం చైత్రశుద్ధ పూర్ణిమ మరుసటి రోజు` తిథి (పాడ్యమి) రోజు ఉగాది ఉత్సవాు (పండుగ) జరుపుకోవాలి. వసంత ఋతువు ప్రాశస్త్యమైంది.
ఋతునామ్ కుసుమాకర'` అన్ని ఋతువులో నేను వసంత ఋతువును (శ్రేష్ఠ ఋతువును!) అంటాడు శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో. పంచ భూతమైన ప్రకృతి వసంత ఋతువులో పుకరిస్తుంది. మోడువారిన చెట్లు చిగురిస్తాయి. కోయిలలు తమ మధురగానాన్ని ,స్వరాన్ని , వినిపిస్తాయి. ఆకాశం నిర్మంగా ఉంటుంది. మన జీవితాలు ప్రకృతిలో ముడివడినటువంటివి.

ఉగాది పచ్చడి సేవన ప్రశస్తమైనది
మానవ జీవనంలోని సుఖ`సంతోషాలు, దుఃఖాలు, కష్టాలు అన్నీ ఉగాది పచ్చడికి ప్రతీకలు. పచ్చడిలో
వేపపువ్వు (చేదు), 2. మామిడి (వగరు), 3. కొత్తచింతపండు (పుపు), 4. మిరియాపొడి (కారం), 5. మిరప, 6. సైంధవ వణం (ఉప్పు) ఉండాలి. ఆయుర్వేద రీత్యా వీటికి కఫ, వాత, పిత్త దోషాను తొగించే క్షణమున్నాయి. అందువల్ల మన ఉగాది రోజు పచ్చడి సేవనం ముఖ్యమైనది.

2.పంచాంగ శ్రవణం
మన సనాతన హైందవ ధర్మంలో కాలానికి కొలమానం సంవత్సరం. అయితే మానవ జీవనంపై నవగ్రహ ప్రభావం ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.
పంచాంగం
పంచ ` అయిదు, అంగాలు ` - భాగాలు.
అవి. 1. తిథి, 2. వారము, 3. నక్షత్రము, 4. యోగము, 5. కరణము.
పంచాంగ శ్రవణం ద్వారా 'శ్రీవిశ్వావసు' నామ సంవత్సరంలో రాబోయే పరిస్థితులను, భవిష్యత్‌వాణి ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సంవత్సరంలో మనము 'మంచి కార్యాచరణ, నడవడి ద్వారా మన కర్తవ్యాన్ని ధర్మాన్ని నెరవేర్చాలని సనాతన ధర్మప్రబోధం.
ఈనాడు మన హిందూ యువతరం ముఖ్యంగా మన.తెలుగు వారు మన పండుగలకు దూరమయినట్లుగా కనిపిస్తుంది. (మన దేశంలో, విదేశాల్లోనూ) అయితే మూలం (Roots) బలంగా ఉంటేనే చెట్టు బలంగా ఉంటుంది. మన ధర్మంలో ఒక్కో పండుగకు ప్రత్యేకత, విశిష్ఠత ఉంది. విదేశాల్లో ఉంటున్న మనవారికి మన సంస్కృతీ, సాంప్రదాయాలను, కట్టుబాట్లను సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని తద్వారా మన జీవితాల్లో భాగాలైన 'ఉగాది' లాంటి పండుగ విశిష్ఠతను మన యువతకు తెలుపుదాం. తద్వారా 'వసుధైవ కుటుంబకమ్'. 'సర్వేజనాః సుఖినో భవంతు'' అన్న మన సనాతన ధర్మాన్ని ప్రపంచం నలు దిక్కులా చాటుదాం. ఏ దేశమేగినా ఎందు కాలిడిన. ఏ పీఠ మెక్కినా ఎవరెదురైనా పొగడరా నీ తల్లిభూమి భారతిని ,* నిలపరా నీ జాతి నిండు గౌరవము ( రాయప్రోలు సుబ్బారావు),. స్వామి వివేకానంద ఉద్బోధించిన రీతిలో ,ఉత్తిష్ఠ, జాగృత. ప్రాప్యవరాన్నివోదిత(Arise, Awake,Stop not till you reach the goal )
మన తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది రోజు మనమందరం మన ధర్మ. దేశ. జాతి గౌరవాన్ని విశ్వంలోనలుమూలల ఇనుమడింప చేద్దామంటూ ప్రతిజ్ఞ గావిద్దాం.



ఆచార్య మత్స్యరాజ హరగోపాల్

hargopal48@gmail.com

# ROYAL SPONSOR



# ఉగాది(విశ్వావసు) గీతిక

(ముత్యాల ముగ్గు చలన చిత్రం లోని ముత్యమంతా పసుపు పాట వరసలో)

**పల్లవి:**

విశ్వమంతా శుభము విలసిల్లు నిత్యం
విశ్వావసున చెలిమి వేడ్కలే సత్యం
తీయనైనా పాట  కలకంఠినోట
భావి ఆకాంక్ష గా బంగారు కాంక్ష || విశ్వమంతా ||

**చరణం-1:**

వేల పుష్పాలతో దీపించు వేప
మనుగడను నవ్వులను రువ్వగా నిలపు
మామి పిందెలు తెచ్చి మమకారమలర
మనసులో వగరుల ఇగరగా చేయుర || విశ్వమంతా ||

**చరణం-2:**

చింతలన్నియు తీర్చు చింతనల తోటి
చింతపండుగ జేయు రుచులతో బాటు
ఒప్పుగా మెప్పుగా చేరి పచ్చడిని
ఉప్పు కూరిమి చాటు రుచుల హెచ్చెడిని || విశ్వమంతా ||

**చరణం-3:**

మిరియాల కారాలు సమపాళ్ల నున్న
మరియాద విరివిగా దక్కు నన్న
ఉల్లమే పొంగగా బెల్లమీ రీతి
ఉల్లాసమల్లగా  మనువు సంప్రీతి || విశ్వమంతా ||

ఉగాది శుభాకాంక్షలు.

నిడసనమెట్ల  శేషగిరిరావు,
విశ్రాంత రాజప్రధానోపాధ్యాయ,
కాకినాడ.





# "శ్రీకృష్ణుడి తత్వం"

## భక్తి, ధర్మం మరియు జ్ఞానానికి మార్గదర్శి

శ్రీకృష్ణుడు, హిందూ ధర్మంలో అత్యంత ప్రాముఖ్యమైన దేవుడిగా పరిగణించబడతాడు. ఆయన జీవితంలోని తత్వాలు మరియు ఉపదేశాలు, భారతదేశంలోని తాత్త్విక మరియు ధార్మిక ఆలోచనలకు ప్రభావితం చేశాయి. గీత, భాగవతం మరియు ఇతర పౌరాణిక గ్రంథాలలో శ్రీకృష్ణుడి తత్వాలు మరియు దార్శనికతలుసున్నితమైన గుణాలను మరియు విశాల దృక్కోణాన్ని ప్రతిబింబిస్తాయి. ఆయన తత్వం, జీవన విధానం, ధర్మం, భక్తి మరియు యోగం పై విశేషమైనఅవగాహనను అందిస్తుంది.

1. భక్తి యోగం - నమ్మకం, ప్రేమ, భక్తి

శ్రీకృష్ణుడి తత్వంలో భక్తి అత్యంత కీలకమైన భాగం. ఆయన గీతలో "భక్తి రహితమైన యోగం" అనేవి చెప్పినట్లు, ఒక జీవి అఖిలప్రపంచాన్ని భగవంతునిపై విశ్వాసంతో అనుసరించి, నిజమైన స్ఫూర్తిని పొందగలడు. భక్తి అంటే కేవలం పూజలుచేయడం మాత్రమే కాదు, అది దేవుని పట్లఅమితమైన ప్రేమ, నమ్మకం, మరియు దయతో కూడిన కార్యాచరణ. శ్రీకృష్ణుడు భక్తులకు సద్భావనతో, నమ్మకం మరియు ప్రేమతో ఆయన పట్ల సమర్పణచేయమని సూచించారు.

2. ధర్మం - సత్యాన్ని అనుసరించడం

శ్రీకృష్ణుడు ధర్మాన్ని అత్యంత ప్రాముఖ్యంగా తీసుకున్నారు. "ధర్మ క్షేత్రంలో యుద్ధం" అన్న మాట ద్వారా, శ్రీకృష్ణుడు జీవన మార్గం సరిగ్గాఅనుసరించడమే కాకుండా, ఏ పరిస్థితులలోనైనా ధర్మాన్ని ప్రాథమికంగా ఉంచాలని చెప్పారు. ఆయన జీవితంలోపాపం మరియు పుణ్యం మధ్య ఉన్న తేడానుమనం సరిగ్గా అర్థం చేసుకోవాలి. ఆయన జీవితంలో ఇది స్పష్టంగాకనిపిస్తుంది, ఎందుకంటే ఆయన ఎప్పుడూ నిజం, న్యాయం మరియుదయతో పనిచేశారు

3. కర్మ యోగం - కర్మలను కర్మల కోసం చేయడం

శ్రీకృష్ణుడు కర్మ యోగం గురించి ఎంతో మాట్లాడారు. "కర్మప్రేమాధికముతో చేయండి" అని చెప్పాడు. అంటే, మనం ఏపని చేసినా, అది మనకు స్వీయలాభం చూడకుండా దైవసేవగా చేయాలి. "స్వాధర్మంలో నిస్వార్థంగా కర్మ చేయడం" అనేది శ్రీకృష్ణుడి ముఖ్యమైన పాఠం. కర్మ యోగం అంటే, మనం చేసిన ప్రతి పనినీ పరమాత్మ సేవగా చేసి, అనేక మంది సాయపడుతూకేవలం స్వీయ ప్రయోజనం కాకుండా, ఇతరుల మేలు కోసం కూడాచేయడం.

ఈ కర్మ యోగం ద్వారా, మనం ఇతరులకుమేలు చేకూర్చి, తమ జీవితం కోసంమంచిపనులు చేసేవారిగా ఎదగగలుగుతాము.

4. జ్ఞాన యోగం - ఆత్మ జ్ఞానం

శ్రీకృష్ణుడు జీవి యొక్క నిజమైన స్వరూపాన్ని, ఆత్మను అర్థం చేసుకోవడానికి జ్ఞాన యోగాన్ని ప్రేరేపించారు. "తత్వం, నిజం, ప్రపంచం - అన్ని మనందరికీ పరమాత్మ నుంచి వచ్చినవి" అని ఆయన గీతలోచెప్పారు. జ్ఞాన యోగం ద్వారా, మనం స్వీయపరిశీలనతో ప్రపంచాన్నినిజమైన కోణంలో చూడగలుగుతాము. స్వీయజ్ఞానం మనం ఎలా కనిపించాలోమరియు ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకోవాలోచూపించారు. ఆత్మ జ్ఞానం ద్వారా, మనం ఆధ్యాత్మికంగా ప్రగతిని సాధించవచ్చు.

### 5. స్వధర్మం - మన బాధ్యత

శ్రీకృష్ణుడు "స్వధర్మం" అనే భావనను చాలా ముఖ్యంగా పరిగణించారు. అంటే, ప్రతి ఒక్కరికీతన ధర్మం తెలుసుకుని, అదే ప్రకారం పనిచేయాలని సూచించారు. ధర్మం అంటేవ్యక్తిగత బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు మరియు సాంఘిక బాధ్యతలు అన్నీ మిళితంగా ఉండాలి. దీనితో, ప్రతి వ్యక్తి తన స్వధర్మంలో జీవించడమే మన జీవితాన్నిసార్థకంగా చేస్తుంది.

### 6. రాజయోగం - శక్తిని కేంద్రీకరించడం

శ్రీకృష్ణుడు రాజయోగం ద్వారా శక్తిని కేంద్రీకరించి, మనం స్వీయ శాంతినిపొందాలని సూచించారు. "ధ్యానంతో శ్వాసను నియంత్రించడం, మన ఆత్మను శాంతిగాఉంచడమే" అనేది ఆయన జీవిత సూత్రం. ఈ తత్వం ద్వారా, మనలోని ఆధ్యాత్మిక శక్తిని పూర్తిగా అభివృద్ధి చేసుకోవచ్చు.

### 7. విశ్వం మీద ప్రేమ

శ్రీకృష్ణుడి తత్వంలో ప్రపంచం మీద విశ్వాసం మరియు ప్రేమఉంటాయి. ఆయన ప్రతి జీవునిప్రేమించి, దయతో చూడాలని చెప్పారు. "ప్రపంచంలో అన్ని జీవులు పరస్పరం సంబంధితాలు" అన్న ఆయన భావనప్రకారం, మనం ప్రపంచంలో ప్రతి జీవులపట్ల ప్రేమ మరియు దయ చూపించాలి.

### 8. శ్రీకృష్ణుడి జీవితం - ఒక తాత్త్విక ఉదాహరణ

శ్రీకృష్ణుడు తన జీవితం ద్వారా మనకు జీవిత మార్గదర్శనాన్ని చూపించారు. ఆయన పాండవుల మిత్రుడిగా, దుర్యోధనుడి కుతంత్రాల నుండి ధర్మాన్ని కాపాడుతూ, ఒక గొప్ప ధార్మికనాయకుడిగా మారారు. ఆయన చిన్నతనంలో గోపికలతో జీవించి, ప్రేమను మూర్తిగా చూపించారు. ఆయన వేదాలు, భగవద్గీత, పూరాణాల ద్వారానే మనం సత్యాన్ని తెలుసుకోవచ్చు.

ముగింపు

శ్రీకృష్ణుడు మాత్రమే కాదు, ఆయన తత్వం కూడాఅందరికీ అనేక మార్గాలను చూపిస్తుంది. ఆయన్ను కేవలంఒక దేవునిగా కాకుండా, ఒక గురువు, తత్వవేత్తగా కూడా చూడవచ్చు. ఆయన యొక్క పాఠాలు, జీవితం, మరియు ఉపదేశాలు మన జీవితాలను మారుస్తాయి. భక్తి, ధర్మం, కర్మ, జ్ఞానం, ప్రేమ - ఈ అన్నీమనం విశ్వసించి, అనుసరించి జీవితాన్ని శ్రేష్ఠంగా తీర్చిదిద్దవచ్చు.

**"శ్రీకృష్ణుడు మనందరికీ ప్రేరణ, శాంతి మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న వ్యక్తిత్వం."**



**ఖండవిల్లి కిరణ్ కుమార్**

ప్రధానఅర్చక - శ్రీ వేణు గోపాలస్వామి ఆలయం

మరియు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్చక ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ

రాజమండ్రి


# PLATINUM SPONSORS








# పద వినోదం



**అడ్డం:**

1. వసంతం
4. భువిపై
6. పానుగంటివారి ఉపన్యాసకుడు
7. కత
8. స్వప్నం
9. గుబురు మొక్కలు
11. బాధలాంటిదే
13. బుద్ధి
14. ఏనుగు
15. సమూహం
16. శ్రీ
17. సంచరించు
22. మేఘం
23. మధురమైనది

**నిలువు:**

1. నన్నయ్య
2. సత్యం
3. కెరటాలు
4. బట్టలని నునుపు చేయు ప్రక్రియ
5. లోన
8. కేరళ నాట్యం
10. నలుని భార్య
12. చేతి వ్రాత
15. నిలు
16. కొప్పు
18. రక్తం
19. నిన్నటి గొప్ప సినీ కవి
20. చేపలు పట్టేది
21. పార్వతిని మరో పేరుతో పిలవండి

By మాధురి ఇంగువ



విశ్వావసు నామ సంవత్సర ఉగాది
విశ్వసిస్తున్నాము మేమందరం,
విశేషమైన శుభాలను నువ్వు మాకోసం మోసుకు వస్తావని,
విశ్వానికి ఎంతో మేలు చేస్తావని!

తెలుగు వారందరికీ తొలి పండుగ,
తెస్తుందిగా ఆనందాలు దండిగా
తెలుగు ఇళ్ళల్లో షడ్రుచులతో వేడుకలు
ఆనందంగా చేసుకుందాం
ఉగాది సంబరాలు.

పాతను విడిచి కొత్తను మనసారా ఆహ్వానించే క్షణం,
శాంతి, సమృద్ధి లను మెండుగా
తేవాలని కోరుకుంటూ పలుకుతున్నాం
నీకు ఆహ్వానం!

యుద్ధాల యుగం కాదు ఇది,
ప్రేమ, ప్రశాంతతలను ప్రపంచంలో పెంచవమ్మా!
పలుచబారుతున్న కుటుంబ బంధాలను బలపరచు,
ఒంటరితనం పెరిగే లోకంలో, అనుబంధాలకు జీవం పోయించు!

జనుల్లో జ్ఞాన దీప్తి వెలగనిచ్చి,
టీవీ వీక్షణానికన్నా, పుస్తక పఠనానికి ప్రాధాన్యతను పెంచు!
నైపుణ్యాలను నేర్చుకునే ఉత్సాహం వారిలో నింపు,
సాంకేతికతను అర్థం చేసుకొని, చక్కగా మలచుకొనే సద్బుద్ధిని ప్రసాదించు!

AI యుగంలో యువత పడి కొట్టుకుపోకుండా,
తనంతట తానుగా ఆలోచించే బలం కలిగించు!
సంగతులు మారినా, సంస్కృతిని మరువకుండా,
AI అంటే ఆల్ ఇన్ వన్ యూనిటీ అని,
మానవత్వమే నిజమైన ఐక్యత అని నిరూపించు!
స్వాగతం ఉగాది!
సర్వత్రా మంగళాలను తెచ్చే తెలుగు ప్రజల శుభ సంకల్ప రాశి!
విశ్వావసు నామ సంవత్సరమా, పలుకుతున్నాం నీకు ఘన స్వాగతం!

రచన : సుబ్బు శివకుమార్ చిల్లర
హైదరాబాద్
chillarakumar@yahoo.com

# ROYAL SPONSORS






# PLATINUM SPONSORS



# త్రిపురాసుర సంహారం

శివుడు త్రిపురాసున సంహారం చేయునప్పుడు సమస్త ఈచర విశ్వమంత శివుదికి అండగా నిలిచాయి.
జలరాశి మేఖల వలయంబు రథ య్యె . రవియు చంద్రులు చక్రంబు టైరి. శారదా జీవితేశ్వరుడు సారధి అయ్యె. శృతులు నాలుగు వారువము లై య్యె రత్న సాను ధరాధరము ధనుర్లత అయ్యె నాగప్రదా నుందు వారి అయ్యో ప్రణవ మంత్రి కాక్షరంబు ప్రటో దంబై తారకావీది పతాక అయ్యె గంధవాహంబు తీరు కరులుగా విలయ కాలాణల జ్వాల ములికియుగాక లచ్చి చనుదోయి కుంకుమ పచ్చ నేరుగ పాలమున్నిటి అట్లుందు బాణమయ్యె

ఈ విదంగా సమస్త భూమండలు ఆయనకు రధమైంది. సుర్య చంద్రులు ఆ రథానికి చక్రములు కాగా శ్రీరదా జీవిలేకూ -రుడు) అనగ సాక్షాత్తు బ్రహ్మ దేవుతు సారధి అయ్యదు.. నాలుగు వేరాలు నాలుగు గుణాలు కాగా, (ర్రల్ని సాను ధరా ధరము అనగ మేరు పర్వత్వం ధనుస్సు కాంగా, సాక్షాత్తు ఆదిశేషుడు ధనుస్స యొక్క నారి అయళదు. (ప్రణవ మంత్రి కాంక్ష రంబు) అనగఓంకారం (ప్రతోదంబై). అనగ చర్నాకోల కాగా సమస్త ఆకాశమంత, ద్వజపటాం) జంద కాంగ, విలయకాలంలో వచ్చే జ్వాల ఆభాగానికి మళికి కాంగ (పాలమున్నీటి 6ఇందు) అనగ సాక్షాద్యు విష్ణ మూర్తి బాణం కాంగ శివులు తారకాసురున్ని సంహరించారు.

## అనులోమ విలోమ పద్దతి శ్లోకం

అనగ, క్రింరనుంచి చదివిన పైనుండి చదివిన ఒక 6ర్షం అక్షరాలు వచ్చి టటువంటిది,
"తం భూసుతా యుక్తి ముదారహాసం వందేయతో లవ్య భవం-దయాశ్రీ.!
శ్రీయాదవం భావ్యలతోయదేవం సంహరవ ముక్తి యుతా సుభూతమే!!





విష్ణుర్లింగమ్
సంస్కృతోపన్యాసకులు
భాగ్యనగరమ్

# PLATINUM SPONSORS




REMIT2ANY






RAJESH GUDAVALLI President | MADHU REDDI Vice President | PRAKASH KONDURU General Secretary | RAM THAMMINENI Treasurer | HARINI DESARAJU Cultural Secretary | SIVA VEDURUPARTI Literary Secretary | SREERAM PATIBANDLA Webmaster

ఉగాది పండుగ దాని ప్రత్యేకత

సృష్టి ఆరంభము అయినా రోజే ఉగాది. నక్షత్ర గమనానికి ఆది ఉగాది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ జగత్తును సృష్టించారని పురాణం కధనం. విష్ణుమూర్తి మత్స్యావతారమును ధరించి వేదాలను అపహరించిన సోమకుడు అనే రాక్షసుని సంహరించి తిరిగి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన రోజే ఉగాది. కాలగమనం ,గ్రహ,నక్షత్ర, రుతు,మాసములను బ్రహ్మ దేవుడు ఇలా ఉగాది రోజున ప్రవర్తింప చేసాడు అని పెద్దల భావన.

యుగం అంటే ద్వయం లేక జంట అని అర్ధం. ఉత్తరాయణ దక్షిణాయన సంయుతమే యుగాది , అదే ఉగాదిగా పిలవ బడుచున్నది.
మావి చిగురు పూతలతో , కోయిలమ్మ కూతలతో, వేపచిగురు సువాసనలతో, ప్రకృతి రమణీయంగా, కనీయంగా పులకించు రోజులు ఉగాది తోనే ఆరంభము అవుతాయి.
శశిరమునకు వీడ్కోలు చెప్పి, వసంత ఋతువుకి స్వాగతం పలికే రోజే ఈ ఉగాది.

మన తెలుగువారి సాంప్రదాయ పద్ధతులు ఒక్కో పండుగకు ఒక్కో రీతిగా ఉంటాయి. ఈ రోజు ఏ మంచి కార్యము చేసినా అది సంవత్సరమంతా బాగుగా ఉంటుందని మన నమ్మకం. ప్రాతఃకాలమున అభ్యంగన స్నానమాచరించి సూర్యభగవానునికి అర్ఘ్యములనిచ్చి, పూజలతో రోజు ప్రారంభిస్తారు తదుపరి ఆలయ దర్శనం తప్పనిసరిగా చేసుకుంటారూ. ప్రళయం పూర్తి అయిన తదుపరి బ్రహ్మ సృష్టి ఆరంభం "ఉగాది" నుండే అందుకే దీనిని బ్రహ్మ కల్పం అంటారు. ఈ రోజు మన ఆరోగ్యానికి మేలు చేసే షట్రుచులు కలిసిన వేప పువ్వు పచ్చడిని దేవునికి నివేదించి సేవిస్తారు.

ఈ రోజు తెలుగు సాంప్రదాయములలో అతి ముఖ్యమైనది. పంచాంగ శ్రవణం పంచాంగములు అనగా తిథి, వార, నక్షత్ర, యూగ కరణములు.
ఈ ఉగాది రోజున నూతన సంవత్సర పంచాంగ ఫలితములను పండితుల ద్వారా తెలుపబదుతాయి.
సోదర సోదరీలు బంధుగణములందరు ఒక చోట కలిసి విందు భోజనాలూ, ఆనంద సంభాషణల అనురాగ కలయికలకు పండుగ దోహదం చేస్తుంది.



ఇట్లు,
దేశరాజు భారతీ దేవి

# DIAMOND SPONSORS






# DIAMOND SPONSORS






# పదవినోదం - 1 (Answers)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 ఆ | మ | 2 ని | | 3 అ | | 4 ఇ | ల | 5 లో |
| ది | | 6 జం | ఘా | ల | శా | స్త్రి | | ప |
| 7 క | థ | | | లు | | | 8 క | ల |
| వి | | 9 పొ | 10 ద | | | 11 వ్య | థ | |
| | 12 ద | | 13 మ | తి | | | 14 క | రి |
| | స్తూ | | యం | | 15 ఆ | వ | ళి | |
| 16 సి | రి | | 17 తి | 18 రు | గు | | | 19 వే |
| గ | | 20 వ | | ధి | | 21 ఉ | | టూ |
| | 22 జ | ల | ధ | రం | | 23 మా | ధు | రి |



By మాధురి ఇంగువ



# శ్రీ విశ్వావసునామ సంవత్సర రాశి ఫలితాలు



Dr .Vasudeva sarma
HTCC temple Bothell priest

## మేష రాశి



(అశ్విని: 1,2,3,4 పాదములు భరణి: 1,2,3,4 పాదములు  కృత్తిక: 1 వ పాదములు)
ఆదాయం - 02   వ్యయం - 14
రాజపూజ్యం - 05   అవమానము - 07

నెలవారి ఫలితములు

ఏప్రిల్: సంపద, ఆస్తి, సౌకార్యములు మరియు విలాసవంతమైన సౌభాగ్యాలు, ఋణాలబారిన పడకుండా అధిక ఖర్చులు తగ్గించుకోవడం. ఆశావహంగా ఉండటం, తన వాక్కుతో ఇత్తరులని మెప్పించి కార్యజయం పొందుతారు. సంపద, ఆస్తి, సౌకార్యములు మరియు విలాసవంతమైన సౌభాగ్యాలు పొందుతారు మరియు వాటి పరముగా వచ్చిన లాభాలను అనుభవిస్తారు.

మే: ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. ఆర్థికనష్టం, పెట్టుబడులు కలసిరావు లేదు షేర్ మార్కెట్లో పెట్టుబడి అనుకూలం కాదు. ఇతరాలతో ఘర్షణ వాతావరణాన్ని నిరోధించాలి. ఋణాలబారిన పడకుండా అధిక కార్చులని తగ్గించుకోవడం, ఆశావహంగా ఉండటం, తన వాక్కుతో ఇత్తరులని మెప్పించి కార్యజయం పొందుతారు.

జూన్: వ్యక్తిగత గౌరవం, స్థాయి పెరగడం, ఇతరుల పై సరైన అవగాహన ధృక్పథం కలిగి వారి అభిమానం పొందడం, ఉన్నత విద్యా విషయాలలో ముందంజ వేస్తారు.

జూలై: తలపెట్టిన పనులు సకాలంలో పూర్తి అగుట, ధైర్యంతో వ్యవహారజయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్ని వృత్తులవారికి జీవనవృద్ధి, వ్యక్తిగత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం కలుగుతుంది.

ఆగష్టు: అలంకారయోగము, స్త్రీ సౌభాగ్యము, విలువైన వస్తువులు సంగ్రహించుట, బంధుమిత్ర సమా గము, ధనము అధికముగా ఖర్చు చేయుట, వృత్తి వ్యాపారాలలో స్తబ్ధత, అంతంత మాత్రముగా ఉండడం మరియు వృథాగా ఖర్చు చేస్తారు.

సెప్టెంబర్: అన్నీ విషయాలలో మంచి కలుగుతుంది. పోటీ పరీక్షలలో రాణిస్తారు. వ్యాపారాలలో ప్రత్యర్థులు ఎటువంటి నష్టం కలిగించలేరు మాసాంతములోను అన్నీ ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. అర్థిక పరిస్థితిలో పెరుగుదల ఉంటుంది.

అక్టోబర్: సంతోషం గా ఉంటారు మరియు సమాజం లో గౌరవం పొందుతారు. న్యాయపరమైన సమస్యలు మరియు వాజ్యాలకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలం గా నిర్ణయించబడతాయి.

నవంబర్: జూదము పందెం కట్టడం మానుకోవాలి, అష్టమ కుజ సంచారదోషాన్ని అధికమించుటకు శ్రీ సుబ్రహ్మణ్య ఆరాధన చేయాలి, కందుల దానము చేయటవలన సమస్యలన్నిటిని అధిగమించి పనుల్లో కృతకృతులు అవుతారు.

డిసెంబర్: వృత్తి వ్యాపారాలలో ప్రతికూల పరిస్థితులు ఉన్నానూ అనుకూలముగా మార్చుకోగలుగు తారు. ఇత్తరులకు అండగా ఆకర్షణగా నిలుస్తారు. సమాజం, కుటుంబం, అధికారం వంటి విషయాలకు ప్రధాన్యత ఇస్తారు.

జనవరి: కుటుంబ సభ్యుల శ్రేయస్సును కాపాడతారు. ఓర్పు సహనంతో ఉండి సమయానికి తాగిన చురుకైన ప్రతివహించి కృతకృత్యులు అవుతారు. అదృష్టం కలిసి వస్తుంది. అధికారం మీ హస్తగతం అవుతుంది.

ఫిబ్రవరి: మంచి యోచన, ముందుచూపు, యుక్తితో వ్యవహారించడం, రాజకీయ వ్యవహారాలలో మెరుగైన పాత్ర పోషిస్తారు. అధికారం వస్తుంది. వ్యాపారస్తులకు అధిక లాభాలు కలుగుతాయి.

మార్చి: సమస్త ఐశ్వర్యాలు కలుగుతాయి. జీవన విధానం సజావుగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలకు మీ వంతు సహాయం చేస్తారు. భూ, గృహ, స్థిరాస్థి విషయాలలో లాభపడతారు. సోదరుల అండదండలు ఉంటాయి.

## వృషభ రాశి



కృత్తిక: 1 వ పాదము రోహిణి: 1,2,3,4 పాదములు మృగశిర: 1,2 పాదములు
ఆదాయం - 11   వ్యయం - 05
రాజపూజ్యం - 01   అవమానము - 03

ఏప్రిల్: అనుకూలమైన కాలము, ఆర్థికముగా బలపడతారు. కుటుంబ సభ్యుల సహకారం బలమైన ఆర్థిక పరిస్థితికి దోహద చేస్తుంది. సామరస్య పూర్వక కుటుంబ సంబంధాలువారితో సమయం గడపడం, సమాజంలో గౌరవ మర్యాదలు పెరగడం జరుగుతాయి.

మే: వాక్ సౌశీల్యత పెరుగుతుండది. ఇతరులని విశేషం గా ఆకట్టుకుంటారు. స్వచ్ఛమైన నిజాయతీని ప్రదర్శించి అవరోధాలను అధిగమించి కృతకృత్యులు అవుతారు. కుటుంబం వృద్ధి అవుతుంది

జూన్: ఇతరులతో స్నేహపూర్వకమైన ధోరణి అవసరం, తలనొప్పి మరియు కంటి సమస్యలతో సతమతమవుతారు. వైద్యుడిని సంప్రదిస్తారు, మిస్రమ ఫలితాలు ఉంటాయి.

జూలై: ఖచ్చితమైన ప్రాణాళిక ఇతరులను కలుపుకోవడం, ఆదాయ మార్గాలు పెరగడం, ఆశయసిద్ధి కోసం నిరంతర కృషి మరియు సత్ఫలితం పొందడం, సోదర సోదరి వర్గాలకు ఉన్నత కలగడం వారి నుంచి శుభవార్తలు వింటారు.

ఆగష్టు: తలపెట్టిన పనులు సకలంలో పూర్తి అవుతాయి, ధైర్యం తో వ్యవహార జయం సాధిస్తారు.  ఉద్యోగాల విషయాలలో ముందంజ, అన్ని వృత్తుల వారికి జీవన వృద్ధి, వ్యక్తిగతా లాభం, జీవన స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం కలుగుతుంది.

సెప్టెంబర్: కళాత్మక భావాలను వ్యక్తీకరించడం, తోబుట్టువులతో సామరస్యపూర్వకమైన సంబంధాలు మరియు రచనా వ్యాసాంగాలలో మనోహరమైన పదవిన్యాస స్థాయి నైపుణ్యాలను ప్రదర్శిస్తారు.

అక్టోబర్: స్పెక్యులేషన్  మరియు పెట్టుబడులలో లాభాలను పొందుతారు. ఈ రాశి వారికి మానసిక ఒత్తిడి, మనోవేదన, ఆందోళన తొలగి ఆనందమైన జీవితం ఆస్వాదిస్తారు. ఇది అదృష్టవంతం గా ఉండెకాలం



## వృషభ రాశి

నవంబర్: దూర ప్రయాణాలు ఫలిస్తాయి సౌకార్యవంతమైన గృహ యోగం కలుగుతుంది ఉద్యోగాలలో పై అధికారుల మన్నన, వారితో మంచి సంబంధాలు పొందుతారు. శారీరిక ధృఢత్వం కోసం ఆరోగ్యకరమైన నియమాలు అనుసరిస్తారు.

డిసెంబర్: ఆనందమైన వైవాహిక జీవితాన్ని అనుభవిస్తారు. ఒకరిపై మరోకరు పరస్పర గౌరవం కలిగియుండడం ఒకరి అభిప్రాయాలను మరోకరు గౌరవించడం వల్ల జీవితం సాఫల్యం అవుతుంది

జనవరి: వృత్తి వ్యాపారాలలో అధిక ఆదయాన్ని సంపాధిస్తారు అత్యంత సుఖమైన జీవితాన్ని ఆస్వాదిస్తారు. చేతికి వచ్చిన పంట అమ్మి ధనం నిలువ చేస్తారు. దూర ప్రయాణాలు చేస్తారు.

ఫిబ్రవరి: వృత్తి పరముగ ముందంజ వేస్తారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి పనులు సకలంలో పూర్తి చేసుకోగలుగుతారు. నేత్ర సంబంధమైన వైద్య చికిత్సలు అవసరం అవుతాయి.

మార్చి: అధికార విస్తరణ అవుతుంది, ఉద్యోగమ్ లో ప్రమోషన్ మరియు ఇన్క్రిమెంట్ వృత్తి పరం గా ముందంజ వేస్తారు. వ్యాపారస్తులకు, కాళాకారులకు అధికాదయము తల్లి ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం.



## మిథున రాశి

(మృగశిర: 3,4పాదములు ఆరుద్ర: 1,2,3,4 పాదములు పునర్వసు: 1,2,3 పాదములు)

ఆదాయం - 14 వ్యయం - 02

రాజపూజ్యం - 01 అవమానము - 03

ఏప్రిల్: ఆరోగ్యము గా, ధనవంతులుగా మరియు తెలివైన వారుగా రూపుదిద్దుకుంటారు. జన్మరాశిలో గురుసంచారం జ్ఞానం, సంపద మరియు శ్రేయస్సును పెంపొదిస్తుంది ఆర్థిక పరిస్థితి గణనీయంగా పెరుగుతాయి.

మే: ధనలాభం అధికం, ఈశాన్యదేశ సందర్శనలు మరియూ కుటుంబానికి దూరం గా ఉంటారు వృత్తి వ్యాపారాల్లో కొన్ని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రతిఫలంగా ఎమి ఆశించకుండా ఇతరులకు సహాయం చెస్తారు. ధార్మిక కార్యక్రమములో ధనం ఖర్చుచేస్తారు.

జూన్: స్నేహితులు, బంధువులు, తోబుట్టువులతో కలిసి పుణ్యక్షేత్రములను సందర్శించడానికి ఎక్కువ ప్రధాన్యత ఇస్తారు. దూర ప్రయాణాలు చేస్తారు మీ మనస్సు ఆహ్లదకరమైన ప్రదేశంలో ఎక్కువుగా ఉండె అవకాశం ఉంది

జూలై: మీరు పనిచేసే చోట కొన్ని ఒడిదుడుకులు ఎదురుకుంటారు, నచ్చని ప్రదేశానికి మీరు బాదిలి చేయబడతారు అధిక ధనం ఖర్చు చేస్తారు ఇతరులని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తారు.

ఆగష్టు: దూర ప్రయాణాలు చేస్తారు. పుణ్యక్షేత్రాలతో సహా అనేక ప్రాంతాలకు ప్రయాణిస్తారు. గంగా వంటి పవిత్ర నదులలో కూడా స్నానం చేస్తారు ఆర్థికంగా హెచ్చుతగ్గులకు గురవుతారు.

సెప్టెంబర్: కొన్ని ఆరోగ్య సమస్యలు మీ తండ్రిని ఇబ్బంది పెట్టవచ్చు. కాబట్టి మీరు వారి ఆరోగ్యాన్ని జాగ్రత గా చూసుకోవాలి మరియు అవసరం అయితే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలి.

అక్టోబర్: సహూద్యోగులు మీకు మద్దతు ఇస్తారు. ఈ సమయం లో మీరు చేసే పని విషయం లో అధిక శ్రద్ద తో ముందుకు వెళతారు. కొన్ని శారీరక సమస్యలు మీ తోబుట్టువులను ఇబ్బంది పెట్టవచ్చు

నవంబర్: ఈ సంచారం ప్రభావంతో మీరు ఆస్తిని కొనుగోలు చెయ్యడంలో కృతకృత్యులు అవుతారు. వ్యాపారాలకు సంబంధంచిన కఠిన నిర్ణయాలు తీసుకుని ఆర్థికంగా లాభపడతారు.

డిసెంబర్: విద్యార్థులకు పోటీ పరీక్షలలో రాణిస్తారు అన్ని ప్రయత్నాలలో విజయం సాధిస్తారు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది ఆదాయ మార్గాలు పెరుగుతాయి. సంతోషంగా ఉంటూ సమాజంలో గౌరవాన్ని పొందుతారు

జనవరి: వృత్తి పరముగా ప్రమోషన్ లేదా వ్యాపారము లో లాభాలు వచ్చే అవకాశం ఉంది. ప్రయోజనం చేకూర్చే కొత్త ఆదాయ వనరులు ఆస్వాదిస్తుంటారు. ప్రాపంచిక సుఖాలు కలిగి ఉంటారు.

ఫిబ్రవరి: అన్నీ సమస్యలు అధిగమించే ధృఢత్వం కలుగుతుంది. శారీరికంగా మరియు మానసికంగా దృఢంగా చేస్తుంది. కళ్యాణాది శుభయోగములు సంప్రాప్తిస్థాయి. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. జీవితం సుఖమయమవుతుంది.

మార్చి: ముఖవర్చస్సు శరీర సౌష్టవం తెలివితేటలు ఇతరులను ప్రభావితం చేసే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. ధనం నిల్వచేస్తారు. ఇతరులకు ప్రయోజనకారిగా ఉంటారు.



## కర్కాటక రాశి

(పునర్వసు: 4 వ పాదము పుష్యమి: 1,2,3,4 పాదములు ఆశ్లేష: 1,2,3,4 పాదములు)

ఆదాయం - 08 వ్యయం - 02

రాజపూజ్యం - 07 అవమానము - 03

ఏప్రిల్: కుటుంబపమైన ఖర్చులు పెరుగుతాయి. విదేశీ ప్రయాణం, కుటుంబానికి దూరంగా ఉండటం వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనను అధిగమించగల్గుతారు. దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడవచ్చు

మే: చిన్న చిన్న గాయాలు ముఖము పై నల్లమచ్చలు ఊష్ణ సంబంధ జ్వరాలు మొదలైన స్వల్పకాలిక ఋగ్మతులు ఉంటాయి.అధికారం విస్తరిస్తుంది.

జూన్: వృత్తి వ్యాపారాలలో కొత్త సవాళ్ళను ఎదుర్కొంటారు. ప్రభుత్వా ప్రోత్సాహకులు పారీతోషికాలు లభిస్తాయి. ప్రేమ వ్యవహారాలలో ఆశించిన ఫలితాలు. న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది.



## కర్కాటక రాశి

జూలై: కొత్త పథకాలను రూపకల్పన చేసుకోవలసి ఉంటుంది. స్థానచలన సూచనాలు కలవు. శుభకార్యాల నిమిత్తం ధనం ఖర్చు చేస్తారు. విషజ్వరాల బారిన పడే అవకాశం ఉంది.

ఆగస్టు: ఈ మాసం ప్రథమార్ధం లో ఆరోగ్య సమస్యలు కలుగుతాయి. తండ్రితోను బంధుమిత్రులతోను అభిప్రాయ భేదాలు ఉంటాయి. నిలకడ ఉండదు. ఆర్ధిక విషయాలు సామాన్యముగా ఉంటాయి. ద్వితీయార్థం లో శుభయోగాలు.

సెప్టెంబర్: కొన్నీ ఆరోగ్య సమస్యలు మీ తండ్రిని ఇబ్బంది పెట్టవచ్చు. కాబట్టి మీరు వారి ఆరోగ్యాన్ని జాగ్రత గా చూసుకోవాలి మరియు అవసరం అయితే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలి.

అక్టోబర్: తలపెట్టిన పనులు  సకాలంలో పూర్తి అగుట, ధైర్యంతో వ్యవహార జయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్నివృత్తులవారికి జీవనవృద్ధి వ్యక్తి గత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం.

నవంబర్: మానసిక సంతృప్తి తో పాటు సమాజం లో గౌరవాన్ని పొందుతారు. ప్రణాళిక సిద్ధం చేసుకుని రంగంలోకి దిగుతారు. విజయం సాధిస్తారు మరియు విదేశీ ప్రయాణం చేయగలుగుతారు. ఆరోగ్యం పై దృష్టి పెడతారు.

డిసెంబర్: శారీరక దృఢత్వం కోసం యోగాభ్యాసం వ్యాయామం వంటి క్రమశిక్షణను పెంపొందించే ఆరోగ్యకరమైన నియమాలను అనుసరించడం. స్పెక్యులేషన్ మరియు పెట్టుబడులు లాభాలను అందిస్తాయి. అదృష్టం కలిసి వచ్చే కాలం.

జనవరి: దీర్ఘకాలిక లక్ష్యాలను తొందరగా పూర్తిచేస్తారు. సభలలో అద్భుతంగ ప్రసంగించి అందరిని ఆకట్టుకుంటారు. వృత్తి వైవిధ్యాన్ని ప్రదర్శిస్తారు. జనవరి మొదటివారం లో సన్మానాలు పొందుతారు.

ఫిబ్రవరి: శుభకార్యాలలో పాలుపంచుకుంటారు. విద్యార్థులకు అధ్యయన విషయాల్లో రాణిస్తారు. కొత్త విషయాలను నేర్చుకునేందుకు సుముఖత చూపిస్తారు. ఉదర సంబంధ అనారోగ్యం సూచిస్తోంది

మార్చి: పరస్పర భావోద్వేగములకు ప్రతిస్పందన వస్తుంది. ఒకే మనస్తత్వముల గల మనుషుల సమాగమము వలన సమాజం లో ప్రయోజనం కలుగుతుంది. నిత్య నూతనం గా యవ్వనంగా ఇతరులకు కనిపిస్తారు.



## సింహ రాశి

(మఖ: 1,2,3,4 పాదములు  పుబ్బ: 1,2,3,4 పాదములు  ఉత్తర: 1 వ పాదము)

ఆదాయం - 11 వ్యయం - 11

రాజపూజ్యం - 03 అవమానము - 06

ఏప్రిల్: కుటుంబం లో శాంతి, సామరస్యం ఉంటుంది. సంతోషకరమైన వైవాహిక జీవితంలో తృప్తి ప్రోత్సాహకాలు పెరుగుతాయి. ఉద్యోగం లో ప్రమోషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. వ్యాపారస్తులకు అనూహ్య లాభాలు కలుగుతాయి. అదృష్ట కాలంగా ఉంటుంది.

మే:కృషికి తగిన ఫలితాన్ని పొందుతారు. జీవితాన్ని ఆస్వాదిస్తారు మరియు ఆనందిస్తారు. ప్రొమోషన్ లేదా ఆదాయంలో కొంత రకమైన పెరుగుదల చాలా సులభంగా వస్తుంది. ఆర్థిక స్థితిలో పెరుగుదల కనపడుతుంది.

జూన్: ఆకస్మిక ధనలాభాలు మంచి ఫలితాలను ఇస్తుంది. వృత్తి పరమైన రంగం లో పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అధికారుల నుంచి సహకారం పొందుతారు.

జూలై: చురుకైన స్వభావం ఆత్మవిశ్వాసాన్ని కలిగిఉంటారు. అహం కారణంగా ఇతరులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. మీ వ్యక్తిగత జీవితంలో సమస్యలు కలిగిస్తుంది, కుజగ్రహ దోష నివారణకు కందులు దానం చెయ్యండి.

ఆగస్టు: కొత్త పథకాలు రచిస్తారు, మరింత చురుకుగా ఉత్సాహంగా ఉంటారు, మీ అహం, భౌతిక సంపదను వృద్ధి చేస్తారు. దస్తావేజులు మొదలైన రహస్య పాత్రలని అందుబాటులో ఉంచుకోవాల్సి వస్తుంది.

సెప్టెంబర్: స్వస్థత గా ఉంటారు. ఆస్తుల క్రయవిక్రయ మార్పులు అవకాశం ఉంది. ఈ లావాదేవీలతో లాభపడతారు. చెక్కటి ప్రణాళికతో అన్ని ప్రాజెక్టులని పూర్తిచేస్తారు. ధన కుటుంబ విషయాలలో లాభపడతారు.

అక్టోబర్: చేసే పనిమీద పూర్తి అవగాహన, ఖచ్చితమైన ప్రణాళిక వీరికి ఉంటుంది. ఆశయ సిద్ది కోసం నిర్విరామం గా కృషిచేసి సాధిస్తారు. సోదరబలం వీరికి ఉంటుంది. ఇతరులకు తమవంతు సహకారం అందిస్తారు.

నవంబర్: తలపెట్టిన పనులు సకాలం లో పూర్తి అగుట, ధైర్యంతో వ్యవహార జయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్ని వృత్తులవారికి జీవన వృద్ధి, వ్యక్తిగత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యము ఉంటుంది.

డిసెంబర్: విద్యావ్యాసాంగాలలో, వక్తృత్వపు పోటీలలో పాల్గొని బహుమతులు గెల్చుకుంటారు. అందరి ప్రశంసలను పొందుతారు. ప్రజాప్రయోజనం కోసం ధాతృత్వంతో ఆకట్టుకుంటారు. అధికార పదవి వరిస్తుంది.

జనవరి: శత్రువర్గాన్ని నిర్వీర్యం చేస్తారు. సంపదలు కీర్తి కలుగుతాయి. స్నేహితులకి ప్రయోజనకారికంగా ఉంటారు. కోర్టు కేసులు ఋణముల బారినుండి విముక్తులు అవుతారు. శరీరం లో స్వస్థత చైతన్యం కనబడుతుంది.

ఫిబ్రవరి: కుటుంబ సభ్యులతో అనగా ముఖ్యంగా తల్లి సోదరవర్గం వారితో మంచి సంబంధాలు కలిగి ఉంటారు.  కష్టాలలో ఉన్న ఇతరులకు సహాయకారిగా వ్యక్తిత్వాన్ని పెంచుకుంటారు. పోటీ పరీక్షలలో ఉద్యోగ విజయం పొందుతారు.

మార్చి: మానసిక క్షోభ, శారీరిక రుగ్మత, అస్వస్థత కల్గుతుంది. పనిచేసే చోట ఒత్తిడిని కలిగిఉంటారు. మీ పై అధికారి లేదా సహోద్యోగులతో దురుసుగా వ్యవహరించడం తగదు. దీని వలన చిక్కులు కలుగుతాయి.

## కన్యా రాశి



(ఉత్తర: 2,3,4 పాదములు హస్త: 1,2,3,4 పాదములు చిత్త: 1,2 పాదములు)
ఆదాయం - 14 వ్యయం - 02
రాజపూజ్యం - 06 అవమానము - 06

ఏప్రిల్: గురుబలం ఉంది. కలలను సాకారం చేసుకోడానికి ప్రణాళిక రచిస్తారు లక్ష్యం సాధించే వరకు దృఢ నిశ్చయంతో కృషిచేస్తారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయంశక్తి తో విజయం సాధిస్తారు.

మే: భూ గృహ స్థిరాస్తులను ఏర్పాటు చేసుకోగల్గుతారు. పంటల అధిక దిగుబడుల వలన ఆదాయం పెరుగుతుంది. కుటుంబ వాతావరణం ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు ప్రోత్సాహకాల మూలంగా ఆర్థిక ఉన్నతి కలుగుతుంది.

జూన్: స్థానచలన సూచనలు కలవు, అధికారుల అండదండలు ఉంటాయి. కుటుంబము సుఖ సంతోషాలతో ఉంటుంది. సంతానం ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడతారు. వారిని మరిన్ని విజయాలు వరిస్తాయి .

జులై: అధికారుల అండదండలు కలుగుతాయి. మీకు వృత్తి వ్యాపారాలలో గుర్తింపు, కళాకారులకు ఉన్నతస్థాయి పురస్కారాలు వస్తాయి. వృత్తిపరమైన రంగంలో స్థానికుల పేరు మరియు గుర్తింపు పెరుగుతుంది.

ఆగష్టు: ప్రయాణాలు కలివస్తాయి. కుటుంబ సభ్యులతో సామరస్య సంబంధాలను అనుభవిస్తారు. పుష్కలమైన ఆరోగ్యంతో ఆనందభరితమైన విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు.

సెప్టెంబర్: అధికార యోగం అధికార విస్తారణ కలుగుతుంది. ఖచ్చితత్వాన్ని పాటించి లక్ష్యాలను సకాలంలో సాధిస్తారు. మీ దురుసుతనానికి ఇతరులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ప్రమాదాల బారిన పడకుండా క్రమశిక్షణతో వాహనాలు నడపాలి.

అక్టోబర్: దురుసుతనం వలన ఇబ్బందులు తెచ్చుకుంటారు. మతపరమైన కార్యక్రమాలలో ఆసక్తి చూపిస్తారు. ఆధ్యాత్మికంగా ఉన్నతి కలుగుతుంది. విందు భోజనాలలో పాల్గొంటారు.

నవంబర్: జ్ఞాన సముపార్ధనకోసం పరితపిస్తారు. ఇతరులను జ్ఞానవంతులను చెయ్యడం లక్ష్యంగా పనిచేస్తారు, వారికి నిరంతరం సహకారమందిస్తూ వారిపై ప్రభావం చూపుతారు, లక్ష్యాలను సాధిస్తారు, ఆర్థిక వృద్ధి కలుగుతుంది.

డిసెంబర్: తలపెట్టిన పనులు సకాలం లో పూర్తి అగుట, ధైర్యం తో వ్యయాహార జయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్ని వృత్తుల వారికి జీవనవృద్ధి, వ్యక్తిగత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం ఉంటుంది.

జనవరి: నిత్యనూతనంగా ఆలోచించి పరిశోధనలతో విజయం సాధిస్తారు, పనిచేసే చోట క్రిందివారిని ఆకట్టుకుని వారిని ప్రతిపథం లక్ష్యసాధన వైపు మరలగల్గుతారు. ఆదర్శవంతమైన జీవనం కలుగుతుంది.

ఫిబ్రవరి: విద్యార్థులకి కెరీర్ వృత్తిపరంగా అవకాశాలు మెరుగు అవుతాయి . సుసంపన్నమైన జీవితాన్ని ఆస్వాదించడానికి రంగం సిద్ధం అవుతుంది . మంచి విద్యను మరియు సంపదను పొందుతారు.

మార్చ్: అందమైన అలంకరణ వసతులు గల గృహాన్ని కొనుగోలు చేస్తారు . స్వచ్ఛమైన భాష తో నిష్కల్మషమైన మనస్సుతో స్వచ్ఛమైన భాష తో అందర్నీ ఆకట్టుకుంటారు. శ్రమకి తగిన ఫలితమొస్తుంది.

---

## తులా రాశి



(చిత్త: 3,4 పాదములు స్వాతి: 1,2,3,4 పాదములు విశాఖ : 1,2,3 పాదములు)
ఆదాయం - 11 వ్యయం - 05
రాజపూజ్యం - 02 అవమానము - 02

ఏప్రిల్: యోగ ధ్యానం వంటి ఆరోగ్యమైన సూత్రాలు పాటిస్తారు. వికసిత వదనం నిత్య యవ్వనంతో కనిపిస్తారు. ఎంత కఠినమైన పని అయినా ఎంతో సులువుగా చెయ్యగలరు. ఆయుర్వృద్ధి కలుగుతుంది.

మే: అధికారం మీ పరం అవుతుంది. ఇతరులను శాసించాలనుకోవడం అజ్ఞానహేతువు. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. ఆర్థిక వికాసం కలుగుతుంది.

జూన్: ఊపిరితిత్తులు, చాతి సమస్యలు అధిక రక్తపోటు వలన ఇబ్బందులు. భూ స్థిరాస్తులు మార్పు చెయ్యడం వలన లాభపడతారు.

జులై: మద్యం వ్యాపారులకు, వడ్డీ వ్యాపారుల కాళ్లకు కళ్లెం పడుతుంది. ప్రభుత్వము నుండి అవవుదాలు కలుగుతాయి. దీర్ఘ కాలిక ప్రణాళికలు రూపొందిస్తారు. ముందుచూపుతో ప్రమాదాన్ని నివారిస్తారు.

ఆగష్టు: శ్రమకు తగిన ఫలితం వస్తుంది. జీవితాన్ని ఆనందిస్తారు. ఉద్యోగులకు ఆదాయం, ప్రమోషన్ లేదా ఆదాయంలో కొంతరకమైన పెరుగుదల చాలా సులభంగా వస్తుంది. ఈ కాలంలో ఆర్థికస్థితిలో పెరుగుదలవస్తుంది.

సెప్టెంబర్: ప్రయాణాలు ఫలవంతంగా మరియు ఆనందదాయకంగా ఉంటాయి. కుటుంబ సభ్యులు విజయాలను సాధిస్తారు. ఆరోగ్యకరమైన జీవనాన్ని ఆస్వాదిస్తారు. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు.

అక్టోబర్: ఈ నెలలో వైద్య వృత్తివారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అహంకారం అహంభావం తగ్గించుకొని లక్ష్యసాధన వైపు దూసుకుపోగల్గుతారు. అనైతిక పనులకు అడ్డుకట్టవేస్తారు.

నవంబర్: కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన ఉంటుంది. ఆశావాహంగా ఉంటారు. స్నేహితులు, మిత్రులతో కలసి కార్యసాధన చేస్తారు. ఆనందమైన సమయాన్ని చూస్తారు. విద్యార్థులకు విజయం లభిస్తుంది.

డిసెంబర్: తలపెట్టిన పనులు సకాలం లో పూర్తి అగుట, ధైర్యం తప్ వ్యవహార జయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్ని వృత్తులవారికి జీవన వృద్ధి వ్యక్తిగత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం ఉంటుంది.

జనవరి: ఆరోగ్యం పుష్కలం గా ఉంటుంది. మృష్టాన్న భోజనం చేస్తారు. బంధుమిత్రుల సమాగమం. విద్యార్థులకు మంచి అవకాశాలు వస్తాయి.

ఫిబ్రవరి: విద్యావిషయాల్లో శ్రద్ధ వహిస్తారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇంట శుభకార్య నిర్వహణ అవుతుంది, వృత్తి వ్యాపారాల్లో ఆర్థిక వికాసం కలుగుతుంది.

మార్చ్: అన్ని గ్రహాలూ అనుకూలంగా ఉన్నాయి. పుష్కలమైన ఆరోగ్యంతో నిత్యనూతనంగా కనిపిస్తారు. సామాజిక కార్యక్రమాలలో నాయకత్వం వహించి అందరి మన్ననలు పొందుతారు

## వృశ్చిక రాశి



(విశాఖ : 4 పాదము అనురాధ: 1,2,3,4 పాదములు జ్యేష్ఠ: 1,2,3,4 పాదములు)
ఆదాయం - 02 వ్యయం - 14
రాజపూజ్యం - 02 అవమానము - 02

ఏప్రిల్: ఏప్రిల్: శుభకార్యపరంపరలు, గృహమున కళ్యాణాది శుభకార్య నిర్వహణ జరుగుతుంది. బంధుమిత్రుల హర్ష కరతాళధ్వనులు ఉత్సవ వాతావరణం ఏర్పడుతుంది.
మే: ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. కొంతమేరకు అస్థిమితం అసౌకర్యంగా ఉండడం మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది.
జూన్: ఉద్యోగ వృత్తి విషయాల్లో ముందంజ, సమాజ గౌరవం కల్గుతుంది. అధికారం వరిస్తుంది. మీ సలహాకు ప్రజలు వేచి చూస్తారు. మీరు సంప్రదాయ పరీక్షకులుగా కీర్తింపబడతారు.
జులై: గౌరవ సన్మానాలు పొందుతారు. కీర్తి ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. సంప్రదాయవాదులుగా మీకు గుర్తింపు వస్తుంది. ఆలయ ట్రస్ట్ బోర్డులలో మీకు సభ్యత్వము అవకాశం ఉంది. నామినేటెడ్ పదవి మిమ్మల్ని వరిస్తుంది.
ఆగష్టు: ఉపాసనా బలం పెరుగుతుంది, నమ్మకాలు, ఆధ్యాత్మికత మొదలైన విషయాలలో ఆసక్తి చూపుతారు. జ్ఞానపిపాసా మీకు ఉంటుంది. అందర్నీ ఉత్సాహపరచి ప్రోత్సాహం అందజేస్తారు.
సెప్టెంబర్: చైతన్యవంతంగా, ఏ విధంగానైనా పోటీ ఎదుర్కొనేలా దృఢంగా ఉంటారు. ఇంఫెక్షన్స్, జ్వరం, మలేరియా వంటి రుగ్మతుల వలన బాధపడేలా ఉంటుంది.
అక్టోబర్: మీరు పనిచేసే చోట లేక కార్యాలయాలలో అగ్నిప్రమాదాలు లేదా ప్రమాదాలు సంభవించే విధంగా పరిస్థితులు ఉంటాయి. శారీరికం గా కష్టపడి పనిచేస్తారు, తరచుగా వివాదాలలో మునిగిపోవడం తప్పదు.
నవంబర్: శక్తివంతమైన మరియు చురుకైన వ్యక్తిత్వాన్ని కలిగి స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని పురోగమిస్తారు. ఇతరులని నియంత్రించే ధోరణితో దూకుడుగా వ్యవహరిస్తారు. ముఖం పై నల్లటి మచ్చలు లేదా ఇన్ఫెక్షన్స్ రావడానికి అవకాశం ఉంది.
డిసెంబర్: వాస్తావాలను భిన్న కోణాలనుంచి రాబట్టి సత్యాన్వేషణ చేస్తారు. నేర్చుకోవాలనే తపన తీవ్రంగా ఉంటుంది. ఇతరదేశ ప్రయాణాలు కలసివస్తాయి. ఆరోగ్యం అనుకూలిస్తుంది. శీతల ప్రాంతాలను సందర్శిస్తారు.
జనవరి: తలపెట్టిన పనులు సకాలంలో పూర్తి అవుతాయి, ధైర్యం తో వ్యవహార జయము, ఉద్యోగ విషయాలలో ముందంజ, అన్ని వృత్తులవారికి జీవన వృద్ధి వ్యక్తిగత లాభము, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యం ఉంటుంది.
ఫిబ్రవరి: ఈ మాసంలో సంపద మరియు భౌతిక ఆనందాలు మరియు సౌకర్యాలు పెరుగుతాయి. ప్రయత్నాలకు తగిన విజయాన్ని పొందుతారు. ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.
మార్చ్: ఆరోగ్యవిషయంలో మరింత శ్రద్ధ అవసరం. ఎక్కువగా రక్తం, పొట్టకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మీరు ఆందోళన చెందే అవకాశం కూడా ఉంది.

## ధనూ రాశి



(మూల: 1,2,3,4 పాదములు పూర్వాషాఢ: 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ: 1 వ పాదము)
ఆదాయం - 05 వ్యయం - 05
రాజపూజ్యం - 01 అవమానము - 05

ఏప్రిల్: జీవితంలో ప్రతి కార్యకలాపాలను చురుకుగా నిర్వహించడానికి ఉత్సాహాన్ని కలిగి ఉంటారు. ఉన్నత ఆశయాలని విజయవంతంగా చేరుకుంటారు. సమాజం, కుటుంబం, స్నేహితులు మొదలైన విషయాల్లో ప్రసిద్ధి చెందుతారు.
మే: చుట్టూ ఉన్న సమాజం మరియు కుటుంబ సభ్యులకు శ్రేయస్సు ఆకాంక్షిస్తారు. వ్యాపార విషయాల్లో స్వయం ప్రతిపత్తిని కోరుకుంటారు.
జూన్: ఉన్నత విద్యావకాశాలు వస్తాయి. మీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాంకేతపరమైన సంస్థలు నెలకొల్పి ఆదాయ మార్గాల కోసం అన్వేషిస్తారు. కొంతమేరకు వనరుల వృద్ధి, ఆదాయ వృద్ధి కలుగుతుంది.
జులై: భార్యభర్తల మధ్య సంబంధాలు బాగుంటాయి. గొప్ప మీద సామర్థ్యాన్ని కలిగి వారి కార్యక్రమాలు ప్రణాళికను పూర్తి చెయ్యడానికి ప్రభుత్వ మరియు భాగస్వాముల మద్దతు కలిగిఉంటారు.
ఆగష్టు: వృత్తిధర్మం మంచి చర్యలు నైతికత, ఉన్నత విలువలను పాటించడం మరియు ఆధ్యాత్మికతలపై ఆసక్తిని చూపుతారు. సాంప్రదాయపరంగా వ్యక్తిగత విలువలకు కట్టుబడి ఉంటారు.
సెప్టెంబర్: అదృష్టాన్ని మరియు ఉన్నత విద్య అవకాశాలు పొందుతారు. ధార్మికంగా ఉంటూ ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతారు మరియు ఈ సమయంలో అదృష్టం కలిసి వస్తుంది.
అక్టోబర్: మందులు వ్యాపారులకు అనుకూలం లాభాలను ఇబ్బడిముబ్బడిగా పొందుతారు. వైద్య సంబంధమైన పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు చదువులలో ముందంజ వేస్తారు . ప్రముఖ వ్యక్తుల అండదండలు ఉంటాయి.
నవంబర్: ఆర్థికపరమైన సమస్యలకు పరిష్కారం కనుగొనే సమయం ఇది . ఋణముల నుండి అభద్రతా భావాన్ని తొలగించుకుంటారు. కళాత్మక రంగం లేదా సినీరంగంలో ప్రతిభ చూపి అధిక ఆదాయం పొందుతారు.
డిసెంబర్: స్వయం సంవృద్ధి ధన విషయాల్లో లోటులేక స్వచ్ఛంగా మేధస్సు ఆరోగ్యం కలిగి ఉంటారు. భావ వ్యక్తీకరణ కలిగి బాహ్య అంతర రూపాలలో సౌందర్యాన్ని చూపిస్తారు.
జనవరి: ఈ రాశి వారికి ఎదురులేని ఆకర్షణ, బలమైన సౌందర్యము కలిగి ఉంటారు మరియు ఇతరులను ప్రభావితం చేయగల సత్తాగలిగి ప్రతి విషయంలోనూ కృతకృత్యులు అవుతారు.
ఫిబ్రవరి: గణితం మరియు సైన్స్ కంటే సోషల్ సైన్సెస్ మరియు కళలవైపు ఎక్కువగా మొగ్గుచూపుతారు. జీవితంలోని ఆచారాత్మక అంశాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. న్యాయవాద వృత్తివారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.
మార్చ్: తలపెట్టిన పనులు సకాలంలో పూర్తి అగుట, ధైర్యంతో వ్యవహార జయము, ఉద్యోగ విషయాల్లో ముందంజ, అన్ని వృత్తులవారికి జీవన వృద్ధి వ్యక్తిగత లాభం, స్థాయి పెరగడం పుష్కలమైన ఆరోగ్యము.



## మకర రాశి

(ఉత్తరాషాఢ: 2,3,4 పాదములు శ్రవణం: 1,2,3,4 పాదములు ధనిష్ఠ: 1,2 పాదములు)
ఆదాయం - 08 వ్యయం - 14
రాజపూజ్యం - 04 అవమానము - 05

ఏప్రిల్: మేధస్సు మరియు జ్ఞానం వృద్ధి అవుతుంది, జీవితంలోని అనేక రంగాలలో విజయానికి దారితీసే ఉన్నతస్థాయి ధీశక్తి పెరుగుతుంది. పట్టుదలతో కృషిచేయాలనే తపనను పెంచి విజయం వైపు తీసుకెళుతుంది.

మే: సమయానికి తగినట్టు వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. సమాజం లో గౌరవం పెరుగుతుంది. అందరికి ఆదర్శవంతులు అవుతారు. ధార్మిక కార్యక్రమాలలో సహాయం చేస్తారు.

జూన్: ఇతరులను అధిగమించి, పోటీపరీక్షలలో రాణించి విజయం పొందుతారు. ఈ రాశిలో ప్రతివారు ఈ మాసంలో ఏదో ఒక విధం గా రాణించి లాభపడతారు. సంపద కూడా పెరుగుతుంది. సంతోషంగా మరియు ఆరోగ్యంగా ఉంటారు.

జులై: శ్రేయస్సు మరియు ఆరోగ్యం సంబంధమైన ప్రతికూలతలను సమర్ధవంతం గా అధిగమిస్తారు. సవాళ్ళని స్వీకరించి ఆచరణలో విజయవంతంగా పూర్తి చేస్తారు.

ఆగష్టు: ఉన్నతస్థితిని పొందగల అసాధారణమైన సామర్ధ్యాన్ని కలిగి ఉన్నతస్థితిని పొందుతారు. వ్యాపార భాగస్వాములను గౌరవించాలి వారిపై తేలిక చులకన భావము మిమ్మల్ని దూరం చేస్తుంది.

సెప్టెంబర్: జీవితంలో పరివర్తన అవగాహన మరియు అంగీకారాన్ని అందిస్తుంది. అంతర్లీనంగా బలమైన దృక్పధాన్ని పెంచుతుంది. అనుభవం తో ముందు రాబోవు అడ్డంకులను పసిగట్టి అధిగమించగలరు.

అక్టోబర్: శుభ ఫలితాలు కలుగుతాయి. ఈ కాలంలో ప్రయత్నాలను బట్టి విజయాన్ని పొందుతారు. వ్యక్తి తలపెట్టిన దీర్ఘకాలిక పథకాలను సంతృప్తిగా పూర్తి చేసి లాభాన్ని గౌరవాన్ని పొందుతారు. సంపద పెరుగుతుంది. అతని కీర్తి మరియు ప్రతిష్టలు కూడా పెరుగుతాయి

నవంబర్: శుభప్రదమైన సమయం. ఇంట్లో శుభకార్యాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంది. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు మరియు సమాజం లో గౌరవం మరియు మర్యాద పెరుగుతాయి. సంతోషంగా ఉంటారు.

డిసెంబర్: పనిచేసే సమయం లో జవాబుదారీతనాన్ని నిజాయతీకి మారుపేరు గా మిమ్మల్ని అందరు భావిస్తారు. మీ నాయకత్వం పట్ల ప్రజలు సంతుష్టులుగా ఉంటారు. ఆనందమైన జీవనం గడుపుతారు.

జనవరి: ప్రయాణాలకు దూరం గా ఉండాలి. మార్గావరోధాలు ప్రమాదాలు సంభవించవచ్చు. వృత్తి వ్యాపారంలో అధిక ఆదాయం మిమ్మల్ని వరిస్తుంది. మీ కృషి ఫలాలను అందరికి పంచుతారు.

ఫిబ్రవరి: సన్నిహితం గా ఉండేవారితో అపోహలు కలగడానికి అవకాశం అహంకారం వదిలి సహనంగా ఉండడం మంచిది. ఆలస్యమైనా కార్యసాధన చేస్తారు. సోదర వర్గం తో అపోహలు రాకుండా చూసుకోవడం మంచిది

మార్చ్: నెలాఖరుకు వ్యవహార జయము, జీవన పురోగమనం, ఇతరులకు శాయశక్తులా సహాయం చెయ్యడం అపరిష్కృత సమస్యలని స్వశక్తితో కృషి చేసి అందరి మన్ననలు పొందడం యత్నకార్య సిద్ధి కలుగును



## కుంభ రాశి

(ధనిష్ఠ: 3,4 పాదములు శతభిషం: 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర: 1,2,3 పాదములు)
ఆదాయం - 08 వ్యయం - 14
రాజపూజ్యం - 07 అవమానము - 05

ఏప్రిల్: గృహం కొనడం లాంటి ప్రయోజనాయాలు నెరవేరతాయి. ధనమును సుభావిషయాలకై మాత్రమే వెచ్చేస్తారు. దుబారా ఖర్చులని అదుపులో ఉంచుకోగలుగుతారు.

మే: కుటుంబమున శుభకార్య సిద్ధి కార్య భారం వహించి నిర్విఘ్నముగా శుభకార్యాలు జరుపుట, పై అధికారులని సందర్శించి ప్రయోజనం పొందడం, శారీరికంగా మానసికంగా స్వస్థతగా ఉంటారు.

జూన్: దూరప్రాంతాలకు వెళ్లడం, విదేశి మారకద్రవ్యాన్ని పొందగలుగుతారు. భార్య కుటుంబానికి దూరంగా ఉంటారు. అయితే వారితో సత్సంబంధాలు నెరవేరుతాయి. స్థానచలనం అవకాశం ఉంది.

జులై: మాట ధోరణి వలన ఇతరులతో కలహం వచ్చే సందర్భాలను నివారించుకోవాలి. ఆర్ధికంగా ప్రయోజనం ఉంది, కుటుంబ సభ్యులు ఆనందంగా ఉంటారు.

ఆగష్టు: జాగ్రత్త వహించాలి ప్రమాదాల్ని నిర్మూలించడం సమాజం మరియు కుటుంబ భద్రతను పరీక్షించడం. స్వస్థత కలగడం. ఆరోగ్యం విషయం లో కూడా అప్రమత్తం గా ఉండడం వలన ఎలాంటి అనారోగ్య సమస్య ఉండదు.

సెప్టెంబర్: బంధుమిత్రుల కలయిక ధనాగమము అధికార పనులపై వెళ్ళుట వలన లాభపడతారు. ఆర్ధిక స్థిరత్వం కలుగుతుంది. సుమాజికంగా గౌరవం పేరు ప్రఖ్యాతలు కలుగుతాయి.

అక్టోబర్: కుటుంబం శిశుజననం వలన ఆనందం పుత్రోదయం శాంతులు జరపడం సరైన నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగుతారు. బంధుమిత్రుల కలయిక ఆనందమయమైన జీవనం అనుభవిస్తారు.

నవంబర్: సాంఘీకంగాను కుటుంబపరంగాను ఆనందంగా ఉండడం నూతన వస్త్రప్రాప్తి. ధనాగమము ఆలయములను దర్శించడం గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

డిసెంబర్: మానసిక అశాంతి ప్రతి చిన్న దానికి అసంతృప్తికి లోనవ్వడం అస్థిమితం పెరుగుతుంది. బంధన యోగం కలిగే అవకాశం ఉంది. శత్రువుల బలాన్ని అంచనా వేయగల్గుతారు.

జనవరి: ఆకస్మిక ధనలాభం కలుగుతుంది, వ్యవహార జయం కలుగుతుంది. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. అన్ని వృత్తులవారికి ధనలాభం సంతృప్తి కలుగుతుంది.

ఫిబ్రవరి: వృత్తి ఉద్యోగాలలో ఇబ్బందులు ఎదుర్కుంటారు. వ్యాపారాలు అంతంత మాత్రంగా ఉంటాయి. శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు వివాదాలకు దూరం గా ఉండాలి. అస్థిరత్వం అభద్రతాభావానికి లోనవుతారు.

మార్చ్: స్థానికులు కుటుంబ సభ్యులు మరియు జీవిత భాగస్వామితో శాంతియుత సంబంధాలను అనుభవిస్తారు. సానుకూల ప్రభావాన్ని చూపుతోంది. సమాజంలో గౌరవం కలుగుతుంది. వృత్తిలో కొత్త స్థానాన్ని పొందుతారు.

## మీన రాశి

(పూర్వాభాద్ర: 4 పాదము ఉత్తరాభాద్ర: 1,2,3,4 పాదములు రేవతి: 1,2,3,4 పాదములు)

ఆదాయం - 05 వ్యయం - 05

రాజపూజ్యం - 03 అవమానము - 01

ఏప్రిల్: ఆత్మవిశ్వాసంతో కార్యనిర్వహణ మరియు పది మామిడి ప్రోత్సహించి ముందుకు నడిపించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ఆర్థికంగా ప్రయోజనం ఉండదు.

మే: ఆర్థికస్థితి పెరుగుతుంది. శత్రువులు మీకు హాని చెయ్యలేరు. ధైర్యంగా ముందుకు దూసుకుపోతారు. సోదరవర్గం నుంచి సహకారం అందుతుంది. వృత్తి వ్యాపారాలు సంబంధించి ప్రయత్నాలు సానుకూలంగా ఫలితాలని ఇతరులకి ఆకర్షణ గా నిలుస్తారు.

జూన్: వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పొరుగువారు, తోబుట్టువులు మరియు స్నేహితులతో ఆనందకరంగా సమయాన్ని గడుపుతారు. దాంపత్య జీవనం వికసిస్తుంది.

జులై: కీళ్ల నొప్పులు, జ్వరం లాంటి అనారోగ్యానికి వైద్యుని సంప్రదించవలసి ఉంటుంది మాసంలో మొదటి పక్షం అనుకూలత లేదు. స్థాన చలనం అయ్యి కుటుంబానికి దూరంగా ఉండి వేరే ప్రాంతాలలో గడపవలసి ఉంటుంది.

ఆగష్టు: సంతానం నుంచి శుభవార్తలు వస్తాయి. ఆర్థికవృద్ధి ఉంటుంది. సృజనాత్మకంగా అందరి మన్ననలు పొందుతారు. ఉద్యోగం లో ప్రమోషన్ లేదా ఆర్థిక వృద్ధి కలగవచ్చు.

సెప్టెంబర్: ఇల్లు లాంటి స్థిరాస్తిని కొనుగోలు చేస్తారు. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. విద్య విషయంలో మెరిట్ గుర్తింపు, పోటీ పరీక్షలలో ఉద్యోగ నియామకపు విషయాల్లో ముందంజ వేస్తారు.

అక్టోబర్: దైవకార్యాల్లో పాల్గొని తనవంతు సహాయం చేస్తారు. అష్టమరాశిలో కుజ సంచారం ప్రభావం అధిగమనించుటకు ప్రతి మంగళవారం ఋణ విమోచన అంగారక స్తోత్రం చదవాలి.

నవంబర్: చలివాతవరణం గొంతు నొప్పి ఆస్తమా వంటి కంఠ శ్వాసకోశ వ్యాధుల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. ముందు జాగ్రత్త వలన పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించుకోవచ్చు.

డిసెంబర్: వృత్తి ఉద్యోగ విద్య విషయాల్లో సృజనాత్మకతతో ప్రతి పనిని సులువుగా చేయగలుగుతారు. ఇతరులకు ఆకర్షణగా నిలుస్తారు. మనోవికాసం కల్గుతుంది.

జనవరి: సమస్త దోషాలు తొలగి సకలైశ్వర్యాలు మిమ్ముల్ని వరిస్తాయి. ధనదాయం బాగా పెరుగుతుంది. అన్ని రకాల సమస్యలను అధిగమిస్తారు. ఆర్తిగా వృద్ధి కల్గుతుంది.

ఫిబ్రవరి: పట్టిందల్లా బంగారమవుతుంది. మూడు పువ్వులు ఆరుకాయలు చందంగా మీకు అన్ని అనుకూలమవుతాయి. వ్యవహారాజయం పొందుతారు. ఆరోగ్యం వికసిస్తుంది.

మార్చ్: నిర్లప్త మరియు నిస్తేజం ఆవహిస్తుంది. తలనొప్పి లేక గొంతునొప్పి. ప్రయాణానికి దూరంగా ఉండాలి. ప్రయాణాలు వాయిదా వెయ్యాలి. ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి.



## వాషింగ్టన్ తెలుగు సమితి

WASHINGTON TELUGU SAMITHI

| | SPONSORSHIP TYPE | EVENT SPONSORSHIP AMOUNT($) | TABLE/BOOTH | NO.OF ADMISSIONS AND FOOD TICKETS | ADVERTISEMENTS | |
|---|---|---|---|---|---|---|
| | | | | | TELUGU VANI | FELICITATION ON STAGE |
| 1 | ELITE | 10K | All | 8 Families | Two Pages | All Three Events |
| 2 | EVENT | $7.5K | All | 8 Families | Two Pages | Per Event |
| 3 | MEGA ROYAL | $5K | All | 6 Families | Last Pages(Full Size) | Any Two Events |
| 4 | ROYAL | $3500 | All | 4 Families | Middle Pages | Any One Event |
| 5 | PLATINUM | $2500 | All | 3 Families | Full Page | No |
| 6 | DIAMOND | $1500 | 3 | 4+4 | Half Page | No |
| 7 | GOLD | $900 | 2 | 3+3 | Quarter Page | No |
| 8 | SILVER | $300 | 1 | 2+2 | No | No |
| 9 | Wristband Sponsorship $500 | | | | | |
| 10 | Watermark with their business name on photos for each performance $100<br>For entire event: $1500 | | | | | |
| 11 | Event Single Competition Sponsorship $500 | | | | | |
| 12 | Event All Competitions Sponsorship $1100 | | | | | |

• Table Booth & Banner Display priority order- Mega Royal, Platinum, Diamond, Gold & Silver •

• Sponsor's Business Ad will be placed on the WATS Webpage, WATS FB page, Video play at the Venue, Event Flyer, Event Brochure and Email to WATS Community •

**INTERESTED SPONSORS FOR WATS EVENTS, PLEASE SEND US AN EMAIL WITH YOUR SPONSORSHIP DETAILS TO BELOW**

**VICEPRESIDENT@WATSWEB.ORG OR BOARD@WATSWEB.ORG**



# GOLD SPONSOR

eXp REALTY

Need a real estate agent?

Manoj Linga



In the business of building trust

Phone: 6235239636

email: manojlinga@gmail.com


Scan for contact info ->

Specializing in residential and multi-family real estate

REALTOR

License #: 24001067

# పద వినోదం 2



అడ్డం:

1. విశ్వేశ్వరుని నగరం
3. వాయులింగ పట్టణం
5. అందం సంస్కృతంలో
7. రావణుని రాజ్యం
9. సంతోషము
11. శివుని చేతి వాద్యం
13. సూర్యుడి మరో పేరు
15. వసంత, గ్రీష్మ, ...
16. ప్రాగ్ జ్యోతిష పురం కావలి
18. చదువు
19. కళ్ళు
21. కూచిపూడి నృత్యం
24. చంద్రముఖి పాట
25. Jr. NTR సినిమా
27. చందనమునకు మరో పేరు
28. కృష్ణుని కుమారుడు అటు నుండి
29. చావు లేనిది చెదిరింది

నిలువు:

1. రేవు పట్టణం
2. పార్వతి పతి
3. మల్లిఖార్జుని నివాసం
4. గుర్రము
6. ముఖము
8. చేయి
10. సతీ దేవి తండ్రి
12. ధర్మ దేవుని భార్య
14. నిరంతరం చెదిరింది
17. పొట్ట / కడుపు
18. అర్జునుడికి మరోపేరు
20. తీపి కానీ పదార్థము
22. సొంత ప్రాంతము
23. Wish తిరగబడింది
24. కృష్ణుడి ప్రేయసి
26. Protection

By సుధ చదలవాడ

# GOLD SPONSORS







వాషింగ్టన్ తెలుగు సమితి
Washington Telugu Samithi
Happy
SRI RAMA NAVAMI
మీకు, మీ కుటుంబసభ్యులందరికీ
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
board@watsweb.org
www.watsweb.org
/Watelugusamithi
RAJESH GUDAVALLI
President
MADHU REDDI
Vice President
PRAKASH KONDURU
General Secretary
RAM THAMMINENI
Treasurer
HARINI DESARAJU
Cultural Secretary
SIVA VEDURUPARTI
Literary Secretary
SREERAM PATIBANDLA
Webmaster

# GOLD SPONSORS

Rama's
KITCHEN
AUTHENTIC HOMESTYLE FOOD



ఆనాడు రాజరిక వంశంలో పుట్టినవాడైనా ఓ బంటు వలె కుటుంబ సంతోషం కోసం వెన్నుతట్టి వెన్నంటే నిలబడి తన సుఖ సంతోషాలను వదిలి అశాశ్వత పయనంలో శాశ్వతమేదో తెలిపి నేడు లోకమంతటికి 'ఆదర్శరాముడై'నిలిచెను అన్నదమ్ములే అసలైన ఆస్తులని ఆప్యాయత అనురాగాలే సిరిసంపదలని సమాజంలో ఒకరికొకరు అండదండై ముందుకు సాగాలని తెలిపి నేడు మన ముంగిళ్ళలో 'కోదండరాముడై' నిలబడెను ఏడడుగులతో ఏకమైనబంధం కష్టసుఖాలలో ఏడు జన్మలైనా వదలక కలిసియుండమనీ అన్నీ తానేనని తనతో ఏకమై సంసారంలో మమేకమై సదా సాగమని చాటి నేటి మన జీవిత సంసారంలో 'ఏకపత్నీవ్రతుడై' వర్ధిల్లుతుండెను. మనుషులంతా ఒక్కటేనని ఒకరికి ఒకరై నిలవమని నమ్మి స్నేహం చేయమని నడిచే కాలాన్ని ఎదిరించైనా స్నేహితుడి వెంటే ఏర్పరచుకున్న బంధం వెంటే సర్వదా తోడుగా నడవమని తెలిపి భక్తవత్సలుడై నేడు ప్రతి ఊరి గుడిలో 'దేవుడై' కొలువుండెను. మనం బతికే బతుకులోనీతి నిజాయితీ ప్రేమ త్యాగం మన నడవడిక మన ఆలోచన మనింట్లో మనొంట్లో ఒకేలా ఉంటే కనపడనిదైవం సైతం కళ్ళెదుట ప్రత్యక్షమై పదిమంది గుర్తించేలా పది కాలాలు గుర్తుండేలా నీ జీవిత చరితం సాగునని మానవుడే మాధవుడై లోకం నోటిలో విరాజిల్లునని అప్పటి రాముడు ఇప్పుడు మనెదుట"పరమాత్ముడై" పదే పదే గర్తుచేస్తుండెను..!! నేటి మనుషులలో ఆనాటి రామతత్వం ఈ కలియుగ స్నేహంలో ఆ హనుమంతుడి వైఖరి నేటి ఆధునిక స్త్రీలలోఆ సీతాసౌశీల్యం ఈనాటి రక్తసంబంధంలో ఆ లక్ష్మణుడి పోకడ నేటి మన ఇంటింటి రామాయణంలోనున్న మనుషులకు ఆనాటి వాల్మీకి రామాయణంలోని పాత్రలుగా మలిచి ఈనాటి కలియుగాన్ని అప్పటి త్రేతాయుగంగా మార్చే ఆ రాముడు మరోమారు ఉద్భవించాలని కోరుకుంటూ..

"శ్రీరామ నవమి శుభాకాంక్షలు "

---

ఆదియోగి

కాలాన్నే ఆహారంగా భక్షిస్తూ తనలో లయం చేసుకునే ఆ శక్తి స్వరూపుడే ఈ 'కాలభైరవుడు'
ఉదారతనే ఆభరణముగా ధరించి స్థితిగతులెప్పటికీ స్థిరంకాదనీ తేల్చి చెప్పిన మహాజ్ఞానియే ఈ ,
'దక్షిణామూర్తి' సకల కళల స్వరూపమునకు రూపకర్తయే ఈ 'నటరాజు'
జీవన పయనంలో భక్తి శ్రద్ధలను పెంపొందించే భగవంతుడే ఈ 'ఈశ్వరుడు'
ఒక్క పూట ఉపవాసంతో ఆకలి బాధను అన్నం విలువను ఒక్క రాత్రి జాగరణతో నిద్ర యొక్క సుఖమును కనులకు చూపించే ఆ పరమసాధువే ఈ 'పరమేశ్వరుడు'
ఎప్పటికైనా శాశ్వత చిరునామా స్మశానమని చివరకు మిగిలేది భస్మమే అని చాటి చెప్పే నిరాడంబరుడే ఈ 'దిగంబరుడు'
శివైక్యం పొందే వరకు శివనామస్మరణయే అభయమనీ సంసార సాగరమును శూలమనే తెప్పతో దాటిస్తూ ఒడ్డుకు చేర్చే బోయవాడే ఈ 'త్రిశూలధారుడు'
ఇతరులెరుగకున్న ఈశ్వరుండెరుగడా....? అంటూ అజ్ఞానం నుండి జ్ఞానం వైపు నడవమని మన కళ్ళతో తలెత్తి తన మూడో కన్నును చూడమని పలకరించే ఆ పరమాత్మయే ఈ 'ముక్కంటి'
మన అందరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాము
"సర్వం శివమయం ఇదం జగత్"

"శ్రీరామ నవమి శుభాకాంక్షలు "



విష్ణులింగమ్
సంస్కృతోపన్యాసకులు
భాగ్యనగరమ్

కథ :- ''శ్రీ. వ. ర''

రచన :- మాధురి ఇంగువ

సియాటెల్ లో ఉన్న ఆంజనేయ ప్రసాద్ , రెడ్మాండ్ లో ఉండే కపిల్ ఇంటికి ఆదివారం వస్తున్నట్టు ఫోను చేసి కంఫర్మ్ చేసాడు. కపిల్ -అంజి స్నేహానికి 25 ఏళ్ళు. ఈ సందర్భంగా, ఇటీవల వాషింగ్టన్ కి వచ్చాక , పరిచయం అయిన కొలీగ్స్ తో, ఇంకొందరు తెలుగు మిత్రులతో కలిసి కపిల్ తన ఇంట్లో లంచ్ కి ఏర్పాట్లు చేస్తున్నాడు.. అదొక్కటే కాదు ఈ ఆదివారం ఉగాది పండుగ కూడా కలిసి రావడంతో తెలుగు మిత్రులందరితో కవి సమ్మేళనం, తెలుగింటి భోజనం ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు మిత్రద్వయం.

ఈ కవిత్వ ప్రణయ ప్రయాణంలో కపిల్ కి అంజితో ఉన్న 'చావు తప్పి కన్ను లొట్టబోయిన' అనుభవాలన్నీ కలిపి ఒక పుస్తకం రాస్తే అది మహాభారతం అంత పెద్ద గ్రంథం అవుతుంది. అవన్నీ గుర్తుకొచ్చి అప్రయత్నంగా కపిల్ పెదవుల మీద చిరునవ్వు విరబూసింది. పాతికేళ్ల క్రితం సంగతి, యవ్వనపు ప్రాంగణంలో అడుగిడుతున్న వసంత వేళ... జలపాతంలా ఉరకలు వేసే తుంటరితనంతో కపిల్ బృందం చేసిన కిష్కింధకాండ అంతా ఇంతా కాదు. వాళ్ళు ఈదిన గోదారి, వాళ్ల ప్రేమకథలు విన్న రాదారి, వాళ్ళు ఎక్కిన కొండలు, దూకిన కొమ్మలు, , ఇంట్లో తెలీకుండా పడినచిలిపి తాగాదాలు గుర్తుకొచ్చాయి కపిల్ కి.కపిల్ చిన్నప్పుడు కోతికొమ్మచ్చాట బాగా ఆడేవాడు. ఆ తర్వాత వాడి జీవితమే కోతికొమ్మచ్చయిపోతుందని, ఆ దేవుడు అమెరికా కోతి కొమ్మచ్చుల సంఘానికి వాడిని అధ్యక్షుడిని చేసేస్తాడని అప్పుడు వాడు ఊహించలేదు. వాడు ఆడే కోతి కొమ్మచ్చుల్లాగానే, వాళ్ల నాన్నకు కూడా ఒక ఊరి నుంచి ఇంకో ఊరికి ఎప్పుడు ట్రాన్స్ఫర్లు అవుతూ ఉండేవి. దాంతో నిలకడగా ఏ ఒక్క ఊళ్ళోనూ వాడు ఎప్పుడూ లేడు. సొంతూరేది అంటే చెప్పుకునే పరిస్థితి కూడా లేదు. కానీ ఇంటర్మీడియట్లో మాత్రం ఈ కపిల్ కి రెండేళ్లు కుదురుగా ఒకే ఊళ్లో ఉండే యోగం దొరికింది. అది తణుకు. అప్పుడు పరిచయమైన స్నేహితులే ఆంజనేయ ప్రసాద్, హనుమంతరావు. ముగ్గురికి నూనూగు మీసాలు వస్తున్న తరుణం. కొత్త కొత్త ఆలోచనలు పొంగుకొస్తూ కొత్త కొత్త అడ్వెంచర్స్ చెయ్యాలన్న ఉబలాటం పెల్లుబుకుతున్న వయసు. ఈ ముగ్గురు కోతులు కలిసి కాలేజీలోనూ, ఇంటిదగ్గర చెట్లెక్కి కోతికొమ్మచ్చులాడే వారు, కలిసి కాలవల్లో ఈతలు కొట్టేవాళ్ళు. అలా ఒకనాడు కాలేజీలో క్లాసు ఎగొట్టి చింత చెట్టు ఎక్కి కోతి కొమ్మచ్చి ఆడుకుంటూ ఉండగా, వాళ్ల తలరాతలు పూర్తిగా మారిపోయే శుభఘడియ ఏతెంచింది. " ఒరేయ్! అటు చూడండిరా" అని అరుస్తూ తన బైనాక్లియర్స్ ని హనుమంతుకి ఇచ్చాడు కపిల్. హనుమ చేతిలోంచి లాక్కుని అంజి కూడా బైనాక్లియర్స్ పెట్టుకుని చూడసాగాడు. వాళ్ల కాలేజీ పక్కనే ఉన్న ఆడపిల్లల కాలేజీలో చదివే అమ్మాయిల గుంపు ఒకటి కనిపించింది. అది వాళ్ళ కేరింతలకి కారణం. అందులో ముచ్చటగా అరవిరిసిన గులాబీ మొగ్గల్లాంటి ముగ్గురు అమ్మాయిలను చూసి, వాళ్ళ మీద వీళ్లు వారి వారి మూడు మనసులను ముచ్చటగా ఏకముహూర్తంలో పారేసుకున్నారు. ఇహ ఆ రోజు నుంచి వారికోసం నానా సర్కస్ ఫీట్లు చేయడం మొదలుపెట్టారు . పక్క కాలేజీలో చదివే ఆ ముగ్గురు అమ్మాయిల్ని వీళ్ళు ముచ్చటగా "త్రీరోజెస్" అని పిలుచుకునే వాళ్ళు. వాళ్ల కోసం క్లాసులు ఎగ్గొట్టి మరీ చెట్లకొమ్మల పైకి ఎక్కికూర్చుని బైనాక్లియర్స్ తో పక్క కాలేజీలోకి తొంగి చూసేవాళ్ళు. " ఆ త్రీ రోజెస్ కోసం ఈ త్రికోతిస్ చెట్లెక్కార్రోయ్" అంటూ మిగతా క్లాస్మేట్స్ వచ్చి ఆ చెట్టుని, దుప్పటి దులిపినట్టు దులిపేవాళ్లు. వీళ్ళేమో దుప్పటి మీద నుండి జలజలా రాలిపడే నలిగిపోయిన దారపు పోగుల్లాగా జారి కింద పడేవాళ్లు. ఎన్నిసార్లు మోచేతులు దోక్కుపోయినా మోకాళ్లు కొబ్బరి చిప్పల్లా పగిలిపోయినా ఈ కోతులకు బుద్ధి రాలేదు. పైగా, ఆ దెబ్బల్ని లెక్క చేయని సైనికుల్లాగా తయారయ్యారు."నాన్నగారండీ క్రికెట్ మ్యాచ్ కోసం హెల్మెట్లు గట్రా కావాలండి'' అని ఇంట్లో చెప్పి డబ్బు తీసుకుని హెల్మెట్లు మోకాలి పాడ్స్ మోచేతి ప్యాడ్స్ పెట్టుకొని మరీ, చెట్లెక్కడం, అమ్మాయిలకు బీటు కొట్టడం మొదలుపెట్టారు తప్ప వాళ్ళ యజ్ఞాన్ని మాత్రం త్యజించలేదు ఈ కుర్ర వీరులు. ఆడపిల్లల కాలేజీ అయిపోగానే ఆ 'త్రీ రోజెస్' వెనకాల సైకిల్ పట్టుకు నడవటం, వాళ్ళ కోసం పాటలు పాడటం... వాళ్ళు కోపంగా తిరిగి చూస్తే పరుగులంకించుకోవడం పరిపాటి అయిపోయింది. శని ఆదివారాలు సైకిళ్ళ మీద ఊరంతా తిరుగుతూ, మొత్తానికి ఆ అమ్మాయిల ఇళ్ళు ఎక్కడో కనిపెట్టి, ఆ ఇళ్ల చుట్టూ రౌండ్లు వేసేవాళ్ళు. దీనికి తోడు కొత్తగా కవిత్వం చెప్పడం ప్రారంభించాడు కపిల్. వాడి వయసు పిల్లలందరూ క్రికెట్ ఆడుకోవడానికి మైదానానికి వెళ్ళిపోతే, వీడు మాత్రం గ్రంథాలయానికి వెళ్లి కృష్ణశాస్త్రి, తిలక్ వంటి వారి కవితలు చదివి భావకవిత్వం రాయడం నేర్చుకున్నాడు వాడి స్వప్న సుందరి కోసం. పైగా సినిమా పాటలు పిచ్చి కూడా పెరిగిపోయింది. ఆ రెండు రకాల కవితలని కలిపి రాస్తే అది కాస్త కాకరకాయ కేక్ లాగా తయారయ్యేది.

ఆ పైత్యాన్ని మిగతా ఇద్దరు మిత్రులకు అంటించినా హనుమంతు గాడికి అబ్బినట్టు అంజికి కవితా గంధం అంటుకోలేదు. ఏ మాటకామాటే చెప్పుకోవాలి బాలగంగాధర్ తిలక్, కృష్ణశాస్త్రి స్థాయి కవిత్వాన్ని చదివి , ఆస్వాదించినప్పటికీ, ఆ స్థాయిలో ప్రేమ కవితలు రాయలేక, కపిల్ గాడు వాడి స్థాయి కపిత్వం రాసేవాడు. దానికి మిగతా మిత్రులు ఇద్దరూ చప్పట్లు కొట్టి ఆహా ఓహో అంటూ తమ ప్రియురాళ్లకు కూడా వాడిచేతే ప్రేమ లేఖలు రాయించుకునేవాళ్లు. ఆ కవితలు ఇలా సాగేవి

" ఓ ప్రేయసి నా రూపసి మొదటిసారి ప్రేమించా నీ కళ్ళని చూసి ప్రతి రోజు ప్రేమిస్తా నీ మనసుని చూసి
నువ్వే నా తలరాతను మార్చే శశి నువ్వు కాదంటే నా బ్రతుకంతా మసి నువ్వు దొరకలేదో వెళ్ళిపోతా కాశి
నువ్వు అడిగితే నా గుండెనే ఇస్తాను కోసి"

ఈ ప్రేలాపన విన్న మిత్రులు వాడిని శిఖరానికి ఎత్తేయడం, ప్రతిరోజు వాడితో కవిత్వం చెప్పించుకోవడం, ప్రేమలేఖలు రాయించుకోవడం చేసేవాళ్లు. కొన్ని రోజులకి అంజి మనసులో ఒక దుగ్ద మొదలైంది. ' వాడేనా పెద్ద హీరో లాగా కవిత్వం రాసేది నేను రాయలేనా?' అన్న ఆలోచనతో, ఒక రాత్రంతా నిద్రపోకుండా ఎన్నో కవితలు ప్రేమ లేఖలు రాసి ఏవి నచ్చక అన్ని చింపి చెత్తబుట్టలో పారబోసి చివరికి ఒక 7- 8 పాదాల కవిత రాశాడు. అది కాస్తా పాయసం చేయబోతే పాయిజన్ అయి కూర్చుంది. ఆ సంగతి అంజికి తప్ప మిగతా ఇద్దరు మిత్రులకు అర్థమైంది. అదెలాగ అంటే మర్నాడు లైబ్రరీ వెనక మిత్రులని మిత్రులను కలిసి తాను రాసిన కవిత్వం వినిపించాడు అంజి.

"నిన్ను చూస్తే నా గుండె గిలగిల నువ్వు కనపడని రోజు వెలవెల నీతో మాట్లాడాలని గిజగిజ నువ్వు కోపంగా చూస్తే
గజాగజా చెలి నువ్వే నా తొలి చెలి నేనే నీ చెలికాడు నువ్వు అవునంటే గిలి లేకపోతే నా వల్లకాడు"

అని చదువుతున్న అంజి కవిత విని హను-కపిల్ మూతి బిగువున నవ్వాపుకుంటూ భేష్ భేష్ బాగుంది బాగుంది అంటూ అక్కడినుండి వెళ్లిపోయారు. ఆ రోజు నుండి హను -కపిల్ ఆ అంజి గురించి మాట్లాడుకోవాల్సి వస్తే 'వల్లకాడు' కవిత గురించి తప్పకుండా ప్రస్తావనకు వచ్చేది. వాడికి తెలియకుండా వాడికి మిత్రులు పెట్టుకున్న ముద్దు పేరు "వల్లకాట్లో రామనాథం."

నెలలు గడిచిపోతున్నా ఏ ఒక్కనాడు ఆ ప్రేమ కవితలని ఏ ఒక్క ప్రేయసి పాదపద్మాలకి వాళ్ళు సమర్పించుకోలేక పోయారు. అలా కుప్పలు తెప్పలుగా రాసిన కవిత్వాలు అన్నీ, రంగురంగుల కాగితాలలో పొందుపరచి, స్వహస్తాలతో తయారుచేసిన గ్రీటింగ్ కార్డులో పెట్టి, ఏరోజుకారోజు తమ ప్రియురాళ్లకు ఇద్దాం అనుకున్నా... వాళ్లు చెప్పులతో ఎక్కడ సన్మానం చేస్తారో అని భయపడి, నేరుగా వారి చేతికి ఇవ్వలేక వారు చూస్తుండగా రోడ్డు మీద పెట్టి, వెళ్లిపోయేవారు ముగ్గురు స్నేహితులు.

ఇలా ఎన్నో రోజులు ఎన్నో ప్రేమ లేఖలు ఎన్నో గ్రీటింగ్ కార్డులు మట్టి పాలు అయ్యాయి తప్ప, ఆడపిల్లలు కనీసం వాటి వంక కన్నెత్తి చూసిన దాఖలాలు కూడా లేవు. గోదావరిలా కాలం పరుగు తీసింది. రెండేళ్ల ఇంటర్మీడియట్ చదువు పూర్తి కాగానే, కపిల్ వాళ్ళ నాన్నగారికి హైదరాబాదుకు ట్రాన్స్ఫర్ అయింది. చిన్నప్పటినుంచి ఎప్పుడూ నిలకడగా రెండేళ్లు ఏ ఊళ్లోనూ ఉండని కపిల్ కి తణుకులో రెండేళ్లు ఉండేసరికి ఆ ఊరు వదిలిపెట్టి వెళ్ళాలనిపించలేదు. ముఖ్యంగా అంజి హనుమంతులతో చేసిన అల్లరి మళ్లీ భవిష్యత్తులో చేసే అవకాశం ఉంటుందో లేదో తెలియని పరిస్థితి. పైగా ఇప్పుడిప్పుడే విరబూస్తున్న ప్రేమ గులాబీ.. వాడి రాలిపోతోందన్న బాధ కూడా కపిల్ ని నిలువనీయడం లేదు. కానీ వాళ్ళ నాన్నగారితో వెళ్లక తప్పదు కదా. హైదరాబాదుకు వెళ్లినా ఉత్తరాలలో ఫోన్ కాల్స్ లో టచ్ లో ఉండాలని కూడబలుక్కున్నారు మిత్రులు ముగ్గురు.

కాలక్రమంలో ముగ్గురు మిత్రులు తలా ఒక చోట డిగ్రీలు పీజీలు పూర్తి చేశారు. తమ ప్రేమ కథలను మర్చిపోయి కుటుంబ బాధ్యతలు,చదువు, కెరీర్ మీద ఫోకస్ చేయాల్సిన ఆవశ్యకత వారికి తెలిసి వచ్చేలా వాళ్ళ తల్లిదండ్రులు చేసిన బడిత పూజలు, చీపుళ్ళ సన్మానాలు, చెప్పుల ముద్దులు, వారి దిశను మార్చేశాయి.

కాలక్రమంలో ఎంటెక్ పూర్తి చేసిన కపిల్ కి వాషింగ్టన్ లో పెద్ద సంస్థలో ఉద్యోగం లభించింది. దాంతో 2007 ప్రాంతంలో అమెరికాకు వచ్చి స్థిరపడిపోయాడు కపిల్. ఇక్కడే పెళ్లి పిల్లలు అంటూ అతడి జీవితం సాగిపోతుంది.

నిజానికి 2008లో కపిల్ పెళ్లి సందర్భంగా చాలా కాలానికి హనుమంతుకి అంజికి ఫోన్ చేశాడు. వాళ్లు కూడా చదువులు పూర్తి చేసుకుని పెళ్లిళ్లు చేసుకుని హైదరాబాదు వచ్చి స్థిరపడినట్టు తెలిసింది. మాటల సందర్భంలో హనుమంతు అంజి తమకి కూడా అమెరికాలో ఉద్యోగం చూడమని తన రెస్యూమేలు పంపారు. నిజానికి అప్పుడు రెసెషన్ పిరియడ్ నడుస్తున్నప్పటికీ అమెరికాలో కపిల్ కి ఉన్న మిత్ర బృందంలో ఒకరికి అప్పుడే పెట్టిన స్టార్టప్ కంపెనీకి ఆ రెస్యూమేలు పంపాడు. ఆ స్టార్టప్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలలో అంజి సెలెక్ట్ కాగా హనుమంతు సెలెక్ట్ కాలేకపోయాడు.

అమెరికాలో ఉద్యోగానికి సెలెక్ట్ అయిన అంజి చాలా ఆనందంగా భార్యా పిల్లలతో సహా రెక్కలు కట్టుకు వచ్చి వాలిపోయాడు. అంజి కాకుండా హనుమంతు సెలెక్ట్ అవ్వాలని కపిల్ కోరుకున్నాడు అదే విషయం ఫోన్లో కూడా హను కి చెప్పాడు. కానీ ఏం చేస్తాం? దొరికిందే ప్రసాదం.

ఉద్యోగరీత్యా అమెరికాకి వచ్చిన అంజి -కపిల్ కి దగ్గరలోనే ఉండేవాడు. తరచూ రాకపోకలు సాగేవి. కానీ అమెరికాకి వచ్చినప్పటి నుండి అంజి ప్రవర్తనలో తేడా గమనించారు హను, కపిల్. తాను వచ్చింది అమెరికాకి కాదు అంతరిక్షానికి అన్నట్టుగా తెగ లెవెల్ చూపించేవాడు మిత్రులు ఇద్దరికీ ఫోన్ చేసి మాట్లాడుతున్నప్పుడు. చాలాసార్లు అంజి మాటలకి నొచ్చుకున్న హను ఏమనుకున్నాడో ఏమో తెలియదు కానీ, అంజితో డిస్టెన్స్ మైంటైన్ చేయడం మొదలుపెట్టాడు కానీ కపిల్ తో మాత్రం పూర్వం లాగానే ఉండేవాడు. కపిల్ అంజిని కలిసినప్పుడల్లా తమ ఇంటర్మీడియట్ రోజులని గుర్తు చేసుకుంటూ ఉండేవారు. అప్పుడు రాసిన కవితలని ఇప్పుడు తలుచుకుని పొలమారేలా నవ్వేవాడు. కొన్ని కవితలకి నవ్వినట్టు నటించిన కొన్ని కవితలకి మొహం మార్చుకునేవాడు అంజి. కపిల్ ఇప్పటికీ తెలుగు సాహిత్యాన్ని చదువుతూ అప్పుడప్పుడు కవితలు రాస్తూ ఉన్నాడని తెలిసి అంజిలో కుళ్ళు లాంటిది మొదలయ్యింది. కానీ కపిల్ కవితలని హను మాత్రం ఫోన్లో విని, లేదా వాట్సాప్ గ్రూప్లో చదివి ఆస్వాదించేవాడు. కపిల్ ఒక కవిత పెట్టగానే పోటీగా, దాన్ని ఇమిటేట్ చేస్తూ అంజి కూడా ఇంకొక కవిత పెట్టేవాడు. హను కపిల్ పర్సనల్ మెసేజెస్ లో ఈ వల్లకాట్లో రామనాథం కవితలకి ప్యారడీలు రాసుకుని నవ్వుకునేవాళ్ళు.

కొన్నాళ్ళకి అంజికి తన స్థాయి పెంచుకోవాలనిపించింది సియాటెల్ -రెడ్మండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారందరినీ సమీకరించి ఒక గ్రూపు స్థాపించాడు. దానికి "సియాటెల్ తెలుగు సాహితీ సంఘం" అని (సీ.తె.సా.సం) పేరు పెట్టాడు. అందులో తెలుగులో కవిత్వం రాసే వాళ్ళందరినీ పోగు చేసి నెలకు ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేవాడు. దీనికి కపిల్ కూడా సహకరించేవాడు. అంతేకాకుండా సంవత్సరానికి ఒక కవికి ఏదో ఒక బిరుదు ఇచ్చి సన్మానం చేసి తెలుగు భాష పట్ల, తెలుగు కవిత్వం పట్ల తమకున్న ప్రేమను చాటుకునేవారు ఈ మిత్రులు. అయితే ఇలా నిర్వహించే కవితల పోటీలో అంజికి -తాను ఎంత కళాపోషకుడో అందరికీ తెలియాలన్న తాపత్రయం, తాను కపిల్ కంటే ఎంత గొప్ప పండితుడో అందరూ గుర్తించాలి- పొగడాలి -చప్పట్లు కొట్టాలన్న అత్యాశ తప్ప, సాహిత్యం మీద ప్రేమ ఎవరికీ కనిపించేది కాదు. తాను కూడా కవిత్వం రాస్తున్నట్టు అందరికీ చెప్పుకుంటూ, సాంస్కృతిక కార్యక్రమాలకి వచ్చిన వాళ్ళందరికీ తన కవిత్వం వినిపించేవాడు అంజి. ఆ దెబ్బతో అంజి కపిల్ నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకి కవి సమ్మేళనాలకి జనం రావడం తగ్గించారు. 2025 ఉగాదికి ఏమి చెయ్యాలా అని జనవరి నుండీ ఆలోచిస్తున్న అంజికి ఒక ఐడియా వచ్చింది, దాన్ని 'సి తె సా సం' సభ్యులకి చెప్పాడు "ఈ ఉగాది కవి సమ్మేళనం అంతర్జాతీయ స్థాయిలో జూమ్ లో నిర్వహించాలి. ఒక్కో దేశం నుండి ఒక్కో తెలుగు కవిని సెలెక్ట్ చేయాలి. వారిని సియాటెల్ కి పిలిచి ఏదైనా కన్వెన్షన్ హాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే, కవులను ఘనంగా సన్మానించి బిరుదులు ఇవ్వాలి, అందుకు తగిన అడ్వర్టైజ్మెంట్ కూడా చేయాలి స్పాన్సర్స్ ని పట్టాలి " అని ప్రతిపాదించాడు .

"మొదటిసారి ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో ఎందుకు? అమెరికా స్థాయిలో చేద్దాము" అని సంఘం సభ్యులు అందరూ సలహా ఇచ్చిన మీదట దాన్నే ఖాయం చేసుకున్నాడు అంజి. జూమ్ మీటింగుల ద్వారా అమెరికాలో ఉన్న కవులందరినీ సమావేశపరిచి వాళ్ళ కవితలు చదివించుకుని విని, ఒక్కో రాష్ట్రం నుండి ఒక్కో కవిని సెలెక్ట్ చేయాలని భావించాడు. వాళ్లందరికీ ఉగాది రోజు బ్రహ్మాండమైన కల్చరల్ ప్రోగ్రామ్ తర్వాత బిరుదులు ఇచ్చి సన్మానం చేయాలని అతడి ఆలోచన. కానీ అదేం అదృష్టమో, అమెరికాలో ఇన్ని వేలమంది తెలుగువారు ఉన్నా, అందులో కొన్ని వందల మంది కవులు ఉన్నా అంజి గాడి పిలుపుకి మాత్రం ఎవరూ స్పందించలేదు, సాంఘిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన ఎడ్వర్టైజ్మెంట్స్ వంక కన్నెత్తి అయినా చూడలేదు. దాంతో అంజికి చాలా అవమానం జరిగినట్టుగా అనిపించింది. అయితే సాహితీ సంఘంలో ఒకడు "సరే జాతీయ స్థాయిలో ఎవరు స్పందించకపోతే రాష్ట్రస్థాయిలోనే పోటీలు పెడదాం. మొదటిసారి కదా! రాష్ట్రస్థాయిలో పేరు సంపాదించుకుంటే, ఆ తర్వాత జాతీయ స్థాయి పోటీలు పెట్టొచ్చులేండి" అని , ఓదార్చాడు. సరేనని జాతీయ స్థాయి పోటీలని రాష్ట్రస్థాయి పోటీల కింద మార్చి మళ్లీ ప్రకటనలు జారీ చేశాడు అన్ని సాంఘిక మాధ్యమాలలోను. నెల రోజులైనా పెద్దగా ఎవరి నుండి స్పందన రాలేదు దాంతో ముందుకొచ్చిన స్పాన్సర్స్ కూడా వెనక్కి వెళ్ళిపోయారు. అంజి బాధ వర్ణనాతీతం. అతడి ముఖాన్ని చూడలేక కపిల్ ఒక సలహా ఇచ్చాడు. బాధపడకు అంజి మనకి ఇది మొదటిసారి కదా. కాబట్టి మన సియాటిల్ ప్రాంతంలో మనం నెట్వర్క్ లో ఉన్న తెలుగు వాళ్ళ అందరిని పిలిచి మా ఇంట్లోనే కవితల పోటీలు పెట్టి అందులో ఒకరిని ఎంపిక చేసి సన్మానం చేసి బిరుదు ప్రదానం చేద్దాం,

ఈవెంట్ గురించి యూట్యూబ్లోనూ ఇతర సాంఘిక మాధ్యమాలలోనూ ప్రచారం చేద్దాం దాంతో వచ్చే సంవత్సరం ఉగాదికి మనం రాష్ట్రస్థాయికో జాతీయస్థాయికో ఎదుగుతామని నాకు నమ్మకం ఉంది.'' అని ధైర్యం చెప్పాడు. వాడిపోయిన తోటకూర కట్టలాంటి ముఖంతో సరే అన్నాడు అంజి. ఉగాది రోజున కనీసం పాతికమందితో కవి సమ్మేళనం జరిపి అందులో ఒకరికి ఏదో ఒక బిరుదు ప్రదానం చేసి సన్మానం చేయాలని ఉత్సుకతతో ఉన్నాడు అంజి. అందుకోసం "సి.తె.సా.సం" సభ్యులందరినీ తప్పకుండా రావలసిందిగా ఒకటికి పది సార్లు చెప్తూనే ఉన్నాడు మూడు నెలల నుండి. కపిల్ కి కూడా ఫోన్ చేసి ''ఈ ఉగాదికి అంటే 2025 మార్చి 30 ఆదివారం కుటుంబంతో సహా వస్తున్నాను" అని కన్ఫామ్ చేశాడు కూడా.

అనుకున్న రోజు రానే వచ్చింది. ఆనందంగా టింగు రంగడిలా తయారై, భార్యా పిల్లలతో సహా ఉదయం 10 గంటలకే కపిల్ ఇంటికి వెళ్ళాడు. అక్కడ పాతికమందికి కావలసిన భోజనాలు ఏర్పాట్లు చేశారు అంజి కుటుంబం కపిల్ కుటుంబం కలిసి. 12 అయినా ఒకళ్ళు కూడా రాలేదు.

'సియాటెల్ తెలుగు సాహితీ సంఘం.' వాట్సాప్ గ్రూప్ కి గ్రూప్ కాల్ చేసి వెంటపడగా వెంటపడగా మధ్యాహ్నం 2:30కి. ఒక పదహారుమంది తేలారు అంతే. అప్పటికే అందరికీ ఆకళ్ళు వేసేస్తున్నాయి. దాంతో ముందుగా భోజనాలు కానిచ్చేద్దాం అంటూ దాడి చేశారు వంటకాలపైకి. పాతికమందికి చేసిన వంట 16 మంది కలిసి కుమ్మేశారు.

"పోనిలే చెల్లుబాటు అయ్యాయి" అని ఆనందపడ్డాడు కపిల్.

భోజనాలయ్యాక నెమ్మదిగా ఒక్కొక్కళ్ళు జారుకున్నారు 'మా మామ గారికి బాలేద'ని ఒకరు, ' మేము న్యూయార్క్ వెళ్తున్నామ'ని ఒకరు, 'రేపు క్లైంట్ మీటింగ్ ఉంది ప్రిపేర్ అవ్వాల'ని ఇంకొకరు, రకరకాల సాకులు చెప్పి కవి సమ్మేళనానికి ఉండకుండా తప్పించుకున్నారు. వాళ్లు కవి సమ్మేళనానికి భయపడడానికి కారణం అంజిగాడి కవితలేనని కపిల్ కి తెలుసు. చివరికి అంజి, కపిల్ తో పాటు ఇంకొక ఆరుగురు మిగిలారు మొహమాటానికి. అయితే కపిల్ కి కాకుండా మిగతా వాళ్లెవరికీ కవిత్వం రాయడం చదవడం రాదు. కాబట్టి అంజినే తన కవితలు చదవమని ప్రోత్సహించాడు కపిల్. అంజి వాళ్ళ ఆవిడ వీడియో తీయడం మొదలు పెట్టింది. అంజి నాలుగైదు కవితలు చదివాడు. అతడు కవిత్వం చదువుతున్నంతసేపు కొంతమంది మొబైల్ ఫోన్స్ చూస్తున్నారు కొంతమంది వార్తాపత్రికలు చూస్తున్నారు, కొంతమంది పక్క వారితో గుసగుసగా ఏదో మాట్లాడుతున్నారు కానీ కవిత్వం పూర్తయ్యాక ఎలర్ట్ అయి చప్పట్లు కొడుతున్నారు. గంట తరువాత ఆ ప్రహసనం పూర్తయిపోగానే కపిల్ ఒక అనౌన్స్మెంట్ చేశాడు. "2025 ఉగాది కవి సమ్మేళనంలో తన కవిత గానాన్ని అద్భుతంగా ప్రదర్శించిన శ్రీ ఆంజనేయ ప్రసాద్ గారికి 'సి. తె. సా. సం' తరపున బిరుదు ప్రదానం చేసి సన్మానం చేయబోతున్నాము.'' అని ప్రకటించేసరికి అందరూ చప్పట్లు కొట్టారు. కుర్చీ లోంచి లేచి కపిల్ వద్దకు వెళ్లాడు అంజి. సోఫాలో ఉన్న శాలువా తీసి అంజికి కప్పి, పుష్పగుచ్ఛమిచ్చారు కపిల్, ఇంకో ఇద్దరు మిత్రులు. అందరూ మళ్లీ చప్పట్లు కొట్టారు. కపిల్ మళ్ళీ ఒక అనౌన్స్మెంట్ చేశాడు "ఎన్నో ఏళ్లుగా తెలుగు సాహితీ సేవ చేస్తూ, విదేశాలు వచ్చినా, తెలుగు భాష మీద ప్రేమ వదలకుండా కవిత్వం రాసి భాషా సేవ చేస్తున్న శ్రీ ఆంజనేయ ప్రసాద్ గారికి 'సి. తె. సా. సం' తరపున మేము "శ్రీ.వ.రా" అనే గొప్ప కవి గారి పేరిట బిరుదు ప్రదానం చేస్తున్నాము. అని ప్రకటించగానే ఆంజనేయ ప్రసాద్ ముఖం గులాబీ పువ్వు లాగా వికసించింది.'శ్రీ వరా అనే ఆయనెవరో శ్రీశ్రీ అంత గొప్ప కవి అయ్యుంటాడు' అని భావించి ఆ బిరుదుని అందుకుని ఎంతో ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని రెండు కన్నీటి బొట్లు కూడా రాల్చాడు అంజి.

ఆ విధంగా అంతర్జాతీయ స్థాయిలో చేయాలనుకున్నా ఉగాది కవి సమ్మేళనంలో, జాతీయ స్థాయికి రాష్ట్ర స్థాయికి, వీధి స్థాయికి దిగజారి చివరికి తానొక్కడే పాల్గొని తానే బిరుదు కైవసం చేసుకుని చరిత్ర సృష్టించాడు అంజి.

మర్నాడు జరిగిన ఉగాది కవి సమ్మేళనం కథ అంతా హనుమంతు కి ఫోన్ చేసి చెప్పాడు కపిల్. ఇద్దరూ చాలాసేపు పగలబడి నవ్వుకున్నారు.

" ఇంతకీ శ్రీ వ రా ఎవరురా? " అని అడిగాడు హనుమంతు ఆశ్చర్యంగా

" ఇంకెవరు వాడేరా.. అంజి గాడు" అన్నాడు పకపకా నవ్వుతూ కపిల్

" అర్థం కాలేదు" అన్నాడు హను.

" వాడే రా..మన ''శ్రీ వల్లకాట్లో రామనాథం.. శ్రీ. వ. ర." అంటూ నవ్వాపుకోలేక పొట్ట పట్టుకుని నవ్వాడు కపిల్. ఫోను

బద్దలయ్యేలా నవ్వులు కలిపాడు హనుమంతు కూడా. 🌹 🌹 🌹 🌹

హామీపత్రం :- ఈ కథ నా సొంతమని, ఏ ఇతర కథకి అనువాదం కాదని ఏ ఇతర పత్రికలోనూ పరిశీలనకి లేదని హామీ ఇస్తున్నాను.

By మాధురి ఇంగువ



## వాషింగ్టన్ తెలుగు సమితి ఉగాది సంచిక కోసం.

శీర్షిక :మయూర సింహాసనం.(కథ)
విభాగం :- కాల్పానిక చారిత్రకం
రచన :- మాధురి ఇంగువ

క్రీ.పూ. 383 యమునా పరీవాహక ప్రాంతం నుండి గోదావరితీరం వరకూ విస్తరించింది ''మయూర'' సామ్రాజ్యం. ఆ రాజ్యంలో అధికార భాష పాళి. (అప్పటికి ఇంకా తెలుగు భాష ఉద్భవించకపోయినా తెలుగు పాఠకుల కోసం కథని తెలుగులో అందించడం అయినది) రాణి రసతరంగిణీ దేవి అంతఃపురంలో దీనవదనయై తన హంసతూలికా తల్పం పైన ఒక పక్కకు ఒదిగి పడుకొని ఉంది. పరిచారికలు వీవెనలు వీస్తున్నారు. కాగడాలు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి. అవేమీ ఆమెకు ఉపశాంతి కలిగించటం లేదు."నేటికి 18వ నాడు"

తనలో తానే మథనపడుతూ అప్రయత్నంగానే పైకి అన్నది రాణి రసతరంగిణి. ఆమె మయూర సామ్రాజ్యపు చిన్నరాణి. అందంలో సువర్ణ ధార, మనసంతా మందారమాల. ఆమెను చేరి కూర్చుని భుజం పైన లాలానగ చేయి వేసింది పెద్దరాణి-పట్టమహిషి జలవిహారిణి."చిన్నబోకే చిన్నరాణి. నేటికి 18వ నాడు మాత్రమే కాదు స్వామివారికి ఇది 18వ సమరం కూడా... ప్రతీ సమరంలో వలేనే ఈ సమరంలో సైతం విజయులై తిరిగివస్తారు, సామ్రాజ్యం అంతా శిలాఫలకాలు, స్థూపాలు వేయిస్తారు. ఒకమాసం పాటు వేడుకలు జరిపిస్తారు. వారి విజయం గురించి చింతించకు సోదరి" అన్నది ప్రేమగా. వారు సవతుల్లా కాక కవలల్లా ఉండటం చూపరుల0దరికీ ఆశ్చర్యానందాలు కలిగిస్తాయి.

అయితే, గత పద్దెనిమిది రోజులుగా గరుడ సామ్రాజ్యానికీ మయూర సామ్రాజ్యానికి మధ్య భీకర యుద్ధం జరుగుతోంది, చిన్నరాణికున్న దిగుళ్ళలో ఈ దిగులు కూడా ఒక కారణం. మరి మరో దిగులు ఏమిటో తెలియాలంటే ఆ ప్రభువే వచ్చి గుచ్చి కౌగిలించి అడగాలి. మయూర సామ్రాజ్య చక్రవర్తి 'శ్రీశ్రీశ్రీ కార్తికేయ మయూర వర్మ' న్యాయన్నీ, ధర్మాన్నీ తన రెండుకన్నులుగా భావించి పరిపాలించే ధర్మప్రభువు. అయితే చుట్టుపక్కల సామ్రాజ్యాధిపతులందరికీ సుసంపన్నం అయిన మయూర సింహాసనం పైనే కన్ను... దండెత్తి వచ్చిన ప్రతీ దేశంపైన వీరోచితంగా పోరాడి విజయకేతనం ఎగురవేసేది కార్తీకేయ మయూర వర్మ చక్రవర్తే. అతడికి యుద్ధం కూడా ఒక విలాసవంతమైన శృంగారకేళి. ఎప్పుడూ పైచేయి తనదే. అందుకు ఆ సుబ్రహ్మణ్యేశ్వరుడి దీవనలే కారణం అని వారి ప్రగాఢ విశ్వాసం. యుద్ధంలోనే కాదు తన సామ్రాజ్యంలో ప్రకృతి వనరులను, అడవులను, జంతువులను, ప్రజలను, పశువులను, కళలను, సంస్కృతి సంప్రదాయాలను సుభిక్షంగా కాపాడే మనసున్న మహారాజు అతడు.

మయూర వర్మ నగుమోమును తలచుకొన్న రసతరంగిణి కన్నులలో ఊగాడుతున్న అంబువులను చూసి లాలనగా ఎందులకే ఆ భయం? స్వామి వారి శౌర్యం తెలియనిదా, వారిపైన ఆ సుబ్రహ్మణ్యేశ్వరుడి కృప మనము ఎరుగనిదా? మన ప్రభువు యుద్ధానికి మొదటిసారి వెళ్తున్నట్టు ఆ చింత ఎందుకు" అన్నది జలవిహారిణి. ''ఏమి చెప్పను మహారాణి.... ఈ కార్తీకమాసంలో శారదరాత్రులను నా స్వామి కౌగిలిలో గడపాలని, కొలనులోని కలువలను దండలల్లివేసి పులకింతల పూజ చేయాలని, కనులలోని చలువను హారతీయాలని, కదలాడే హంసల అందాలు – వెన్నెల చందాలతో పోటీ పడుతుంటే, ఆయన ఒడిలో పవ్వళి0చి చూడాలని, ఆ కార్తీక చంద్రునితో పోటీ పడి మెరిసిపడే తీగమల్లెలు, వాటి గుబాళి0పులు స్వామితో ఏకాంతంగా ఆస్వాదించాలనీ, వారి పరిష్వంగంలో మైమరచిపోవాలని కలలు కన్నాను... కానీ ఇంతలో అశనిపాతంలా ఈ యుద్ధం విరుచుకుపడ్డది. నా స్వామిని చూసి 18 దినాలు అయినది, కార్తీక పౌర్ణమి కూడా గడచిపోయినది. కొత్త పెళ్ళి కూతురినన్న కనికరం ఆ విధాతకి లేదా? నాలుగు మాసాలన్నా కాలేదే మా వివాహం జరిగి... ఇంతలోనే ఈ ఎడబాటా?"ఆమె కంఠం దుఃఖంతో పూడుకుపోయింది.

"పిచ్చి చెల్లి. యుద్ధంలో శౌర్యం చూపి సామ్రాజ్యాన్ని కాపాడుకోవడం వీర క్షత్రియ ప్రథమ ధర్మం. మన రాజు వీరులకే వీరుడు, ధర్మరక్షకుడు. కనుకనే మనకన్నా కర్తవ్యం ముఖ్యమని భావించాడు.

అయినా అమాయకురాలా, ఒక మాసం వెడలిపోతే మరో మాసం రాదా ప్రకృతి శోభాయమానం కాదా? ఒక ఏడు గడిస్తే మరో ఏడు రాదా మరలా కార్తీకమాసం రాదా? అప్పుడు ఈ అందాల ప్రకృతిలో ఏకా0తంగా స్వామితో విహరించవచ్చునులే" అన్నది జలవిహారిణి."కానీ ఈ లేత చూలింత అప్పుడు ఉండదుగా మహారాణి" అన్నది తన మూడవనెల గర్భాన్ని నిమురుకుంటూ. ఆ మాట విన్న పట్టమహిషి ఒక్క క్షణం విస్తుపోయింది, వెంటనే ఆమె ముఖం పున్నమి చంద్రబింబంవలే మెరిసిపోయింది. ఆ పట్టమహిషి పట్టారాని ఆనందంతో ఎదర ఉన్నది తన సవతి అని కూడా మరచిపోయి తానే నెలతప్పినంత ఆనందంగా ఆమెను భుజాలు పట్టుకు లేపి, గిరగిరా తిప్పి నుదిటిపైన ముద్దాడింది.

"అబ్బో ఎంత శుభవార్త చెప్పావే చిన్నరాణి.. ఈ మహా సామ్రాజ్యానికి యువరాజుని ఇవ్వబోతున్నావున్నమాట... భళి భళి! ఇక మహారాజు విజయులై తిరిగిరావడం, ఆపై ఈ శుభవార్త ఆయన చెవిని వేయడం, ఆపైన మాసోత్సవాల పేరుతో ఒక నెలపాటు రాజ్యం అంతా వేడుకలు చేసుకోవడమేనే.. నాకు పట్టారాని ఆనందంగా ఉన్నది. నేను ఇవ్వలేనిది మహారాజుకి నువ్వైనా ఇస్తున్నావు. నీ జన్మ ధన్యం అయినది సోదరి... నీ కీర్తి చరిత్రకెక్కుగాక" అని దీవించింది. గలగల సెలయేరులా సాగిపోతున్న ఆమె ఆనంద వాక్ప్రవాహం చూసి 'ఇసుమంతైనా అసూయ లేని మహా సాధ్వి మా పట్టమహిషి జలవిహారిణీ దేవి' అనుకున్నది రసతరంగిణి ఎంతో ఆనందంగా. వీరు తమ అంతఃపురంలో ఈ ఆనందంలో ఉండగా... ఎవరో పరదాల చాటుగా కదలాడిన భావన కలిగింది. 'ఎవరది....??? ఆ పరదాల వెనుక ఉన్నది ఎవరో చూడండి' ఆజ్ఞాపించింది చిన్నరాణి రసతరంగిణి. అక్కడ ఉన్న పరిచారికలు, చెలికత్తెలూ అన్ని పరదాలనూ సవరించి వెతికినా ఎవరి జాడా లేదు. ఆ విషయానికి అంత ప్రాధాన్యతనీయక తమ వేడుకల్లో తాము ఉన్నారు రాణులు ఇరువురూ.

19వ నాడు మయూర వర్మ విజయుడై వస్తున్నాడు అన్న వార్తను భటుడు మోసుకు వచ్చాడు చిన్నరాణి అంతఃపురానికి. పెద్దరాణి కూడా అక్కడే ఉంది." జయ సుబ్రహ్మణ్యేశ్వర! మయూర సామ్రాజ్య రాణులకు జయము జయము! మార్తాండ తేజ- శార్దూల ప్రతాప- బిరుదాంకితులు మహారాజా శ్రీశ్రీశ్రీ కార్తికేయ మదన మయూర వర్మ వారు గరుడ సామ్రాజ్యం పైన విజయకేతనం ఎగురవేసి వీరులై తిరిగి వస్తున్నారు. జయహో జయహో." శుభవార్త తెచ్చిన భటుడికి ముత్యాల దండను కానుకగా విసిరింది పెద్ద రాణి జలవిహారిణి.

వీధిలోనుండి మంగళ వాయిద్యాల ధ్వని, వేద పండితుల వేదవచనాలు శుభప్రదంగా వినిపించసాగాయి రాణులు ఇద్దరికీ. ఉత్సాహభరితులై రాణులిద్దరూ గవాక్షం గుండా వీధి వైపు చూశారు మహారాజుగారు విజయయులై తన సైన్యంతో తిరిగి వస్తూ కనిపించారు. రథంలో వస్తున్న రాజు పగలే రేరాజులా ఆగపించాడు చిన్నరాణికి రసతరింగిణికి. రాజుపైనా పరివారం పైనా చెలికత్తెలు పూలు చల్లుతూ ఉన్నారు. రాణులు ఇరువురు పై వస్త్రం ధరించి కదిలారు. కొందరు పరిచారికలు వెనువెంటనే మంగళహారతులు, అక్షతలు, కుంకం, పన్నీరు అన్నింటినీ వెండి పళ్ళెంలో సిద్ధం చేసి ఉంచారు. రాణులు ఇద్దరు సింహద్వారం చేరుకున్నారు మహానంద పరవశులవుతూ. పరిచారికలు కర్పూర హారతి పళ్ళెమును పెద్ద రాణి జలవిహారిణికి ఇచ్చారు. చిన్నరాణి గుమ్మడికాయతో దిష్టి తీయగా పెద్దరాణి హారతి ఇచ్చి, బొట్టు పెట్టి, పన్నీరు జల్లి మహారాజును కోట లోపలికి సాదరంగా ఆహ్వానించింది. వేదఘోష మంగళధ్వని కొనసాగుతున్నాయి. నాడు మొదలు వారం రోజులపాటు కోటలో సంబరాలు, రాజ్యంలో ఉత్సవాలు ఉరకలు వేసాయి. చిన్న రాణి రసతరంగిణి తాను నెల తప్పిన శుభవార్త మహారాజు చెవినవేయటానికి వారం రోజులుగా ఉవ్విళ్ళు ఊరుతున్నా ఆమెకు అవకాశం లభించటం లేదు. అసలు జలతరంగిణి అంతఃపురంలోనే తప్ప తన అంతఃపురానికి రానేలేదు ప్రభువు. ఆరోజు కృష్ణపక్షం ద్వాదశి. తన అంత:పురంలోని గవాక్షం గుండా చిన్న రాణి...చిక్కిశల్యమై అమావాస్య వైపుకు వెళుతున్న చంద్రుని వంక దిగాలుగా చూడసాగింది. రాజు దర్శనం లేక చిక్కిపోతున్న ఆమె ముఖం కూడా చంద్రుని వలే ఉన్నది. ఆమె గర్భము మాత్రం పున్నమి చంద్రుని వలే దినదినాభివృద్ధిగా ఎదుగుతున్నది. "టప్" మన్న చప్పుడుతో ఉలిక్కిపడి వెనుతిరిగి చూసింది చిన్న రాణి. "ఎవరది?" అన్నది ఆమె వేగంగా శబ్దం వచ్చిన వైపు కదులుతూ. ఏ అలికిడి లేదు. పళ్ళ పళ్ళెం, పళ్ళ చాకు, పళ్ళు కింద పడి ఉన్నవి. పరిచారికలను వెళ్ళి పరదాల మాటున ఏమున్నదో చూడమన్నది. వారు వెళ్ళి ఎంత వెతికినా ఎవరు కనపడలేదు. భటులు కూడా వెతికినా లాభం లేకపోయింది.

"చకోరకమై నా రెండు కన్నులు
వేచి ఉన్నది నీ చంద్రబింబానికై
కలువలై నీ రెండు కన్నులు
విరిసి మురిసేది నా రాకకై.
చెలి రసతరంగిణీ మృదు సుభాషిణి
రావేలనే రుచులు అందించగా
జాగేలనే ప్రియుని బంధించగా
నాదానవే గంధర్వ నాదానివే
నీవాడనే ఉన్నాను నీ 'వాడ' నే"



అన్న పాట వినవచ్చింది రసతరంగిణికి. అది మహారాజు కంఠం. అతడి కంఠాన్ని నడిజాము నిద్దట్లో కూడా చిన్న రాణి గుర్తించగలదు.

రాజుకై వారం రోజులుగా ఎదురు చూస్తూ నిరాశగా  నిదురిస్తున్న రాణి, ఆయన పాట వినగానే తాను గర్భవతిని అన్న మాట కూడా మరచిపోయి దిగ్గిన లేచి తన స్వామికోసం పరిగుపెట్టింది. మహారాజు కార్తికేయ మయూర వర్మ ఆమెకోసం ఆ నడిరేయి వేళ పెద్దరాణి అంతఃపురం వీడి ఆమె కోసమే వచ్చాడు. ఒకరిని ఒకరు చూసుకుని ఎన్నో యుగాలు అయిన భావన కలిగి అమాంతం గాఢ పరిష్వంగంలో మునిగిపోయారు.  అలా ఎన్ని యుగాలు గడచిపోయాయో తెలియదు. ఇంతలో ఎవరో పరిగెడుతున్న చప్పుడు వినవచ్చి ఇద్దరూ ఉలికిపాటుతో కౌగిలి వీడారు. రాజు వెంటనే స్పందించి అలికిడి వచ్చిన వైపు వేగంగా వెళ్ళాడు... అక్కడ ఎవరూ లేరు... నలుగురు భటులు కూడా అలికిడి వచ్చిన వైపు బల్లాలతో పరిగెత్తసాగారు. దాంతో మహారాజు స్థిమితపడి మరలా రసతరంగిణి వైపు కదిలాడు.
ఆమె ముఖంలో ఏదో ఆందోళన గమనించాడు.
“ఏంటి దేవి. ఎందుకా కంగారు.? అలికిడికే అదలిపోయే భీతహరిణేక్షణవి కావే!” అన్నాడు ప్రేమగా.
“లేదు ప్రభు వారం రోజులుగా రోజూ రాత్రిళ్ళు ఇలాంటి భీతావహ శబ్దాలే. కానీ ఎంత వెతికినా ఎవరూ దొరకరు. నా పైన హత్యాప్రయత్నం ఏమోనని అనుమానంగా ఉన్నది “ అన్నది తల వంచుకుని. ఆ మాటలకి రాజు ఆశ్చర్యపోయాడు “నిజామా! ఏమిటి దీని వెనుకనున్న రహస్యం. ఏది ఏమైనా దిగులు పడకు దేవి. మన యోధలైన భటులు ఈ రహస్యాన్ని ఛేదిస్తారు. అయినా మీకు తోడుగా ఈ రేయి మేము ఉండనే ఉన్నాము కదా. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు.   .
గుబుళ్ళనే గుబురుపొదలను హృదయవనం నుండి నిర్మూలించి నీ కుసుమ పరిష్వంగంలో నన్ను నలిగిపోనీ” అన్నాడు ప్రేమగా. మరింత ప్రేమతో స్వామిని కౌగిలించుకున్న రసతరంగిణి, అతడి కుడిచేతిని ఆమె ఉదరంపైన పెట్టి నిమరసాగింది. ఆమె చెబుతున్నది అర్థం అవ్వడానికి రాజుకి రెండు క్షణాలు పట్టింది. అర్థమవ్వగానే “ ఏమిటి ప్రేయసి నువ్వు చెప్పేది?? ఇది నిజమేనా... నిజంగా నువ్వు మన మయూర వంశానికి యువరాజుని ఇవ్వబోతున్నావా?
హే సుబ్రహ్మణ్యేశ్వర నీ కరుణ అపారం. నీకు వేవేల కృతజ్ఞతలు స్వామి! మగపిల్లవాడు పుడితే నీ పేరు కలసివచ్చేలా నామకరణం చేస్తాము తండ్రి” అంటూ ఆనందం మితిమీరగా ఆమెని ఎత్తుకుని గిరగిరా తిప్పి హంస తూలికాతల్పం పైన పరుండ పెట్టాడు. ఆమె అధరాలను చూంబించే నెపంతో ఆమె ముఖం పైకి వంగుతున్నప్పుడు.. ఊహించని విధంగా, హఠాత్తుగా మహారాజు గుండెల పైన రెండు చేతులు బలంగా పెట్టి, దూరంగా నెట్టివేసింది  రసతరంగిణి. ఆ తోపుకి 10 అడుగులు దూరంగా జారాడు మహారాజు. ఊహించని ఈ తిరస్కారానికి పట్టరాని కోపం వచ్చింది మహారాజుకి కానీ, అతడి పైకి దూసుకు వస్తున్న పిడిబాకును తప్పించడానికి చిన్న రాణి ఆ విధంగా తోసేసింది అని మరుక్షణమే అర్థమయింది. వేగంగా వచ్చిన ఒక పిడిబాకు, హంస తూలికాతల్పం పక్కన ఉన్న ఇత్తడి పూల కుండీకి తగిలి ఖణేల్ మన్న శబ్దం వచ్చింది. అప్రమత్తుడైన రాజు, తనపైకి చిన్న రాణి పైకి దూసుకు వస్తున్న, ముప్ఫయ్ మంది ముసుగు దుండగుడులను చూసి ప్రతిఘటనకు సిద్ధమైపోయాడు. ఆ చప్పుడుకు పరిగెత్తుకు వచ్చిన చెలికత్తెలు చిన్న రాణిని జాగ్రత్తగా రహస్య సొరంగ మార్గంలోకి తీసుకువెళ్లిపోసాగారు. కొందరు దుండగులు వారిని కూడా కత్తులతో గాయం చేసినా వారు బెదరక ప్రతిఘటించి,  చిన్నరాణికి ఏ గాయం అవనివ్వక, పరుగు పరుగున రసవిహారిణి దేవిని రహస్య సొరంగమార్గం ద్వారా తీసుకుపోయి దాచి పెట్టారు. ఆ ఆగంతకులు ఎవరో తెలియకపోయినా రాజు వారితో యుద్ధం చేయనారంభించాడు, చేతిలో కత్తి లేకపోయినా, ఏ ఆయుధం లేకపోయినా, ఆ మందిరంలో దొరికిన ప్రతి వస్తువుని ఆయుధంగా మలుచుకుని తన చేతులనే చురకత్తులుగా వాడుకొని, ఆ దుర్మార్గులతో వీరోచితంగా  యుద్ధం చేయసాగాడు.  ఒకేసారి విరుచుకుపడిన పదిమంది ముసుగు దొంగలను, ఖడ్గాల వంటి తన రెండు చేతులతో దెబ్బతీశాడు మెరుపు వేగంతో. ఒకడికి మెడ పైన, ఒకడికి ఉదర భాగంలో, ఒకడికి గుండెల పైన తగిలిన ఆ దెబ్బలకి వారు స్పృహ తప్పగా, అందులో ఒకడి ఖడ్గాన్ని తీసుకొని మిగతా దుండగుల పైన ఆ కరవాలం ఝుళిపించాడు మహారాజు మయూర వర్మ. 18 రోజులు యుద్ధం ముగించి వచ్చిన ఉత్సాహంలో ఉన్న రాజు అదే ఉత్సాహాన్నీ, వీరోచితంగా కొనసాగిస్తూ  అరగంట పాటు ఆ ముసుగు వీరుల గుంపుతో తలపడ్డాడు.  ఆ ముసుగు వీరులు కూడా సుశిక్షితులైన యోధులుగా కనిపించారు తప్ప, చిన్నపాటి భటుల స్థాయి వారు కాదని అర్థం అయింది. అందరిలోకీ ఎత్తుగా నల్లగా ఉన్న కండలవీరుడే ఈ గుంపుకి నాయకుడు అని కూడా బోధపడింది. మిగతా దుండగులను అరగంటలో మట్టికరిపించినా, ఇతగాడు మాత్రం హోరాహోరీగా పోరాటం సాగించటం మయూర వర్మకు ఆశ్చర్యం కలిగిచింది. అతనితో కత్తి యుద్ధం కొనసాగిస్తూనే “ఎవరు నువ్వు? ఏ దొంగల ముఠా నాయకుడివి?ఏ అరణ్య ప్రాంతానికి చెందిన వాడివి? నీకు కావాల్సింది నా ప్రాణమా? ధనమా? నా సామ్రాజ్యమా? నేను రాజ్యంలో లేని వేళ చిన్న రాణి పైన కూడా దాడి చేసే ప్రయత్నం చేసావని నాకు తెలిసి వచ్చింది. ఎవరు నువ్వు? నీకేం కావాలి? నీవు చేసే యుద్ధంలో మా మీద విపరీతమైన కసి కనిపిస్తోంది ఎందుకు? కారణమేమిటి?”

అని అడుగుతూనే యుద్ధం చేయసాగాడు రాజు. కానీ ఆ దుండగీడు మాత్రం మాట్లాడకుండా, మెరుపు వేగంతో మయూరవర్మ రెండు చేతులను మెలిపెట్టి, వెనక్కి విరిచిపట్టాడు. కంఠం మీద కత్తి పెట్టి నరాలు తెగిపడేలా నరకబోయాడు... మయూర వర్మ అతడి పట్టుని విడిపించుకుని, తన ప్రాణాలు రక్షించుకుని, వాడి ప్రాణాలు సంహరించే ప్రయత్నం చేస్తున్నా, అదంతా విఫల ప్రయత్నమే అవుతోంది. రాజుకి ఊపిరి ఆడటం లేదు, మరి కొద్ది క్షణాల్లో స్పృహ తప్పేలా ఉంది, ఆపైన ప్రాణం పోవడం ఖాయం అని అర్థమైంది. ఇన్ని యుద్ధాలు గెలిచిన రాజు, తన చిన్న రాణి అంతఃపురంలో ఒక ఆగంతకుడు చేతిలో చనిపోవడం అనేది అవమానకరమైన విషయం. కనీసం ఆ దుండగీడు ఎవరో ఎందుకు హత్య చేయాలనుకుంటున్నాడో కూడా బోధపడటం లేదు మయూర వర్మకి. సరిగ్గా అప్పుడే, హఠాత్తుగా ఒక విభ్రమమైన సంఘటన చోటు చేసుకుంది. రాచకోటలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నుండి, ఆ సుబ్రహ్మణ్యేశ్వరుని విగ్రహం వెనుక నుండి అసంఖ్యాకంగా కొన్ని వందల నెమళ్లు పుట్టుకు రాసాగాయి. ఏకకాలంలో వందల నెమళ్లు భీకరమైన క్రేంకారం చేస్తూ గుంపుగా అంతఃపురం లోనికి వచ్చాయి. రాజుని పట్టి బంధించి సంహరించబోతున్న ఆగంతకుడి పైకి ఆ నెమళ్లన్నీ ఒక్కసారిగా దూకి తమ ముక్కులతో పొడుస్తూ గోళ్ళతో రక్కుతూ చెవిలో భీకరంగా క్రేంకారం చేస్తూ, భీభత్సంగా భయపెడుతూ, ఊహించని విధంగా దాడి చేస్తూ అతడిని అష్టదిగ్బంధనం చేశాయి. ఈ దాడి వలన అతడి ముసుగు తొలగిపోయి, కాగడా కాంతిలో ఆ దుండగీడి ముఖం సుస్పష్టంగా కనిపించింది. అతడిని చూసిన రాజు పట్టరాని ఆశ్చర్యంతో, క్రోధంతో "ఓరి దుర్మార్గుడా నువ్వా! ఎందుకు ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టావు?" అని బెబ్బులిలా గర్జించాడు. రాజుని సంహరించాలని చూసినవాడు...
ఇన్ని రోజులుగా చిన్న రాణి పైన హత్య ప్రయత్నం చేస్తున్న వాడు మరెవరో కాదు, పెద్ద రాణి తమ్ముడు, కేతువర్మ.
'' అవును నేనే అక్షరాలా నేనే.. మా సోదరిని మీకు ఇచ్చి వివాహం చేసింది, ఆమెతో పాటు ఈ రాజ్యంలో ప్రవేశించి మీకు ఆత్మీయుడిగా నటించింది, నిన్ను వెన్నుపోటు పొడిచి సంహరించి నీ మయూర సింహాసనం చేజిక్కించుకోవడానికే. అందుకే పెద్దరాణి అయిన మా సోదరికి కూడా పిల్లలు పుట్టకుండా ఆకుపసర్లు తినిపిస్తూ వచ్చాను ఇన్నాళ్లు. కానీ నువ్వు మరో వివాహం చేసుకుంటావని, ఇంత త్వరగా చిన్నరాణి నెల తప్పుతుందని నేను ఊహించలేదు. అందుకే నీవు లేని సమయంలో ఆమెను సంహరించాలని భావించాను. ఆమెకి కనక పిల్లలు పుడితే ఈ మయూర సింహాసనం వారికే దక్కుతుంది. అలా జరగడానికి వీల్లేదు ఆ సింహాసనం మీద సర్వహక్కులు నావే. అందుకే పెద్ద రాణినీ, చిన్న రాణినీ, నిన్ను అందరినీ సంహరించి ఈ రాజ్యాన్ని చేజిక్కించుకుంటాను. " అంటున్న ఆ నయవంచకుడి మీదకు, అతడి సైన్యం మీదకు కూడా హృదయ విదారకమైన అరుపులతో దూకసాగాయి మయూరాలు. వారందరినీ తమ ముక్కుతో పొడుస్తూ గోళ్ళతో రక్కుతూ, వారి శరీరాలని తూట్లు పొడుస్తూ, అంగాంగాల నుండి మాంసం పెకిలించి వేస్తూ, దుష్ట సర్పాలను సంహరించినట్టు, ఆ గుంపు నాయకుడితో సహా అందరిని సంహరించి తునాతునకలు చేసి పోశాయి. జరుగుతున్న ఈ బీభత్సాన్ని చూడడానికి కోటలోని సైన్యం, సేనాపతి, మంత్రులు,పెద్ద రాణి జలవిహారిణి, చిన్న రాణి రసతరంగిణి అందరూ ధైర్యం చేసి పరిగెత్తుకు వచ్చారు. అందరూ చూస్తుండగానే ఆ నెమళ్ళు..అనవాళ్ళయినా లేకుండా దుష్టులందరినీ సంహరించి తునాతునకలు చేసి, వారి మాంసం ఆరగించి, వారి రక్తం అంతా తాగి, విశాలమైన గవాక్షం గుండా ఎగురుతూ నింగిలోకి సాగిపోయి మాయమైపోయాయి. అక్కడ బీభత్సమైన యుద్ధం జరిగిన ఆనవాళ్లే లేవు. ఒక మాంసపు ముద్ద కానీ ఒక ఎముక ముక్క కాన, ఒక రక్తపు చుక్క గాని లేకుండా పరిశుభ్రమైన అంతఃపురం తళతళా మెరుస్తోంది.

ఇదంతా ఆ సుబ్రహ్మణ్యేశ్వరుడి మహిమ అని గ్రహించిన ఆ పరివారం అంతా ఆకాశం వైపు చూస్తూ చేతులెత్తి నమస్కరించి "జయహో సుబ్రహ్మణ్యేశ్వర" అని స్తుతించ సాగారు. వెంటనే ఆ రాచప్రాసాదంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలోకి వెళ్లి దీపాలు వెలిగించి ఆ స్వామికి సాష్టాంగ పడి నమస్కరించారు అందరూ.

"సదా బాల రూపాపి విఘ్నాద్రి హంత్రీ మహాదంతి వక్త్రాపి పంచాస్యమాన్యా|
విధీంద్రాది మృగ్యా గణేశాభిధామే విధత్తాం శ్రియం కాపి కల్యాణమూర్తి:||

" అంటూ సుబ్రహ్మణ్యేశ్వర భుజంగ స్తోత్రం పఠిస్తూ కృతజ్ఞత నిండిన హృదయాలతో తనని భజిస్తున్న మహారాజు మయూర వర్మ వంక , అతడి, రాణులు వంక, మిగతా పరివారం వంక కృపాపూరక దృక్కులను ప్రసరించాడు ఆ దేవదేవుడు. ఆరు మాసాల అనంతరం చిన్న రాణి రసతరంగిణి ప్రశాంతమైన వాతావరణంలో, పండంటి మగ పిల్లవాడిని ప్రసవించింది. మహారాజు మయూరవర్మ హృదయంలో ఎనలేని ఆనందం వెల్లివిరిసింది. పెద్ద రాణి జలవిహారిణి సైతం మాతృ ప్రేమతో పులకరించిపోయింది. ఊరి ప్రజలంతా రాచకోట ముందు నిలబడి రాజుగారు చూపించబోయే చిన్నారి యువరాజు కోసం వేచి చూడసాగారు.

రెండు అరచేతులతో ఆ చిన్నారి యువరాజుని ఎత్తుకొని ప్రజలకు అభివాదం చేస్తూ చూపించారు మహారాజు మయూర వర్మ మహారాణి జలతరంగిణి. పడకపై పడుకున్న రసవిహారిణి దేవి ఆనందంగా వారి వంక చూసింది. ప్రజలంతా హర్షాతిరేకాలతో పూల జల్లు కురిపించారు.

అప్పుడు ప్రకటించాడు రాజు

" మీ అందరి సమక్షంలో..ఈ మయూర సామ్రాజ్యానికి కాబోయే యువరాజు అయిన మా బాలభానుడికి మేము నామకరణం చేయదలచాము.... స్వయంగా ఆ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాకు జన్మించాడని నమ్ముతూ, నా ప్రాణాలు కాపాడి ఈ రాజ్యాన్ని రక్షించిన ఆ స్వామి ఎడల కృతజ్ఞతతో ఇతడే ఆ కుమారస్వామి అని భావించి, . అతడే మీ యువరాజు అని ప్రకటిస్తూ, చేస్తున్న నామకారణం ఇది... ఇతడే మయూర సింహాసన అధిపతి *విక్రమకుమార షణ్ముఖ మయూర వర్మ*"


ఆ పేరు ప్రకటించగానే ఆకాశం నుండి వందల నెమళ్లు తమ నెమలీకలను పూల వానగా కురిపించి తమ హర్షాన్ని వ్యక్తపరిచాయి అది స్వయంగా సుబ్రహ్మణ్యేశ్వరుడి దీవెనగా వారందరూ భావించారు. మయూర సామ్రాజ్యానికి ఇక తిరుగులేదు అని విజయదుందుభులు మోగించారు.

ఆ విధంగా తరతరాలపాటు ఆ కుమార స్వామి కృపతో ఎందరో వీర కుమారులను వీర వనితలను కన్న మయూర సామ్రాజ్యం వందల సంవత్సరాల పాటు సువిశాల భారత సామ్రాజ్యాన్ని సుభిక్షంగా, ధర్మబద్ధంగా పరిపాలించింది. చరిత్రలో ఆదర్శ రాజవంశంగా నిలిచిపోయింది.

*శుభం*



Madhuri Inguva



**Art By Srujana R**

# Gold Sponsor







# పదవినోదం 2 (Answers)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 కా | 2 శి | | 3 శ్రీ | కా | ళ | 4 హ | స్తి | |
| 5 కి | వ | | శై | | | య | | 6 మో |
| నా | | 7 శ్రీ | లం | 8 క | | 9 ము | 10 ద | ము |
| 11 డ | 12 మ | రు | | 13 ర | 14 వి | | క్షు | |
| | 15 రు | తు | | 16ము | ర | 17 కు | డు | |
| 18 వి | ద్య | | | | 19 అ | క్షి | | 20 కా |
| 21 జ | తి | 22 స్వ | 23 రం | | ము | | 24 రా | ర |
| యు | | 25 దే | వ | 26 ర | | 27 గం | ధ | ము |
| 28 డు | బు | శం | | 29 క్ష | అ | రం | | లు |

By సుధ చదలవాడ



# GOLD SPONSOR



# Silver Sponsor




# Media Partner

Seattle Desi TV

# వాషింగ్టన్ తెలుగు సమితి

## Washington Telugu Samithi

ఉగాది మరియు
శ్రీ రామ నవమి
శుభాకాంక్షలు

**2025**

